విశాలాంధ్ర **చందావివరాలు**

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4_62	రు. 5_00
3 నెలలకు	13_88	15_00
6 నెలలకు	27_72	30_00
సంవత్సరమునకు	55_44	60_00

దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 5301
ఉదయం
★ ★ Regd No. 203

విశాలాంధ్ర

703613

సంపుటి 21 సంచిక 80
విజయవాడ 16–6–71 బుధవారం
6 పేజీలు 15 పై.

బంగ్లాదేశ్ శరణార్థులకు రు. 1.35 కోట్లు విరాళం

జపాన్ ప్రభుత్వ నిర్ణయం

టోక్యో, జూన్ 15

భారత దేశంలోని బంగ్లాదేశ్ శరణార్థుల సహాయార్థం రు. 1.35 కోట్లు ఇవ్వాలని జపాన్ మంత్రివర్గం నిర్ణయించింది.

ఐ రా స లోని ఆహార వ్యవసాయ సంస్థ ద్వారా ఈ సహాయం అందించబడుతుంది.

ముజిబుర్ విడుదల : బంగ్లాదేశ్‌కు రాజకీయ పరిష్కారం

అగ్రరాజ్యాలకు ప్రపంచ శాంతి సంఘ కార్యదర్శివర్గం విజ్ఞప్తి

హెల్సింకి, జూన్ 15

తూర్పు బెంగాల్ సార్వత్రిక ఎన్నికలలో మెజారిటీ సాధించిన అవామీ లీగ్ నాయకులు షేక్ ముజిబుర్ రహ్మాన్‌ను వెంటనే విడుదల చేసి రాజకీయ పరిష్కారాన్ని కనుగొనేందుకు ఆయనతో పాక్ పాలకులు చర్చలు జరిపే విధంగా పశ్చిమ పాకిస్థాన్‌పై వత్తిడి చేయాలని ప్రపంచ శాంతిసంఘ కార్యదర్శివర్గం అమెరికా, బ్రిటన్ తదితర దేశాలకు నిన్న విజ్ఞప్తి చేసింది.

ఎన్నికయిన ప్రజా ప్రతినిధులకు తూర్పు పాకిస్థాన్‌లో అధికారాన్ని నొప్పగించి, సైన్యాలను వెంటనే పాక్ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని శాంతి సంఘం డిమాండ్ చేసింది.

శాంతిసంఘం కార్యదర్శివర్గం ఒక ప్రకటన విడుదలచేస్తూ అమెరికా, బ్రిటన్, ఇంకా ఇతర దేశాలు పాకిస్థాన్‌కు సైనిక సహాయాన్ని నిలిపివేసి, మెజారిటీ సాధించిన అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహ్మాన్ విడుదలకు పాక్ ప్రభుత్వంపై వత్తిడి తేవాలని పేర్కొన్నారు.

రాజకీయ పరిష్కారానికై ముజిబుర్ రహ్మాన్‌తో పాక్ పాలకులు చర్చలు జరిపే విధంగా కూడ వత్తిడి తేవాలని కార్యదర్శివర్గం కోరింది.

భారత్‌లోకి ప్రవేశించిన లక్షలాది మంది శరణార్థులకు సహాయం చేయవలసిందిగా ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు.

పాక్ పాలకుల దురాగతాలను ఖండించి, నిర్బంధకాండలో నష్టపోయినవారికి సహాయం చేసి, వారి హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేయవలసిందిగా వివిధ దేశాల శాంతి సంఘాలను, శాంతికాముక దేశాలకు కార్యదర్శివర్గం విజ్ఞప్తి చేసింది.

కలరాతో బాధపడుతున్న బంగ్లాదేశ్ శరణార్థులకు ఐక్యరాజ్య సమితి, ఇతర దాని ఉపసంస్థలు అందజేస్తున్న సహాయం సరిపోదు. ఆరు నెలలపాటు శరణార్థులకు సహాయం చేసేందుకు 30000 లక్షల డాలర్లు కావలసి వుంటుందని కార్యదర్శి వర్గం అంచనా వేసింది.

శరణార్థులకు సహాయం చేయవలసిందిగా వివిధ దేశాల ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. శరణార్థులు తిరిగి స్వదేశం వెళ్ళేందుకు అవసరమయిన పరిస్థితులను సృష్టించవలసిందిగా పాకిస్థాన్ అధికారులను, మానవతా సిద్ధాంతాలపట్ల విశ్వాసంగల వారందరూ డిమాండ్ చేయాలి. శరణార్థుల స్వదేశం తిరిగి వెళ్లేందుకు వ్యక్తిగతభద్రత కల్పిస్తామని, శాంతియుత జీవనం గడిపే అవకాశం కల్పిస్తామనే హామీలను ఇవ్వాలి అని కార్యదర్శివర్గం కోరింది.

శరణార్థుల సమస్యకు త్వరలో పరిష్కారం

ఐ. రా. స. హైకమిషనర్ ఆశాభావం

కలకత్తా, జూన్ 15

బంగ్లాదేశ్ శరణార్థులను తిరిగి వారి దేశానికి పంపించే విషయమై త్వరలోనే ఒక పరిష్కారం లభించవచ్చునని ఐ. రా. స. హైకమిషనర్ సద్రుద్దీన్ ఆగాఖాన్ నేడిక్కడ తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు.

ఆగాఖాన్ ఈ రోజే ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు. కలకత్తా విమానాశ్రయంవద్ద విలేకరులతో సంభాషిస్తూ ఆయన పై విషయం తెల్పారు.

శరణార్థులు తిరిగి స్వగృహాలు చేరడానికి అనువైన పరిస్థితులను పాక్ ప్రభుత్వమే సృష్టించవలసి వుంటుందని, బయటనుంచి తీసుకోబోయే చర్యలేవీ ఆ సమస్యా పరిష్కారానికి దోహదం చేయవని ఆయన అన్నారు.

జనరల్ యాహ్యాఖాన్‌తో తాను జరిపిన

(మిగతా 2 వ పేజీలో)

ఎవరు పోయినా, తాను మాత్రం పోని ఏకైక వ్యక్తి



సిండికేట్ నుండి పెక్కుమంది రాజీనామా చేశారన్న సమాచారాన్ని మురార్జీ నిరాకరించాడు - వార్త.
(నేషనల్ హెరాల్డ్ సౌజన్యంతో)

శరణార్థుల సమస్యా బాధ్యతను ప్రపంచదేశాలు తప్పించుకోలేవు

రాజ్యసభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 15

బంగ్లాదేశ్ నుంచి వచ్చిన 60 లక్షల మంది శరణార్థులకు భారతదేశం చేతనైన సహాయం చేస్తుందని అయితే అంత మాత్రాన ఈ అంతర్జాతీయ బాధ్యతనుంచి తప్పించుకోవడానికి ప్రపంచ దేశాలను అనుమతించబోమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ రోజు రాజ్యసభలో స్పష్టీకరించారు.

బంగ్లాదేశ్ శరణార్థుల సమస్యపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆమె పై విధంగా ప్రకటించారు.

శరణార్థుల సమస్య విషయమై బయట నుంచి సహాయం అందినా అందకపోయినా "ప్రపంచంలోని యీ భాగంలో జరుగుతున్న సంఘటనల మూలంగా ఉత్పన్నమయ్యే పరిణామాల ప్రభావం ప్రపంచ దేశాలపై ప్రసరించక మానదని" ఆమె హెచ్చరించారు.

మంత్రులుకానీ, తదితర అనధికార వ్యక్తులుకానీ యీ సమస్య విషయమై బిచ్చమెత్తే ధోరణిలో విదేశాల పర్యటన చేయడంలేదని ఆమె స్పష్టీకరించారు.

ఈ సమస్యా బాధ్యతను ప్రపంచ దేశాలకు తెలియ చెప్పడానికి మాత్రమే మన మంత్రులు విదేశాలకు వెళ్ళారు. ఈ సమస్యను ఇతర దేశాలకుకూడా తెలియ చెప్పవలసిన బాధ్యత వుంది అని ప్రధాని చెప్పారు.

కమ్యూనిస్టుసభ్యుని డిమాండ్

తగిన వ్యవధిలో శరణార్థులను తిరిగి పిలిపించుకోవడంలో పాక్ ప్రభుత్వం విఫలం చెందితే, భారత ప్రభుత్వమే చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడుతుందని పాక్‌కు స్పష్టీకరించాలని కమ్యూనిస్టు

(మిగతా 2 వ పేజీలో)

రైల్వేలలో అవినీతి తొలగింపుకు చర్యలు

శ్రీ హనుమంతయ్య సమాధానం

న్యూఢిల్లీ, జూన్ 15

రైల్వేలలో అవినీతిని నిర్మూలించడానికి, రైల్వే బోర్డును క్రమబద్ధం చేయడానికి ఒకటి, రెండు మాసాలలో కొన్ని నిర్ణయాలు తీసుకుంటామని రైల్వేమంత్రి శ్రీ కె. హనుమంతయ్య నేటి లోక్‌సభలో హామీ ఇచ్చారు.

రైల్వే పద్దుపై జరిగిన చర్చకు ఆయన సమాధానం యిస్తూ పై విధంగా చెప్పారు.

రైల్వే పరిపాలనలో అనవసరమైన ఉద్యోగాలను తీసివేయాల్సిన అవసరం ఉన్నదని, మొత్తం విషయాన్ని పరిశీలించడానికి ఒకటి, రెండు మాసాల వ్యవధి కావాలని ఆయన కోరారు.

అవినీతి ఆరోపణలు తనకు అందాయని, సాధ్యమైనంత త్వరలో వాటిని పరిష్కరించడానికి కృషిచేస్తానని ఆయన చెప్పారు.

ఐస్‌లాండ్‌లో కమ్యూనిస్టుల పునవిజయం

రేక్‌జావిక్, జూన్ 15

మొన్న ఐస్‌లాండ్‌లో దేశవ్యాపితంగా జరిగిన సాధారణ ఎన్నికల్లో, కమ్యూనిస్టు ప్రజాతంత్రపార్టీలు ఘనవిజయం సాధించాయి.

త్వరలో మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుకు కమ్యూనిస్టుపార్టీని ఆహ్వానించవచ్చునని విదేశ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఐస్‌లాండ్‌లో నాటో తదితర సైనికకూటములకు చెందిన స్థావరాలు ఎత్తివేయాలనీ, స్వతంత్ర ఆర్థిక వ్యవస్థను నిర్మించుకోవాలనీ కమ్యూనిస్టు పార్టీ ఎన్నికలలో ఉధృతంగా ప్రచారం చేసింది.

తాజా వార్త

న్యూఢిల్లీ, జూన్ 15

పంజాబ్‌లో రాష్ట్రపతిపాలన విధిస్తున్న ఉత్తర్వుపై రాష్ట్రపతి శ్రీ గిరి నేడు సంతకం చేశారు.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు

దాదాపు రు. 500 కోట్లు ఆదాయంపన్ను బకాయి

రాజ్యసభలో శ్రీ కె. ఆర్. గణేష్ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 15

1971 మార్చి 31వ తేదీనాటికి రు. 490.80 కోట్ల మేరకు ఆదాయం పన్నుల బకాయిలు నిలిచిపోయాయని ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. కె. గణేష్ ఈరోజు రాజ్యసభలో తెల్పారు.

గత సంవత్సరం మార్చి 31వ తేదీ నాటికి రు. 507.91 కోట్ల మేరకు ఆదాయం పన్నుల బకాయి నిలిచిపోయిందని, 1970.72 సంవత్సరాలకు కలిసి మొత్తం రు. 86.29 కోట్లు మాత్రమే ఆదాయం పన్నులు వసూలు చేయడం జరిగిందని మంత్రి గణేష్ వివరించారు.

న్యాయశాఖ–పరిపాలనశాఖ

పరిపాలనా శాఖనుంచి న్యాయశాఖను వేర్పాటుచేయడానికి నాగాలాండ్ ప్రభుత్వం తన అంగీకారాన్ని వ్యక్తంచేసిందని న్యాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ నీతిరాజ్‌సింగ్ ఈరోజు లోక్‌సభలో తెల్పారు.

ఆ విషయమై చర్యతీసుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

ఆడిటింగ్ వ్యవహారాలు

ఆడిటింగ్ అదుపులో పెట్టేందుకుగాను వ్యవహారాలను కంపెనీల చట్టాన్ని సవరించే విషయమై ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలను పరిశీలిస్తున్నదని కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘునాథరెడ్డి ఈ రోజు రాజ్యసభలో ప్రకటించారు.

ఆడిటింగ్ సంస్థలను జాతీయం చేసే ప్రతిపాదన ఏదీ లేదని ఆయన తెల్పారు.

ఓట్ల జాబితాల సవరణ

బంగ్లాదేశ్ శరణార్థుల రాక కారణంగా పశ్చిమ బెంగాల్‌లో ఓట్ల జాబితా సవరణ కార్యక్రమాలను వాయిదా వేసిన ఎన్నికల కమిషన్ ప్రస్తుతం ఆ రాష్ట్రం

(మిగతా 2వ పేజీలో)

శ్రీశైలం విద్యుత్ ప్రాజక్టు

1977 లో పని ప్రారంభం

(విశాలాంధ్ర విలేకరి)

న్యూఢిల్లీ, జూన్ 15

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు మొదటి సెట్ పని 1977లో ప్రారంభమౌతుందని నేటి లోక్‌సభలో విద్యుత్ శాఖ డిప్యూటీ మంత్రి తెలియజేశారు.

నిర్మాణం జరుగుతున్నదని 1978 నాటికి మిగిలిన సెట్లుకూడా పని ప్రారంభిస్తాయని ఆయన తెలిపారు. 1971 ఫిబ్రవరి వరకు ఈ ప్రాజెక్టుకు 23 కోట్ల 31 లక్షల రూపాయలు ఖర్చయిందని ఆయన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

కరువుభత్యం పెంపుకు కేంద్ర ప్రభుత్వ తిరస్కృతి

న్యూఢిల్లీ, జూన్ 15

జీవనవ్యయసూచి 228 పాయింట్లకు చేరేవరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కరువుభత్యాన్ని పెంచే ప్రసక్తిలేదని ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ లోక్‌సభలో నేడు చెప్పారు.

కేంద్ర ఉద్యోగుల కరువుభత్య విషయమై కమ్యూనిస్టు సభ్యులు డాక్టర్ రణేన్ సేన్, ఎస్. ఎం. బెనర్జీలు సావధాన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

సావధాన తీర్మానానికి మంత్రి జవాబు చెపుతూ 12 మాసాల సగటు జీవన వ్యయ సూచి 228 పాయింట్లకు పెరిగేవరకు కరువు భత్యాన్ని పెంచటం జరగదన్నారు.

1971 ఏప్రిల్ మాసాంతానికి సగటు జీవన వ్యయసూచి 225.83 పాయింట్లకు చేరుకుందన్నారు.

ఉద్యోగులకు తాత్కాలిక సహాయం ఇవ్వటం జరిగింది. అది 218 పాయింట్లను మించింది, వేతన సంఘం తన తాత్కాలిక నివేదికలో యీ విషయాన్ని ధృవీకరించిందన్నారు.

ఈ సమస్యపై ప్రభుత్వం ప్రతిష్టాకరంగా వ్యవహరించడంలేదని శ్రీ గణేష్ స్పష్టం చేశారు.

జీవనవ్యయసూచి 223 పాయింట్లకు చేరినపుడు ఉద్యోగుల కరువు భత్యాన్ని గురించి పునఃపరిశీలించవలసి వస్తుందని ఆయన చెప్పారు.

గజేంద్ర గడ్కర్ కమిషన్ సూత్రం ప్రకారం కరువు భత్యాన్ని చివరిసారిగా 1968 సెప్టెంబరు 1వ తేదీన పెంచడం జరిగింది. ఆ సూత్రం ప్రకారం 225 పాయింట్లకు జీవన వ్యయ సూచి చేరినపుడు పునఃపరిశీలించవలసి వుంది. 1969 సెప్టెంబరు రెండేండ్ల వ్యవధి పూర్తయినపుడు సూచి 225 పాయింట్లకన్నా తక్కువ ఉండటంతో పునఃపరిశీలన జరగలేదని ఆయన చెప్పారు.

మూడవ వేతనకమిషన్ తన తాత్కాలిక

(మిగతా 2వ పేజీలో)

భారత్ సైన్యాల సమీకరణ వదంతులు

—అట్టావాలో స్వరణ్‌సింగ్ ఖండన

అట్టావా, జూన్ 15

సరిహద్దు ప్రాంతాలకు భారత్ సాయుధ దళాలను సమీకరిస్తున్నదనే వార్తలను భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఖండించారు.

కెనడా విదేశాంగ మంత్రితో 90 నిమిషాల పాటు చర్చించిన అనంతరం శ్రీ స్వరణ్ సింగ్ నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడారు.

రిజర్వు యూనిట్లతో సహా రెగ్యులర్ సాయుధ దళాలను సరిహద్దులకు భారత్ తరలించి, దాడికి సిద్ధంగావున్నదని తూర్పు పాకిస్థాన్ మిలటరీ గవర్నరు జనరల్ టిక్కాఖాన్ పేర్కొన్నట్లు వార్తలు వచ్చాయి.

కెనడా విదేశాంగమంత్రి మిచెల్‌షార్పు విలేకరులతో మాట్లాడుతూ ఈ వార్తలపై తాను శ్రీ స్వరణ్‌సింగ్‌తో చర్చించలేదని అన్నారు.

పాకిస్థాన్ ప్రభుత్వాన్ని పటిష్టవంతం చేసే ఎటువంటి సహాయాన్ని చేయవద్దని శ్రీ స్వరణ్‌సింగ్ కెనడా ప్రభుత్వాన్ని కోరారని షార్పు తెలిపారు. కెనడా వైఖరిని శ్రీ స్వరణ్‌సింగ్‌కు వివరించానని అన్నారు. గతంలో చేసుకున్న సహాయ ఒప్పందాలను రద్దు చేయలేదని, అయితే కొత్త సహాయాన్ని కెనడా ప్రకటించలేదని షార్పు స్వరణ్‌సింగ్‌కు తెలిపారు.

1970.71 ఆర్థిక సంవత్సరంలో కెనడా ఆర్థిక సహాయం రు. 18.75 కోట్లు. ఈ సహాయాన్ని కొన్ని నిర్దిష్ట అభివృద్ధి ప్రాజెక్టులకు అందచేయటం జరిగింది. ఈ సహాయం పాక్ ప్రభుత్వాన్ని పటిష్టవంతం చేసేదిగా వుండదు అని షార్పు పేర్కొన్నారు.

సహాయ ప్రాజెక్టులను నిలుపుచేయటం ద్వారా పాకిస్థాన్‌లో నిరుద్యోగం, ఆకలి పెంచటం వలన ఉపయోగమేమీ వుండదని షార్పు వ్యాఖ్యానించారు.

తూర్పు బెంగాల్ శరణార్థులు స్వదేశం తిరిగి వెళ్ళాలని భారత్ - పాకిస్థాన్ - కెనడాలు కోరుకుంటున్నాయి. అయితే శరణార్థులు తిరిగి వెళ్ళేందుకు అవసరమయిన విశ్వాసాన్ని వారిలో కలిగించాలి అని షార్పు అన్నారు.

తొలి వార్తలు

అట్టావా, జూన్ 14

బంగ్లాదేశ్ సమస్యను పరిష్కరించేందుకు ప్రపంచ దేశాలు త్వరగా ముందుకు రాకపోతే "మా ప్రయోజనాలను రక్షించుకునేందుకు మేము చర్యలు తీసుకోవలసి వుంటుంది" అని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ హెచ్చరించారు.

బంగ్లాదేశ్ సమస్యపై [illegible] వివరించేందుకు [illegible]

(మిగతా 2 [illegible])

సైకిల్ టైర్లధర హెచ్చుకుండా చర్యలు :

లోక్‌సభలో మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, జూన్ 15

టైర్ల ఉత్పత్తిదారులు ఏకపక్షంగా టైర్ల ధరలు పెంచివేసే సైకిళ్ళ టైర్ల ధరను అదుపులో పెట్టేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోంటుందని నేడు లోక్‌సభలో పారిశ్రామికాభివృద్ధి డిప్యూటీమంత్రి శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్ చెప్పారు.

శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పారు.

డన్‌లప్ ఇండియా కంపెనీ సైకిళ్ళ టైర్ల ధరను 5.85 రూపాయల నుండి 6.50 రూపాయలకు పెంచిందని మంత్రి తెలిపారు.

ధరలు పెంచేముందు ప్రభుత్వం వద్ద అనుమతి తీసుకోవలసిన అవసరం లేదని ఆయన చెప్పారు.






ఇంటికి దీపంలాంటిది ఇల్లాలు ఇంట్లో
దీపం వెలిగించడం మాత్రమే కాదు!
కుటుంబగౌరవ ప్రతిష్ఠలను
బాధ్యత గృహిణి మీద వున్నది



భారత సరిహద్దునవున్న [illegible] గ్రామంలోని గుడిసెలు, పాక్ సైనికుల తుపాకి గుండ్లకు పూర్తిగా ధ్వంసమైనాయి.

టెలిఫోన్ ఉద్యోగుల 'నిబంధనల మేరకే పని'

రాష్ట్ర మంతటా నిరసన దినం పాటింపు

విజయవాడ, జూన్ 14

రాజమండ్రి డివిజన్‌లో టెలిఫోను ఉద్యోగుల డిమాండ్లకు సానుభూతిగా, నేడు ఆంధ్ర సర్కిల్ అంతటా పలు కేంద్రాలలో టెలిఫోన్ ఉద్యోగులు 'నల్లబ్యాడ్జీలు ధరించి, నిబంధనల మేరకు పని ఉద్యమాన్ని ప్రారంభించారు.

సమస్యలు పరిష్కరింపబడేంతవరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని యూనియన్ నాయకులు తెలియపరిచారు. విజయవాడ నగరంతోసహా, మచిలీపట్నం, జగ్గయ్యపేట, నూజివీడు, గుడివాడ, ఉయ్యూరు, చల్లపల్లి తదితర కేంద్రాలలో డివిజన్ అంతటా నిబంధనల మేరకే పని ఉద్యమం జరుగుతున్నట్లు యూనియన్ కార్యాలయానికి వార్తలందుతున్నాయి. ఈ విషయాన్ని డివిజనల్ కార్యదర్శి శ్రీ డి. విఠలమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు.

తణుకులో

తణుకు, జూన్ 14

రాజమండ్రి డివిజనల్ టెలిగ్రాఫ్ ఇంజనీర్ అక్రమ చర్యలను నిరసనగా, ఈ రోజు తణుకులోని మూడవ తరగతి ఇంజనీరింగ్ సిబ్బంది, లైన్ సిబ్బంది నల్లబ్యాడ్జీలతో ఆఫీసులో ప్రవేశించి నిబంధనల మేరకు పని ఉద్యమాన్ని సాగించారు.

నర్సాపురపేట

రాజమండ్రి డివిజనల్ టెలిగ్రాఫ్ ఇంజనీర్ అక్రమ చర్యలను నిరసిస్తూ ఈ రోజు నర్సాపురపేటలోని టెలిగ్రాఫ్ శాఖ మూడవ తరగతి ఉద్యోగులు, లైన్ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి ఆఫీసులో ప్రవేశించారు.

తాడేపల్లిగూడెంలో

రాజమండ్రిలో జరుగుతున్న నిరాహార దీక్షలకు సానుభూతిగా టెలిఫోన్ సిబ్బంది తాడేపల్లిగూడెంలో నేడు నిబంధనల మేరకే పని ఉద్యమం జరిపారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనను ప్రకటించారు.

శ్రీ వెంకట్రావుకు గుండెపోటు

రాజమండ్రిలో నిరశన జరుపుతున్న నాయకులు

విజయవాడ, జూన్ 14

రాజమండ్రిలో టెలిఫోన్ సిబ్బంది ఇబ్బందుల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ అధికారుల అసహాయ ధోరణిని నిరసిస్తూ నిరాహార దీక్ష జరుపుతున్న నాయకులు శ్రీ వెంకట్రావు నేడు గుండెపోటు వచ్చిందని ఇక్కడికి వార్త అందింది.

నిరాహార దీక్ష జరుపుతున్న రెండవ నాయకులు శ్రీ రెడ్డి ఆరోగ్యం కూడా అస్వస్థత ఏర్పడిందని, ఆయనకు నేడు వాంతులు ప్రారంభమైనాయని ఆ వార్త తెలిపింది.

సబ్బుల ధరల పెరుగుదల

గత వారం ప్రకటనకు శ్రీ చావన్ సవరణ

న్యూఢిల్లీ, జూన్ 14

లక్స్, రెక్సోనా, లైఫ్‌బాయ్ సబ్బుల ధరలకు సంబంధించి గత వారం లోక్‌సభలో తాను చేసిన ప్రకటనకు ఆర్థికమంత్రి శ్రీ చావన్ నేడు సవరించుకున్నారు.

గత వారం శ్రీ చావన్ చెప్పినట్లు గాక పై సబ్బుల ధరలు పెరిగిన విషయం విదితమే.

లక్స్, రెక్సోనా, లైఫ్‌బాయ్ ఉత్పత్తిదార్లు, ఆ సబ్బులపై విధించిన రు. 2.54 సుంకాన్ని అదనపు ధరగా వేయలేదని పొరపాటు సమాచారం ఆధారంగా చెప్పానని శ్రీ చావన్ అన్నారు.

కరువు భత్యం

(1 వ పేజీ తరువాయి)

నివేదికలో తాత్కాలిక సహాయాన్ని రు. 15 ల నుండి రు 41 ల వరకు వేతనాలనిబట్టి సిఫార్సు చేయగా, ఆ సిఫార్సులను ఆమోదించి అమలు జరపడం జరిగిందని ఆయన అన్నారు.

మంజూరు చేసిన తాత్కాలిక సహాయం 218 పాయింట్లవరకు ఉన్నదని అన్నారు.

సమస్యను గందరగోళ పరుస్తున్న ప్రభుత్వం

తాత్కాలిక సహాయాన్ని, కరువు భత్యాన్ని మిళితం చేస్తూ సమస్యను ప్రభుత్వం గందరగోళ పరుస్తున్నదని కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ విమర్శించారు. కరువు భత్యంతో తాత్కాలిక సహాయానికి యేమీ సంబంధం లేదని అన్నారు.

తాత్కాలిక సహాయంకో కరువుభత్యానికి సంబంధం లేదని పే కమిషన్ స్పష్టంగా చెప్పింది. కరువు భత్యం సమస్యను పే కమిషన్‌కు ఎందుకు నివేదించారో తాను అర్థం చేసుకోలేకుండా ఉన్నానని ఆయన అన్నారు.

జీవనవ్యయసూచి 225 పాయింట్లకు చేరుకున్నపుడు పెరిగిన కరువుభత్యం ఉద్యోగులకు రావాలి. ఇటీవల జరిగిన సంయుక్త సంప్రదింపుల యంత్రాంగం సమావేశంలో ఆ సమస్యపై రూలింగు యిచ్చేందుకు అధ్యక్షులు అంగీకరించారు. దీనిపై ప్రభుత్వ అభిప్రాయాన్ని తెలుసుకోగోరుతున్నానని శ్రీ బెనర్జీ అన్నారు.

ప్రభుత్వం తీసుకున్న వైఖరిపట్ల ఉద్యోగులు ఆగ్రహంతో నున్నారు. తమకు అన్యాయం జరిగిందని ఉద్యోగులు భావిస్తున్నారు. ప్రభుత్వం తన వైఖరిని పునః పరిశీలించి, న్యాయంగా రావాల్సిన కరువుభత్యాన్ని ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమస్యపై ఉద్యోగుల అభిప్రాయాలు తనకు తెలుసు. సమస్యలోని క్లిష్టత అల్లా నిర్వచించడంలో వచ్చిన తేడా అని శ్రీ గణేష్ సమాధానం యిస్తూ అన్నారు.

225 పాయింట్లకు జీవనవ్యయసూచి పెరిగితే కరువుభత్యాన్ని పెంచాలని ఉద్యోగులు వాదిస్తున్నారు. సూచి 228 పాయింట్లు పెరిగితేనే గాని కరువుభత్యాన్ని పెంచాలని ప్రభుత్వ వాదన. దీనిని పే కమిషన్ కూడా అంగీకరించిందని ఆయన చెప్పారు.

ఈ వైఖరి సరైనది కాదనుకొన్న పక్షంలో ఈ సమస్యను చర్చించడానికి యితర మార్గాలున్నాయని శ్రీ బెనర్జీ తదితర ట్రేడ్‌యూనియన్ నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సమస్యను ప్రతిష్ఠాకరంగా తీసుకోవద్దని కమ్యూనిస్టుపక్ష సభ్యులు డా. రణేన్ సేన్ ప్రభుత్వాన్ని కోరారు.

ఏప్రిల్ మాసాంతానికి 225.83 పాయింట్లు ఉన్న జీవనవ్యయసూచి 228 పాయింట్లకు పెరిగి ఉండి ఉంటుందని, రెండు పాయింట్ల విషయంలో ఉద్యోగులతో పోట్లాడటం మంచిదిగాదని ఆయన చెప్పారు.

ప్రభుత్వం ప్రతిష్ఠాకరంగా వ్యవహరించడంలేదు. మే మాసాంతంవరకు జీవనవ్యయసూచి 224 పాయింట్ల మీదనే ఉన్నదని శ్రీ గణేష్ తన సమాధానంలో తెలిపారు.

మంత్రి ప్రకటనలో శ్రీయుతులు బెనర్జీ, రణేన్ సేనలు సంతృప్తి చెందక ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు.

న్యూఢిల్లీ, జూన్ 15

పాంగ్‌డామ్ (రిజర్వాయర్) ప్రాంతం నుండి తొలగించిన వారి పునరావాసం కొరకు రాజస్థాన్ కెనాల్ ప్రాంతంలో యీ సంవత్సరం 1.12 లక్షల ఎకరాలు లభిస్తుందని ఇరిగేషన్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బైజ్‌నాథ్ కురిల్ యీ రోజు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

హైకమిషనర్ ఆశాభావం

(1 వ పేజీ తరువాయి)

తర్వాత స్వభావంగూర్చి తెలుపమని ప్రశ్నించగా "పాకిస్తాన్ పౌరులందరూ తూర్పుపాకిస్తాన్‌కు తిరిగి రావచ్చునని యాహ్యాఖాన్ ప్రకటన చేసిన విషయం మీ కందరికీ తెలిసిందే. అలా తూర్పు పాకిస్తాన్‌కు తిరిగి రాదల్చుకున్న వారికి ఏ విధంగా సహాయం చేయ్యాలి?" అనే విషయమై చర్చించడానికి నే నక్కడికు వెళ్ళాను" అని అగాఖాన్ సమాధానమిచ్చారు.

శరణార్థులను తిరిగి పంపడానికి అనువైన పరిస్థితులను బ్రిటిష్ హైకమిషన్ సృష్టిస్తుందా? అని ఒక విలేకరి ప్రశ్నించగా అలాంటి పరిస్థితులను సృష్టించడం హైకమిషన్ బాధ్యతకాదని, మానవతా దృక్పథంతో కేవలం సహాయం మాత్రమే చేయాలమని ఆయన సమాధానమిచ్చారు.

50 లక్షల శరణార్థులు ఎప్పటికి తమ దేశంతిరిగి వెళ్ళగలరు? అని మరో విలేకరి ప్రశ్నించగా "ఆ విషయం చెప్పటంచాలా కష్టం. అది ఆ ప్రజలపైనే ఆధారపడి వుంటుంది" అని ఆయన ప్రత్యుత్తరమిచ్చారు.

తూర్పు బెంగాలీ పర్యటన సందర్భంలో తాము చౌగాంగా, జెస్సోర్, బెనోపోల్, కొమిల్లా, ఢాకా, షెల్ వగైరా ప్రాంతాలు చూచామని, అక్కడ పాక్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన శిబిరాలలో తిరిగి వచ్చిన శరణార్థులను తాము చూడామని ఐ. రా. స. హైకమిషనర్ ఆగాఖాన్ చెప్పారు.

ఈ సమస్యకు రాజకీయ పరిష్కారం జరగకపోతే, శరణార్థులు తిరిగి వెళ్ళడం సాధ్యమవుతుందా? అన్న ప్రశ్నకు, ఈ విషయంలో రాజకీయ పరిష్కారమంటే చాలా సమస్యలు ఇమిడివున్నాయని ఐచ్ఛికంగా స్వదేశానికి వెళ్ళడమే ఉత్తమ పరిష్కారమని ఆగాఖాన్ సమాధాన మిచ్చారు.

పాక్ సైనిక ప్రభుత్వ అసత్య ప్రచారం

బ్రిటిష్ పత్రికల ఖండన

న్యూఢిల్లీ, జూన్ 15

బంగ్లాదేశ్ పరిస్థితులకు సంబంధించి, ఇంటాబయటా అబద్ధాలు సృష్టిస్తున్న పశ్చిమ పాకిస్తాన్ సైనిక ప్రభుత్వ బండారాన్ని బ్రిటన్‌లోని అనేక జాతీయ పత్రికలు బయటపెట్టడం కొనసాగిస్తూనే వున్నాయి.

బ్రిటిష్ పత్రికలను సమీక్షించిన బి బి సి. ద్వారా యీ విషయం వెల్లడైంది.

అనేక వార్తాపత్రికలు వ్రాసిన సంపాదకీయాలను, వ్యాఖ్యలను బి బి సి. సమీక్షించింది.

తూర్పు పాకిస్తాన్ ప్రజలను పద్ధతి ప్రకారం పశ్చిమ పాకిస్తాన్ సైన్యం హత్యచేస్తున్నదని అనడానికి పూర్తిగా రుజువు లున్నాయని డైలీ మెయిల్ వ్రాసింది. తూర్పుపాకిస్తాన్ నుండి 50 లక్షల మంది ఎందుకు పారిపోయారో మనకుతెలుసు. భీతావహులై పారిపోయిన యీ ప్రజలకు మన సాయం అవసరం. పశ్చిమ పాకిస్తాన్ టెర్రరిస్టు ప్రభుత్వంతో మామూలుగా దౌత్య సంబంధాలు కొనసాగిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వ చర్యలను ఈ సంఘటనలు ఏ మాత్రం సమర్థించలేవు" అని డైలీ మెయిల్ వ్రాసింది

డైలీ టెలిగ్రాఫ్

పశ్చిమ పాకిస్తాన్‌లోవున్న బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధివర్గ సభ్యురాలు శ్రీమతి జిల్ నైట్ పంపిన వార్తలను డైలీ టెలిగ్రాఫ్ ప్రచురించింది. పరిస్థితిని ప్రత్యక్షంగాచూసేందుకు ఈ ప్రతినిధి వర్గం, ఢాకా వెళుతున్నది. తూర్పు బెంగాల్లో తన సైన్యం కఠినంగా తొందరపాటుతో పనిచేసిందని యాహ్యాఖాన్ అంగీకరించాడని ఆమె తెలిపారు. యాహ్యాఖాన్ శోచనీయమైన ఎత్తుగడద్వారా అనివార్యంగా జరగవలసిన తూర్పు పాకిస్తాన్ వేర్పాటును వాయిదా వేయుటమే గాకుండా అత్యంత ప్రమాదాన్ని తెచ్చిపెట్టాడు అని సంపాదకీయంలో వ్రాసింది.

డైలీ మిర్రర్ కూడా యిలాంటి వ్యాఖ్యానే చేసింది.

షెల్వాంకర్ నియామకం

మాస్కోలో భారత రాయబారిగా

న్యూఢిల్లీ, జూన్ 14

మాస్కోలో నూతన రాయబారిగా డాక్టర్ కె. ఎస్. షెల్వాంకర్ నియమించబడ్డారు.

డాక్టర్ షెల్వాంకర్ ప్రస్తుతం హనోయ్‌లో కాన్సల్ జనరల్‌గా పని చేస్తున్నారు. సోవియట్‌లోని భారత రాయబారిగా పని చేస్తున్న శ్రీ డి. పి. ధార్ స్థానే శ్రీ షెల్వాంకర్ నియమింపబడ్డారు.

డాక్టర్ షెల్వాంకర్ త్వరలో నూతన పదవిని స్వీకరించగలరని అధికారయుతంగా ప్రకటించబడింది. లండన్‌లో హిందూ పత్రికకు విలేకరిగా శ్రీ షెల్వాంకర్ పని చేశారు.

బీహార్‌లో గ్రామీణ ఆస్తిపై గరిష్ట పరిమితి

—ప్రభుత్వ ప్రతిపాదన

పాట్నా, జూన్ 14

బీహార్‌లో గ్రామీణ ఆస్తులకు సంబంధించి 6 లక్షల రూపాయల గరిష్ట పరిమితి విధించాలనిరాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నట్లు మంత్రి శ్రీ చంద్రశేఖరసింగ్ నేడు శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

అయితే పారిశ్రామిక సంస్థల్ని మాత్రం ఈ గరిష్టపరిమితినుండి మినహాయించటం జరుగుతుం దన్నారు.

గ్రామీణ ఆస్తులు, పట్టణ ఆస్తులపై గరిష్ట పరిమితికి సంబంధించింది. ఒక సూత్రం రూపొందించబడుతుందన్నారు.

త్వరలో ఈ విషయమై బిల్లు ప్రవేశపెడతామని చెప్పారు.

బెంగాల్ ప్రభుత్వానికి ప్రమాదం లేదు

—అజయ్‌ముఖర్జీ వెల్లడి

కలకత్తా, జూన్ 14

మిశ్రమ ప్రభుత్వాలనుండి బయటకు వచ్చేయ్యాలని పి. యస్. పి. తీసుకున్న నిర్ణయంవల్ల పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి ఏలాటి ప్రమాదమూ ఏర్పడలేదని ముఖ్య మంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ నేడిక్కడ చెప్పారు.

280 మందిగల శాసనసభలో 142 మంది సభ్యులు తోడ్పాటు తనకుందని ఆయన తెలిపారు. ఒక స్థానం ఖాళీగావుంది

బంగ్లా కాంగ్రెస్‌లో చీలికవల్ల కూడా మంత్రివర్గానికి ప్రమాదం ఏర్పడబోదని ఆయన చెప్పారు. శాసనసభలోని ముగ్గురు పి. ఎస్. పి సభ్యులలోను ఇద్దరు మంత్రివర్గ సభ్యులు 3వ వారు తిరుగుబాటు పి. ఎస్. పి. కాంగ్రెస్ వారు ఉపసంహరించుకునే ప్రశ్నేలేదని శ్రీ అజయ్‌ముఖర్జీ అభిప్రాయపడ్డారు. అయితే పి. ఎస్. పి జాతీయ కార్యవర్గం నుండి ఆదేశం కొరకై ఎదురుచూస్తున్నామని పి. ఎస్. పి. ప్రతినిధి ఒకరు చెప్పినట్లు పి. టి. ఐ. వ్రాస్తున్నది.

ప్రజలనుండి రు. 375 కోట్ల రుణ సేకరణ

న్యూఢిల్లీ, జూన్ 14

375 కోట్ల రూపాయల మేరకు ప్రజల నుండి రుణాలను సేకరించే 3 పథకాలను ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఈ రుణాల తిరిగి చెల్లింపుకు వరుసగా 7 సంవత్సరాలు, 15 సంవత్సరాలు, 30 సంవత్సరాల కాలపరిమితి ఉంటుంది.

100 రూ॥ చొప్పున వసూలు చేయు ఈ రుణాలు, 7 సంవత్సరాల అనంతరం తిరిగి చెల్లించే రుణాలకు (అంటే 1978 లో) 4.75 శాతం, 15 సంవత్సరాల అనంతరం చెల్లించే వాటికి (అంటే 1986 లో) 5.25 శాతం, 30 సంవత్సరాల అనంతరం (అంటే 2001 జులై 1 న) చెల్లించే వాటికి 5 75 శాతం వడ్డీ ఉంటుంది.

రొక్కం రూపేణాగాని, చెక్ రూపంలో గాని, సెక్యూరిటీల రూపంలోగాని ఈ రుణాలను ప్రభుత్వం స్వీకరిస్తుంది.

జులై 1 నుండి జులై 3 వరకు వీటిని వసూలు చేస్తారు. 375 కోట్ల రూపాయల మేరకు లభించగానే ఎలాటి నోటీసులేకుండా రుణసేకరణ నిలుపుచేస్తారు. కొత్త సెక్యూరిటీలను ఇచ్చే సమయంలో వడ్డీలను చెల్లించడం జరుగుతుంది.

పన్నుల బకాయి

(1 వ పేజీ తరువాయి)

లోని సరిహద్దేతర జిల్లాల్లో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాలను నిర్వహించే విషయమై పరిశీలిస్తున్నదని న్యాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ నీతిరాజ్‌సింగ్ ఇవ్వాళ లోక్‌సభలో సమాధానమిచ్చారు

యు. పి. లో విద్యుత్ కొరత

ఉత్తరప్రదేశ్‌లో విద్యుత్ కొరత సమస్యను పరిష్కరించేందుకు దామోదర్ వాలీ కార్పొరేషన్ నుంచి ఆ రాష్ట్రానికి విద్యుత్ సరఫరాచేయుటం జరుగుతుందని విద్యుత్, ఇరిగేషన్‌శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. యస్. రావు ఈ రోజు లోక్‌సభకు తెల్పారు.

జాతీయ సమైక్యతా కార్యక్రమాలు

జాతీయ సమైక్యతా కార్యక్రమాలను అమలుపరచడానికి గతసంవత్సరం దేశంలోని 61 విశ్వవిద్యాలయాలు అంగీకరించాయి. ఆ కార్యక్రమాలను అమలు పరచడానికి మిగత విశ్వవిద్యాలయాలు కూడా త్వరలోనే అంగీకరిస్తాయన్న ఆశాభావం తమ కుందని ఈ రోజు రాజ్యసభలో విద్యా, సంఘ సంక్షేమశాఖ ఉపమంత్రి శ్రీ కె ఎస్ రామస్వామి తెల్పారు.

ఇండియన్ ఏర్‌లైన్స్ నష్టాలు

ఈసంవత్సరం ఇండియన్ ఏర్‌లైన్స్‌కు రు 4 20 కోట్ల నష్టం వచ్చిందనిపౌరవిమానయాన శాఖ ఉపమంత్రి శ్రీమతి సరోజిని మహిషి ఇవ్వాళ రాజ్యసభలో చెప్పారు.

ఘనాకు సాయం

లఘుపరిశ్రమల అభివృద్ధికిగాను ఆర్థిక సహాయం చేయవలసిందిగా భారత దేశాన్ని ఘనా ప్రభుత్వం కోరిందని పరిశ్రమల డిప్యూటీమంత్రి శ్రీ సిద్ధేశ్వరప్రసాద్ ఈరోజు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

ఘనా విజ్ఞప్తిమేరకు రు. 4 లక్షలువిలువనే యంత్రాంగాన్ని భారతదేశం పంపిందని ఆయన తెల్పారు.

—మలేషియా, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, కెన్యా, మారిషస్, లిబియా, ఫిజీ, నేపాల్, భూటాన్, జాంబియా, పశ్చిమ నైజీరియా, ట్రినిడాడ్, సురినామ్, సమైక్య అరబ్ రిపబ్లిక్ వగైరా దేశాలు లఘుపరిశ్రమల ఏర్పాటుకు భారత్ సహాయాన్ని అర్థిస్తున్నాయనికూడా ఆయన వివరించారు.

అంతర్జాతీయ ద్రవ్యసంక్షోభం

ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో సంభవించిన ద్రవ్యసంక్షోభం భారత్ కరెన్సీపై ఎలాంటి ప్రభావాన్ని కలుగ చేయదనిఆర్థిక మంత్రి శ్రీ చావన్ ఈ రోజు రాజ్య సభలో వివరించారు.

రూపాయి విలువ భారతదేశ ఆర్థిక పరిస్థితుల పైనే ఆధారపడివుంటుందని ఆయన అన్నారు.

మైసూరు శాసనసభ అధికారాల బదలాయింపు బిల్లు ఆమోదం

ఈరోజు రాజ్యసభ మైసూరు శాసనసభ అధికారాల బదలాయింపు బిల్లును ఆమోదించింది.

ఈ బిల్లు మేరకు మైసూరు రాష్ట్రానికి సంబంధించిన చట్టాలను ప్రవేశపెట్టే హక్కు రాష్ట్రపతికి లభిస్తుంది.

మైసూరు రాష్ట్రంలో సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు జరిపిస్తామని హోం వ్యవహారాలస్టేట్ మంత్రి శ్రీ పంత్ సభకు హామీ ఇచ్చారు.

లైసెన్సు విధానం

ప్రస్తుతం అమలులో ఉన్న లైసెన్సింగ్ విధానాన్ని మార్చేయోచన ప్రభుత్వానికిలేదని పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సిద్ధేశ్వర్ ఇవ్వాళ లోక్‌సభలో తెలిపారు

హామీపత్రాలపై రుణాలు

హామీపత్రాలపైనా, వాటాలపైనా ఋణ సౌకర్యాలను కల్పించేపద్ధతికి స్వస్తి చెప్పడానికి జాతీయం చేయబడిన బ్యాంకులు నిర్ణయం తీసుకోలేదని ఆర్థిక మంత్రి శ్రీ చావన్ యీరోజు రాజ్యసభలో వివరించారు.

హామీపత్రాలపైనా, వాటాలపైనా ఋణాలు అందచేయబడ గతంలో కంటె బాగా తగ్గిపోయిన విషయం ప్రభుత్వానికి తెలుసా? అని సభ్యుడు మాథుర్ ప్రశ్నించారు.

గంగకు వరదలు

పాట్నా, జూన్ 14

గంగానదికి వరద వచ్చింది. పూర్నియా జిల్లాలో బొవాని, మనిహారి బ్లాక్ లలో అనేక నది పొర్లుతున్న అనేక గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఏర్పడింది. ఈ విషయాన్ని బీహార్ శాసన సభలో మంత్రి శ్రీ కేదార్‌పాండే తెలిపారు. ఈ పరిస్థితి ప్రభుత్వానికి తెలుసని ఆ గ్రామస్థుల్ని కాపాడేందుకు నది గట్టుకు గండి పడకుండాఅన్ని జాగ్రత్తలుతీసుకుంటున్నదనిమంత్రిచెప్పారు.

వదంతులు

(1 వ పేజీ తరువాయి)

టిస్తున్న శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న యిక్కడకు వచ్చారు.

ఈరోజు ఉదయం పత్రికా గోష్టిలో శ్రీ స్వరణ్‌సింగ్ మాట్లాడారు. తరువాత కెనడా విదేశాంగమంత్రి మిచెల్‌షార్పు యిచ్చిన విందులో పాల్గొన్నారు. తిరిగి షార్పును ఈరోజు మధ్యాహ్నం శ్రీ స్వరణ్‌సింగ్ కలుసుకుంటారు.

విందు సందర్భంగా షార్పు మాట్లాడుతూ ప్రతిదానిని శాంతియుతంగా పరిష్కరించేందుకు భారత్, పాకిస్తాన్ ప్రజలు విజయవంతం కావాలని అన్నారు

బంగ్లాదేశ్ సమస్య భారత్-పాకిస్తాన్ వ్యవహారమనే వాదనను శ్రీ స్వరణ్‌సింగ్ ఖండించారు. శరణార్థులకు కలరా, వారికి సహాయం చేయటం అనే మాటలు చెపుతూ మొత్తం సమస్యపట్ల దృష్టిని ప్రక్కకుమరల్చేందుకు కొన్ని పశ్చిమదేశాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. భారత్ ఎదుర్కొంటున్న ఆర్థిక, రాజకీయ, సాంఘిక సమస్యలను ధనరూపంలో మార్చటం తగదని శ్రీ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు.

ఏదో ఒకటి త్వరగా చేయకపోతే, స్వంత ప్రయోజనాలను రక్షించేందుకు భారత్ తగు చర్యలు తీసుకోవలసి వస్తుందని హెచ్చరించారు

బంగ్లాదేశ్ సమస్య అంతర్గత వ్యవహారం అనే వాదనను ఖండిస్తూ "మూకుమ్మడి చర్యల ద్వారా [illegible] నాలుగవవంతును భారతదేశంలోకి పంపిస్తే అది ఎలా అంతర్గత సమస్య అవుతుంది?" అని ఆయన ప్రశ్నించారు

ప్రస్తుతం కెనడాలో వుంటున్న బంగ్లాదేశ్ వాసులు స్వరణ్‌సింగ్‌కు ఒక లేఖ రాస్తూ భారత్ వైఖరిని ప్రశంసించారు. సమస్యను పరిష్కరించేందుకు మరికొన్ని చర్యలు తీసుకోవలసిందిగా పాశ్చాత్యప్రభుత్వాలకు వారు విజ్ఞప్తి చేశారు. కేవలం బంగ్లాదేశ్‌ను విముక్తి చేయటమేకాక పశ్చిమ పాకిస్తాన్ సైనికుల చేతిలో లక్షలాది మంది ప్రజలు చనిపోకుండా కాపాడవలసిందిగా కోరారు

ఈ లేఖపై అసోసియేషన్ అధ్యక్షుడు యస్. యు అహ్మద్ సంతకం చేశారు. లక్షలాదిమంది శరణార్థులు భారత్‌లోకి ప్రవేశించడంవలన, భారత్ ఆర్థిక సాంఘిక జీవనానికి ప్రమాదం ఏర్పడిందనే ఆందోళనను ఆ లేఖలో వ్యక్తంచేశారు.

ప్రపంచంలోవున్న ప్రజాతంత్ర ప్రభుత్వాలలో భారత్ ఒక్కటే నైతిక హక్కులేని పాక్ ప్రభుత్వ మూకకాండను ఖండించింది.

పాక్ తప్పుడు ప్రచారంపై సిద్ధార్థశంకరరే ఖండన

కౌలాలంపూర్, జూన్ 14

శరణార్థుల ప్రవేశాన్ని భారత్ ప్రోత్సహిస్తున్నదనే పాక్ ఆరోపణను భారత విద్యాశాఖ మంత్రి శ్రీ సిద్ధార్థశంకరరే ఖండించారు.

మలేషియా నేషనల్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ శరణార్థుల సమస్య మొత్తం ప్రపంచానిదని అన్నారు.

భారత భద్రతకు త్వరగా రాజకీయ పరిష్కారాన్ని సాధించాలన్నారు. అయితే పరిష్కారం సాధించకపోతే భారత్ కొన్ని చర్యలు తీసుకోవలసి వుంటుందని పేర్కొన్నారు. భారత్ ఏ చర్యలు తీసుకుంటుందో తాను ప్రస్తుతం తెలియచేయలేనన్నారు.

భారత్ తన సరిహద్దులను మూసివేయలేదని ఎందుకంటే సరిహద్దులను మూసివేయటమంటే రక్షణలేని వారిని కాల్చివేసేందుకు అవకాశం యిచ్చినట్లు కాగలదని అన్నారు.

మలేషియా సహాయం

మలేషియా ప్రధాన మంత్రి టున్ అబ్దుల్ రజాక్ ప్రతినిధి ఒక ప్రకటన చేస్తూ శరణార్థులకు సహాయం పంపించాలని మలేషియా పరిశీలిస్తున్నదని తెలిపారు. ఈ విషయమై నిర్ణయం త్వరలో తీసుకుంటారు.

భారత్ ఎదుర్కొంటున్న శరణార్థుల సమస్యను ప్రధాన మంత్రి అర్థం చేసుకున్నారని ఆ ప్రతినిధి ప్రకటించారు.

హైకోర్టులలో హిందీవినియోగానికి రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 15

హైకోర్టులలో ఇంగ్లీషుతో పాటు హిందీని కూడా ఉపయోగించాలని కోరుతూ ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ప్రభుత్వాలు చేసిన ప్రతిపాదనలను ఈ రోజు రాష్ట్రపతి ఆమోదించారు.

హైకోర్టుకు సంబంధించిన ప్రకటనలను, ఆఫీడవిట్లను హిందీలో రాయడానికి అనుమతించాలనికోరుతూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన ప్రతిపాదనలనుకూడా రాష్ట్రపతి అంగీకరించారు.

రైల్వేలో తక్కువ వేతనాల సిబ్బందిపట్ల ఉదాసీనత

లోక్‌సభలో కమ్యూనిస్టుసభ్యుని తీవ్రవిమర్శ

న్యూఢిల్లీ, జూన్ 14

రైల్వేశాఖలో పనిచేసే తక్కువవేతనాలుగల సిబ్బంది డిమాండ్ల విషయమై రైల్వేఅధికారులుఉదాసీనత నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ జనార్దనన్ తీవ్రంగా విమర్శించారు.

రైల్వే డిమాండ్లపై చర్చ సందర్భంగా ఆయన పైవిధంగా విమర్శించారు.

చర్చలో పాల్గొన్న సభ్యులలో అనేకులు తమ తమ రాష్ట్రాలకు రైల్వేబడ్జెట్లో కేటాయించిన మొత్తాలు అసలు చాలవని తెలిపారు. కేరళకు రు. 6 కోట్లు కేటాయింపు ఎందుకూ సరిపోదని కాంగ్రెస్ సభ్యుడు విమర్శించారు.

రైల్వే అధికారులసంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నదని మార్క్సిస్టు సభ్యుడు డాక్టర్ రాయ్ విమర్శించారు.

వివిధ రాష్ట్రాలలో మీటర్‌గేజ్ మార్గాలను బ్రాడ్‌గేజ్‌గా మార్చాల్సిందిగా సభ్యులు డిమాండ్ చేశారు.

వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలకు ఆర్థిక సహాయం

తగినంత యివ్వటంలేదని రాజ్యసభలో పలువురు విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 15

వెనుకబడిన ప్రాంతంలో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ ఆర్థిక సంస్థలు తగినంత ఆర్థిక సహాయం చేయటంలేదని యీరోజు రాజ్యసభలో అనేకమంది సభ్యులు నేడు ఫిర్యాదుచేశారు

ఉత్తరప్రదేశ్, యింకా యితర వెనుకబడిన రాష్ట్రాలకన్న మహారాష్ట్రకు ఎక్కువ సహాయం లభించిందని కొంతమంది సభ్యులన్నారు.

ఈ సమస్యను లేవనెత్తిన శ్రీ ఆర్. పి. సిన్హాకు ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చావన్ సమాధానమిస్తూ గత మూడు సంవత్సరాలలో పారిశ్రామిక, ఆర్థిక కార్పొరేషన్, పారిశ్రామికాభివృద్ధి బ్యాంకులు అందజేసిన రుణాల వివరాలను తెలియజేశారు.

1970-71 లో రు. 7 96 కోట్లు కేటాయించగా రు. 14 కోట్లు [illegible] జరిగిందని శ్రీ చావన్ అన్నారు

వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు రుణాలు పొందిన వారికి మరికొన్ని రాయితీలు కూడా యివ్వటం జరిగింది. వడ్డీ తగ్గింపు రుణాల చెల్లింపుకాల పరిమితి పొడిగింపు తదితర సౌకర్యాలను యిస్తున్నారు.

మామగారి బండి

న్యూఢిల్లీ, జూన్ 15

టికెట్ లేకుండా ప్రయాణించటం దేశంలో ఒక మామూలు అంశంలా తయారయిందని చెబుతూ రైల్వేమంత్రి నేటి లోక్‌సభలో ఒక సంఘటనను వెల్లడించారు.

బిహారులో నిన్న ఒక పెండ్లిబృందం యావత్తూ రైలులో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్నది అయితే అధికారులు యీ బృందాన్ని అరెస్టుచేసి జైలులో వుంచారు. వచ్చిన చిక్కు ఏమిటంటే యీ బృందంలో నూతన వధూవరులు గూడ వున్నారు.

పెండ్లి బృందంలో 75 మంది వున్నారు. రు. 25 వేల జరిమానా అన్నా చెల్లించాలని, శిక్ష అయినా పొందాలని అధికారులు కోరారు.

స్పీకర్ ధిల్లాన్: పెండ్లికుమార్తెను, పెండ్లికుమారుడిని ఒకచోట వుంచారా? వారికి కొన్ని సదుపాయాలు కల్గించి వుండవలసింది.

సభ్యుల నవ్వుల మధ్య శ్రీ హనుమంతయ్య తన ప్రసంగాన్ని మామూలు రీతిలో కొనసాగిస్తూ టికెట్ లేకుండా ప్రయాణించటాన్ని దొంగ టికెట్ల అమ్మకాన్ని నిరోధించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు.

ప్లెబిసైట్ ఫ్రంట్ నిషేధం ట్రిబ్యునల్ ధృవీకరణ

న్యూఢిల్లీ, జూన్ 15

కాశ్మీరులోని ప్లెబిసైట్ ఫ్రంట్‌ను నిషేధించటం చట్టబద్ధమేనని చట్ట వ్యతిరేక కార్యకలాపాల ట్రిబ్యునల్ నేడుతీర్పుఇచ్చింది.

జమ్మూ కాశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సయ్యద్ ముర్తజాఫజల్‌అలీ అధ్యక్షతన ఏర్పడిన చట్ట వ్యతిరేక కార్యకలాపాల ట్రిబ్యునల్ ప్లెబిసైట్‌ను నిషేధించటాన్ని పరిశీలించింది.

ప్లెబిసైట్ ఫ్రంట్‌పై చేయబడిన కొన్ని తీవ్రమైన ఆరోపణలు రుజువు కాలేదని ట్రిబ్యునల్ భావించింది.

శాంతి భద్రతలకు, మత సామరస్యతకు పెక్కు సందర్భాలలో ఫ్రంట్ కృషిచేసిందని ట్రిబ్యునల్ పేర్కొన్నది.

ప్రత్యేక పరిస్థితులలో తామీ అభిప్రాయానికి వచ్చామని న్యాయమూర్తి పేర్కొన్నారు. కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని అంగీకరించి, ఫ్రంట్ నాయకులు తమ వైఖరిని మార్చుకుని, దేశ రాజకీయ ప్రవాహంలో కలసిపోయేందుకు సిద్ధమైతే, ఫ్రంట్‌పై నిషేధాన్ని తొలగించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించవచ్చునని తెలిపింది.

ప్రధాని ఉద్ఘాటన

(1 వ పేజీ తరువాయి)

సభ్యులు శ్రీ కల్యాణ్‌రాయ్ డిమాండ్ చేశారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించడం పాక్‌పై యుద్ధాన్ని ప్రకటించినట్లుకాదని, వారికి కావలసిందల్లా నైతిక సహాయమూ, ఆయుధాలేనని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మహితోష్ పురకాయస్థ అన్నారు.

శరణార్థులకు యుద్ధ శిక్షణ ఇచ్చి తిరిగి వారిని బంగ్లాదేశ్‌కు పంపాలని ఎస్.ఎస్.పి. సభ్యులు శ్రీ మండల్ వాదించారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని వెంటనే గుర్తించాలని, ఆ ప్రభుత్వానికి అవసరమైన అన్నిరకాల సహాయాలను అందచేయాలని బంగ్లా కాంగ్రెసు సభ్యులు శ్రీ ప్రతాప్ ముఖర్జీ డిమాండ్ చేశారు

శరణార్థుల సమస్య మూలంగా, సరిహద్దు రాష్ట్రాల పరిపాలనా యంత్రాంగం పతనావస్థకు చేరుకుంటున్నదని. బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని కనుగొనేందుకు భారత ప్రభుత్వమే సాహసోపేత చర్యలు తీసుకోవాలని, అలా జరగకపోతే శరణార్థులు తిరిగి వెళ్ళడం జరగదని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెస్ సభ్యుని సూచన

బంగ్లాదేశ్ సమస్య ఎడల భారత ప్రభుత్వ విధానం ఇంతవరకూ సముచితంగానే ఉన్నదని. అయితే రెండు ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించవలసిన తరుణం ఇప్పుడు ఆసన్నమైందని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బి. పి. దాస్ సూచించారు.

లక్షమంది యువక శరణార్థులకు శిక్షణ ఇచ్చి విమోచన పోరాటంలోకి వారిని పంపనైనా పంపాలి. లేదా ఫలానా తేదీలోగా శరణార్థులను పిలిపించు కొమ్మని పాక్ ప్రభుత్వానికి అల్టిమేటమ్ అయినా ఇవ్వాలి; అల్టిమేటమ్ ఇచ్చి మన సైనికుల సాయంతో శరణార్థులను తిరిగి వారి దేశానికి పంపాలి అని ఆయన సూచించారు.

యుద్ధం చేయకుండానే పాకిస్తాన్ భారత దేశంపై తలకుమించిన భారాన్ని మోపింది అని సిండికేట్ నాయకులు శ్రీ గురుపాదస్వామి అన్నారు.

బంగ్లాదేశ్ నరకసదృశంగా మారిపోతున్నా కూడా ప్రపంచ దేశాలు బొత్తిగా పట్టించుకోవడం లేదు—భారత దేశం కూడా అలాగే ప్రవర్తించాలా అని ఆయన ప్రశ్నించారు.

బంగ్లాదేశ్ విషయమై నిరంకుశ అధికారులు ఇస్తున్న సలహాలను మాత్రమే ప్రభుత్వం ఆచరిస్తున్నదని, తత్ఫలితంగా మన ఆర్థికవ్యవస్థ, స్వాతంత్ర్యం, భద్రత అన్నీ సంక్షోభంలో పడ్డాయని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కృష్ణకాంత్ హెచ్చరించారు

బంగ్లాదేశ్ సమస్యపై జరిగిన చర్చలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సంగ్మా, మార్క్సిస్టు సభ్యుడు శ్రీ గంగూలీ, డి. యం. కె సభ్యుడు విల్లాలన్, కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బహరుల్ ఇస్లాం ప్రభృతులు కూడా పాల్గొన్నారు.

గోల్కొండదగ్గర పురావస్తువుల అన్వేషణ

హైదరాబాద్, జూన్ 15

గోల్కొండవద్దనున్న కుతుబ్ షాహీ గార్డెన్స్‌కు ఉత్తర ప్రాంతంలో ఒకచోట ఇటీవల కొన్ని పురావశేషాలు లభించాయి.

అక్కడ త్రవ్వకాలు జరుపుతున్న సందర్భంగా కొన్ని అవశేషాలు బయల్పడ్డాయి.

బయల్పడిన వాటిలో పెంకులతో నిర్మించిన మసీదు సింహాసనమున్న రాజమహల్, ఉన్నాయి. ఇవన్నీకూడా గోల్కొండ నిర్మాణానికి పూర్వం నాటివే అని పరిశోధకులు భావిస్తున్నారు.

వర్షాకాలం ముగిసిన పిదప మరికొన్ని చోట్ల అన్వేషణ కార్యక్రమాలు సాగిస్తామని పురావస్తు పరిశోధనశాఖ డైరెక్టర్ శ్రీ అబ్దుల్ వహీద్‌ఖాన్ విలేకరులతో అన్నారు.

ఈ అవశేషాలు బయల్పడిన తర్వాత, గోల్కొండకు వచ్చే యాత్రికుల సంఖ్య బాగా పెరిగిందనికూడా ఆయన చెప్పారు.

ప్రభుత్వ ఉద్యోగులపై మద్యపాన నిషేధం అసాధ్యం

న్యూఢిల్లీ, జూన్ 15

ప్రభుత్వ ఉద్యోగులు మద్యపానం సేవించడంపై పూర్తిగా నిషేధం విధించడం ఆచరణ సాధ్యంకాని చర్య అని న్యాయ మంత్రిత్వశాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారని ఈరోజు రాజ్యసభలో విద్యాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ రామస్వామి తెల్పారు.

తాడేపల్లిగూడెం తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ

తాడేపల్లిగూడెం, జూన్ 15

పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభలు ఈ నెల 7వ తేదీ ఇద్దట్ల జరిగినవి. సభకు వివిధ గ్రామాలనుంచి 75 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

సభను జిల్లా సమితి సహాయ కార్యదర్శి శ్రీ సుబ్బరాజు నిర్వహించినారు. సభా ప్రారంభంలో తాలూకా సమితి సహాయ కార్యదర్శి శ్రీమద్ది శేషయ్య పతాకావిష్కరణ గావించారు.

సభకు అధ్యక్షవర్గంగా శ్రీ కాళ్ళ చంద్రరావు, శ్రీ జె. రామారావు శ్రీ లాజర్లు వ్యవహరించారు. మొదట్లోనే సంతాప తీర్మానాలు ఆమోదించబడ్డాయి. తదనంతరం ఇందుకూరి సుబ్బరాజు (సీనియర్) రాజకీయ రిపోర్టు ఇచ్చారు. శ్రీ సుబ్బరాజు కార్యదర్శి రిపోర్టు ప్రతిపాదించారు.

మరుసటి రోజు అంటే 8వ తేదీ ఉదయం కార్యదర్శి రిపోర్టుపై చర్చ జరిగింది. చర్చలో శ్రీ లక్ష్మణరావు శ్రీ శేషయ్య, శ్రీ కాళ్ళ చంద్రరావు శ్రీ బ్రహ్మన్న శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం తాలూకా సమితి కార్యవర్గం 15 మందితో వుండాలని అందులో విద్యార్థి మహిళా సంఘం ప్రతినిధులను తీసుకోవాలని నిర్ణయించుకున్నారు.

శ్రీ ఇందుకూరి సుబ్బరాజు (జూనియర్) కార్యదర్శిగానూ, శ్రీ మద్ది శేషయ్య సహాయ కార్యదర్శిగానూ కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు వెంకటాపతిరాజు జి. రామారావు, మద్దుల లక్ష్మణరావు, రామారావు, శ్రీపతి, ధనలక్ష్మి, పెద్దిరాజు, యస్. సుబ్బరాజు, ప్రకాశరావు, సన్యాసిరావు, భీమయ్య, లాజర్లు ఎన్నికైనారు.

ఆగస్టులో జరుగబోవు జిల్లా మహాసభకు 15 గురు ప్రతినిధులను 7 గురితో కూడిన ప్రత్యామ్నాయ ప్రతినిధివర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తాడేపల్లిగూడెం పట్టణ సమితి కార్యవర్గంగా శ్రీ కాళ్ళ చంద్రరావు (కార్యదర్శి), శ్రీపతి, షరీఫ్, రామారావు, శివరామరాజు, భీమయ్య, గోపాలరావు, సన్యాసిరావు, సత్యనారాయణ సభ్యులుగా ఎన్నికైనారు.

మహాసభ అనంతరం శ్రీ కాళ్ళ చంద్రరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావు, శ్రీ ఇందుకూరి సుబ్బరాజు ప్రసంగించారు.

తమిళనాడులో పాఠ్యపుస్తకాలు

మద్రాసు, జూన్ 14

1971-72 సంవత్సరానికి, పాఠశాలలో ఉపయోగించటానికిగాను జాతీయం చేయబడిన, 40 రకాల పుస్తకాలను, దాదాపు 1.08 కోట్ల కాపీలను తమిళనాడు పాఠ్య పుస్తకాల సంఘం విడుదల చేసింది.

ఈ సమాచారాన్ని పత్రికల వారికి అందజేస్తూ, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ కె. దిరవియం విడుదల చేసిన 40 రకాల పుస్తకాలలో 35 రకాల పుస్తకాలు గత సంవత్సరంలోనే విడుదల అయ్యాయని వాటిని యీ సంవత్సరం పునర్ముద్రించామని. ఈ సంవత్సరం ముద్రించబడిన మిగతా 5 రకాల పుస్తకాలు సైన్సు, చరిత్ర, భూగోళశాస్త్రం, లెక్కలు (రెండు రకాలు)కు సంబంధించినవని. వాటిని 11 వ తరగతి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలుగా నిర్ణయించారనీ చెప్పారు.

పాఠశాలలు తెరచే తేదీ నాటికి మూడు, నాలుగు వారాల ముందు అంటే మే మాసాంతానికి ఈ పుస్తకాలు విడుదల అయ్యాయి.

కమ్యూనిస్టుపార్టీకి పెళ్లికానుక

నెల్లూరు, జూన్ 15

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా ఇస్కపల్లి గ్రామంలో డాక్టర్ అంజయ్య తన సమార్తె కుమారి విజయలక్ష్మిని శ్రీ రత్తయ్యకు యిచ్చి ఈ నెల 10 వ తేదీ నెల్లూరులో వివాహం జరిపించారు. ఈ సందర్భంలో డాక్టర్ అంజయ్య తాలూకా కమ్యూనిస్టుపార్టీకి రు. 116 కానుకగా యిచ్చారు.

పశ్చిమ బెంగాల్లో శరణార్థుల సమస్య

(4వ పేజీ తరువాయి)

దుకైతే మన యింటికి వచ్చారో వారికి భద్రత యివ్వగలుగుతున్నామా?

శరణార్థులు గౌరవప్రదంగా తమ ఇళ్ళకు తిరిగి వెళతారని మనం హామీయిచ్చివున్నాం. వారు తిరిగి వెళ్ళడానికి కావలసిన అనుకూల పరిస్థితులు సృష్టించడానికి చేయవలసిందంతా మనం చేస్తున్నామా?

ఇందులో ఎటువంటి పొరపాటు జరగరాదు. యాహ్యాఖాన్ బందిపోటులు బంగ్లాదేశ్ నుండి ఉపసంహరించుకునేట్లు చేసినప్పుడు మాత్రమే శరణార్థులు గౌరవప్రదంగా తిరిగి వెళతారు. అందువల్ల స్వాతంత్ర్య పోరాటం కొనసాగాలి; తీవ్రతరం చేయాలి. ఈ పోరాటంలో శక్తివంతులైన సైనికులుగా శరణార్థులను మనం చూస్తున్నామా? వారి నైతిక దారుఢ్యాన్ని కాపాడేందుకు సహాయం చేస్తున్నామా?

ఈ విషయంలో ఏమీ చేయలేదు. శరణార్థులలో రాజకీయ ప్రచారానికి బంగ్లాదేశ్ నాయకులు కొందరు తలపెడితే ఆ ప్రతిపాదనను మన ప్రభుత్వం తిరస్కరించింది.

భారత ప్రభుత్వం ఏదో కొంత అధరనాత్మక కృషిచేయడానికి ఇప్పటికీ సమయం మించిపోలేదు

శరణార్థులను ఎక్కువ భాగాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించడం ద్వారా పశ్చిమ బెంగాల్ తదితర సరిహద్దు రాష్ట్రాల భారాన్ని తగ్గించడం భారత ప్రభుత్వం ముందుగా చేయవలసిన పని. ఇతర రాష్ట్రాల్లో అనువైన స్థలాలు కనుగొనడానికి ఇంత దీర్ఘ కాలం ఎందుకు పడుతుందో ఆశ్చర్యకరం.

రెండు - శిబిరాల నిర్మాణానికి అవసరమైన టార్పాలిన్లు, ఇతర సామాగ్రి, మందులు భారతదేశమంతటా వసూలుచేసి సరిహద్దు రాష్ట్రాలకు పంపాలి.

మూడు: శిబిరాల నిర్వహణ బాధ్యతలో కేంద్రం పాలుపంచుకోవాలి. మొత్తం బాధ్యతనంతనూ భరించగల సమర్థత సరిహద్దు రాష్ట్రాలకు లేదని రుజువైంది.

నాలుగు: శరణార్థుల నైతిక దారుఢ్యాన్ని పునరుద్ధరించడానికి, కాపాడటానికి తక్షణం వారిలో రాజకీయ ప్రచారం ప్రారంభించాలి ప్రస్తుతం భారతదేశంలో శరణార్థులుగా వున్న బంగ్లాదేశ్ మేధావులు, రాజకీయ కార్యకర్తలకు ఈ బాధ్యత అప్పగించాలి.

ఐదు: మరింత అంతర్జాతీయ సహాయానికి భారత ప్రభుత్వం నిరంతరం ఒత్తిడి చేయాలి. ఈ సహాయంలో ఒక్క పైసా కూడా పాకిస్తాన్ ప్రభుత్వంచేతుల్లో పడరాదు. అదే జరిగితే తూర్పు బెంగాల్ తుఫాను బాధితులకు అందజేసిన అంతర్జాతీయ సహాయాన్ని ఉపయోగించుకున్నట్లే దీన్ని కూడా బంగ్లాదేశ్ ప్రజలకు వ్యతిరేకంగా వినియోగిస్తారు.

(న్యూఏజ్, జూన్ 13)

రాగితీగెలు చోరీకి కోర్టుచే శిక్ష

రాజమండ్రి, జూన్ 15

రాజమండ్రికి సుమారు 20 మైళ్ళ దూరంలోవున్న బలభద్రపురం గ్రామానికి చెందిన శ్రీ మందా సత్యనారాయణరెడ్డి, శ్రీ దేవగుప్తి సత్తిరాజు అనేవారలు రాగి తీగలు దొంగిలించారనే నేరానికి విచారణ చేసి రామచంద్రపురం ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేటు శ్రీ వి. ఎస్. రామమోహనరావు చెరొక ఆరు నెలలు శిక్ష విధిస్తూ ఈనెల 9వ తేదీని తీర్పు ఇచ్చారు.

ఈ కేసును రాజమండ్రి తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. కె. జె. రాజు నిర్వహించారు.

రేడియో

గురువారం జూన్ 17

శక 1893 ★ జ్యేష్ఠ 27

విజయవాడ

357.1 మీ. [840 కిలోసై.]

ఉదయం: 6.00 వందేమాతరం. [illegible]దయం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని: రామదాస్ కీర్తనలు, బెంగాలీ భక్తిగేయాలు; 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పొలంపనులు: 7.00 తె. వా: 7.10 సంగీతశిక్షణ (సీనియర్లకు): 7.30 హై. రిలే: 7.45 సుగమ్ సంగీత్: 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 షేక్ నాజర్ సాహెబ్ నాదస్వరం: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 చిత్ర తరంగిణి: 12.00 ఎం. రామలక్ష్మి రంగనాథం-గాత్రం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 షేక్ నాజర్ సాహెబ్-నాదస్వరం: 1.30 అం. వా: 1.40 పసిడిపంటలు: 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన: 2.01 ఎం. రామలక్ష్మి రంగనాథం, 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 హై. రిలే: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 గ్రామలక్ష్మి: 6.25 వ్యవసాయదారులకు: 6.30 [illegible]: 6.45 చిత్ర తరంగిణి: 7.00 తె. వా: 7.15 [illegible] 7.45 యువభారతి: 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 లలిత సంగీతం: 9.30 రసమంజరి సాహిత్య కార్యక్రమం: 10.00 అమీర్ ఖాన్: 10.30 అం. వా: 10.35 జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. [740 కిలో సై.]

ఉదయం: 6.00 వందేమాతరం: 6.10 భక్తిరంజని: 6.40 వాద్య గోష్ఠి 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ: 7.30 సంస్కృతపాఠం, 7.45 లలిత సంగీతం: 8.00 హిం. వా: 8.15 అం. వా, 8.30 విజయవాడ రిలే: 9.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12.05 చిత్రవీణ: 12.20 హిందీ పాఠం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 హెచ్. ఎస్. గురురాజాచార్ గాత్రం 1.30 అం. వా: 1.40 చిత్రవీణ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 ఎల్. రాయన్న క్లారినెట్: 5.55 ప్రసార విశేషాలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ఉ. వా. (హైదరాబాద్, కడపలు మాత్రమే): 6.25 వ్యవసాయదారులకు గ్రామలక్ష్మి: 7.00 తె. వా 7.15 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం: 7.30 వాద్య సంగీతం: 8.00 [illegible] (ప్రసంగం): 8.15 రేడియో న్యూస్ రీల్: 8.30 మీరు కోరిన పాటలు: 8.45 హిం. వా. 9.00 అం. వా: 9.15 రాష్ట్రాభివృద్ధి కార్యక్రమం: 9.30 రసమంజరి: సాహిత్య కార్యక్రమం: 10.00 హెచ్. ఎస్. గురురాజాచార్: 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ (900 కి. సై)
సా॥ 5.30 నుండి రాత్రి 10.35 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5.30 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

422.6 మీ॥ [930 కిలో సై.]
ఉ॥ 6.00 నుండి 9.00 వరకు
మ॥ 12.00 నుండి 2.00 వరకు

హైదరాబాద్ - (బి)

217.4 మీ. [1380 కిలో సై]

ఉదయం: 6.00 వందేమాతరం: 6.10 భక్తిసంగీత్: 6.35 హిం. వా: 6.40 అం. వా: 6.45 వి. ఆర్. అత్రాలే: 7.15 [illegible] కార్యక్రమం: 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 ఎస్. రాయన్న - క్లారినెట్: 2.10 ఉ. వా: 2.20 యస్. రాయన్న-క్లారినెట్: 2.50 సుగమ్ సంగీత్: 3.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 [illegible] కార్యక్రమం 8.15 ఎ. కె. ప్రవస్ - సమొలిన్: 8.45 హిం. వా: 9.00 ఫిల్మిగానే: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూ కార్యక్రమం: 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. [1420 కిలోసై.]

ఉదయం: 6.50 వందేమాతరం, మంగళధ్వని: 7.00 తె. వా: 7.15 సంగీతమంజరి: 7.30 టి. కె. రామకృష్ణన్ - వేణువు: 8.00 హిం. వా: 8.15 అం. వా, 8.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం, 1.30 అం. వా: 1.40 వాద్య గోష్ఠి 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 అం. వా: 6.05 మద్రాసు - ఎ.వరి, 6.30 మహిళా మండలి స్త్రీల కార్యక్రమం: 7.00 తె. వా. 7.15 ఇలయభారతము: 8.15 రేడియో న్యూస్‌రీల్: 8.25 అంజలి: 8.35 ఈరోజు పార్లమెంటులో: 8.45 హిం. వా: 9.00 అం వా: 9.15 స్పాట్‌లైట్: 9.30 పాశ్చాత్య సంగీతం: (యువకులకు): 10.00 పాశ్చాత్య సంగీతం: 11.00 వాతావరణ సూచన, జనగణమన - ప్రసారసమాప్తి.

ఆంధ్రప్రదేశ్ నుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యులకు ఢిల్లీ ఆంధ్ర సంఘం చేసిన సన్మానసభలో ప్రసంగిస్తున్న భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు

న్యూఢిల్లీ లేఖ

పేద వర్గాలపై మరింత భారం మోపే కేంద్ర బడ్జెట్

గంపె డాకతో వున్న భారత ప్రజలకు శ్రీ చావన్ బడ్జెట్ నెత్తిమీద మరింత భారం వదేసింది. చెప్పే మాటలకు, చేసే చేతలకు పొందిక వుంటే ఈ 23 ఏండ్ల కాలంలో భారతదేశం ఎంతో ముందుకు పోయేవుండేది. అందాకా ఎందుకు, మొన్న మధ్యంతర ఎన్నికలలో ప్రజా సమూహం కదిలి 'సోషలిజం' తెస్తామన్న ఇందిరాగాంధీ కాంగ్రెసు పార్టీవారి 'గరీబీ హటావో' (బీదరికం పారదోలాలి) అనే నినాదాన్ని నమ్మి ఆ పార్టీకి అత్యధిక మెజారిటీ సంపాదించి పెట్టారు. ఈ వివాదానికి వ్యతిరేకంగా రాజుల మహారాజుల పెట్టుబడిదారుల ప్రయోజనాల కొరకు పాటుబడిన సిండికేటు కాంగ్రెసు, జనసంఘం, స్వతంత్ర పార్టీల కూటమికి నడుం విరిగేటట్లు చేశారు. అయితేనేం ఈ ఎన్నికల నుండి గుణపాఠాలు నేర్చుకున్నట్లు లేదు. ఏ ప్రజలయితే తనకు అత్యధిక మెజారిటీ యిచ్చి పార్లమెంటుకు పంపారో అదే ప్రజల వాగ్దానాలను ఆచరణలో పెట్టకపోతే మరల నడుం విరగ్గొడతారనే కొంచెం యింగిత జ్ఞానం గనుక వుంటే శ్రీ చావన్ బడ్జెట్ యిట్లా వుండేది కాదు.

దేశంలో చెలామణి అవుతున్న సుమారు నాలుగు వేల కోట్ల రూపాయల "బ్లాక్‌మనీ" (నల్లడబ్బు) ప్రభావం తొలగించేందుకు యిసుమంతైన చర్య తీసుకోలేదు. పోతే పెద్ద పెద్ద పెట్టుబడిదారుల బాకీ వున్న మరో నాలుగు వేల కోట్ల రూపాయల ఆదాయపు పన్నును రాబట్టుకొనేటట్లు ఎలాంటి సూచనా చేయలేదు. పైపెచ్చు మంత్రుల జీతాలుగాని, ఆడంబరపు ఖర్చులుగాని అయ్యే మొత్తంగాని తగ్గించుకుని వుంటే ప్రజలకు ప్రభుత్వంమీద నమ్మకం వుండేది. అది చేయకపోగా ప్రజలు రోజూ వాడుకొనే "బ్రెడ్" మీద పన్ను వేశారు. ఇంకా అనేక యితర అవసరాల మీద పన్నులువేసి 'గిన్నిస్' పద్ధతి అవలంబించారు. అంతవరకూ ఉంటే పరవాలేదు. అసలు దేశ ఆర్థిక విధానాన్నంతా గుప్పెట్లో పెట్టుకొన్న బడాభాయీలకు ఎలాంటి కష్టంగానీ, నష్టంగానీ కలిగించకుండా వారికి గిలిగింతలు పెట్టేటట్లు తయారు చేశారు. ఈ సంవత్సరపుబడ్జెటు, అందుకనే పార్లమెంటులో కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా ఈ బడ్జెట్ విధానాలను దుయ్యబట్టారు. ఇది 'గరీబీ హటావో' బడ్జెటుకాదు 'గరీబీ బఢావో' బడ్జెట్ అన్నారు, (పేదరికం పారద్రోలటంలేదు. పేదరికం పెంపుచేయాలి).

పార్లమెంటులో ఒకప్రక్క బడ్జెటుమీద ప్రతిపక్ష సభ్యులు హోరాహోరీగా పోరాడుతూంటే. రెండోప్రక్క బజారుల్లో వస్తువుల ధరలు యిప్పటికే పెరిగిపోయాయి.

భారతదేశంలో అనేక ప్రాంతాలలో ఈ బడ్జెట్‌కు నిరసనగా ప్రదర్శనలు జరిగాయి ఢిల్లీలో కూడ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఒక పెద్దప్రదర్శన ప్రధాన మంత్రి యింటిముందు జరుపబడింది. కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు విజయపాల్‌సింగ్, యస్. యమ్. బెనర్జీ, సర్జూపాండే, ఇషాక్ సాంభాలీలలానే ఢిల్లీ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ యమ్. ఫరూకీలు ఈ ప్రదర్శనకు సారథ్యం వహించారు ప్రధానమంత్రి యింటిముందు ఏర్పాటయిన పెద్ద బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఎన్నికల ముందు ఇందిరాగాంధీ ప్రజలకు చేసిన వాగ్దానాలను మరచిపోవద్దని గుర్తు చేశారు దీపాలు వెలిగించుకునేందుకు నూనె, కట్టుకునే ముతక బట్టలు కూడా పన్నులు వేసి బీద ప్రజానీకాన్ని దోచుకునే యీ బడ్జెటు 'సోషలిస్టు బడ్జెటు ఎలా అవుతుంది?' అని ప్రశ్నించారు. ఈ విధానం ప్రజలు కొనసాగనీయరాదు. సంఘటితపడి ఎదుర్కోవాలని ఉద్బోధించారు.

ఈ విధంగానే పట్టణంలో అనేక ప్రాంతాలలో వీధి సమావేశాలు, బహిరంగసభలు ఏర్పాటుచేసి ప్రజలకు 'ఈ బడ్జెటువలన ఒరిగేది ఏదీలేదని, సోషలిస్టు విధానాలను అవలంబించేటట్లు చేయాలంటే శ్రామికవర్గం, పేదప్రజలు, మధ్య తరగతివారు ఐకమత్యంగా పోరాటం జరుపవలసిందేనని కమ్యూనిస్టు నాయకులు వివరించారు.

'అపూచంద్'

ప్రధాన మంత్రికి సమర్పించిన మెమోరాండంలో రాజ్యాంగ చట్టాన్ని వెంటనే సవరించాలనీ, విదేశీ బ్యాంకులను, నూనె వ్యాపార సంస్థలను, అలాగే దేశంలో జరిగే జూట్, ప్రత్తి వ్యాపారాలను, టీ, కాఫీతోటలను జాతీయంచేయాలని కోరారు. భూమిలేని వారికి భూమి పంచాలనీ అందుకు భూసంస్కరణలు త్వరితంగాఅమలుపరచాలనీ, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలనీ, జీవన భృతికి అనుగుణంగా వేతనాలు నిర్ణయించాలనీ, కోరారు. ప్రజల ప్రణాళిక, ప్రజల బడ్జెటు తయారు చేసినపుడే యిది సాధ్యపడుతుందని వివరించారు.

'ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం' ఉపసంహరించాలనీ, 'బంగ్లాదేశ్‌ను' వెంటనే గుర్తించాలనీ, వలస స్వామ్యవాద వ్యతిరేక విధానాన్నే భారతదేశం అనుసరించాలనీ ఈ మెమొరాండంలో స్పష్టీకరించారు.

ఇది యిలావుండగా, బంగ్లాదేశ్‌ను గుర్తించాలని ప్రతిపక్ష సభ్యులు ఒక్కుమ్మడిగా 'అడ్జర్న్‌మెంటు' మోషను తేవాలని కృషి చేశారు. కాని స్పీకరు వల్లకావని అడ్డుపడగా అమెరికావారి కనుసన్నలలోమెలిగే స్వతంత్ర పార్టీవారు, అలాగే ముస్లింలీగువారు కుర్చీలంటిపెట్టుకుని కూర్చోగా - కమ్యూనిస్టు పార్టీ, తదితర వామపక్ష పార్టీల సభ్యులు నిరసనగా బయటకు నిష్క్రమించారు.

ఢిల్లీ బెంగాలీక్లబ్ వారిచే అఖిలభారత నాటక పోటీలు

గత సంవత్సరంలోవలెనే ఈసంవత్సరం కూడా ఢిల్లీ, బెంగాలీక్లబ్‌వారు అన్ని భాషలలోను అఖిలభారత నాటక పోటీలు ఏర్పాటు చేశారు. దాదాపు 11 నాటకసంస్థలు, 9 భాషలలో ఈ పోటీలలో నాటకాలను ప్రదర్శించారు ఈ పోటీలో ఢిల్లీలోని దక్షిణ భారత నటీనట సమాఖ్యవారు 'గుడిగంటలు' అనే నాటకాన్ని (శ్రీ చిర్ర [illegible] రాసినది) ప్రదర్శించారు ఈ నాటకానికి ఈ పోటీలలో ఎలాంటి బహుమానం లేదు అయినా కుమారి జయలక్ష్మి, శ్రీ నర్సింహం, శ్రీ గౌర్నేడి లక్ష్మన్న చక్కగా నటించారు. ఈ నాటకానికి శ్రీ కె. వి. ఆర్. మూర్తి దర్శకత్వం వహించారు.

'అభిజాత్రి' అనే అస్సామీ నాటకానికి 'ఉత్తమ ప్రదర్శన', దర్శకుడు అజిజ్ మజీద్‌కు 'ఉత్తమ దర్శకుడు', అందులో నటించిన బాల నటుడు 'మాస్టర్ ప్రణబ్ దత్'కు 'ఉత్తమ బాల నటుడు' బహుమతులు లభించాయి. ఈ నాటకాన్ని నిరద్ హుస్సేన్ రచించారు. బీద మత్స్య పారిశ్రామికులను మధ్య దళారీలు ఎలా దోచుకుంటారో, ఆ దోపిడి నుండి బీద ప్రజానీకం విముక్తులయ్యేందుకు జరిపే పోరాటం, అందుకుగాను చేసే త్యాగాలను ఈ నాటకం కళ్ళ ముందు పెడుతుంది. గత సంవత్సరం పోటీలలో యిదేమాదిరి యితివృత్తం గల 'లాల్‌మాటీ'. 'ఎర్రమట్టి' అనే బెంగాలీ నాటకానికి కూడా 'ఉత్తమ ప్రదర్శన', 'ఉత్తమనటి' బహుమతులు లభించాయి. ఈ నాటకంలో మట్టి త్రవ్వి రోడ్లు, కట్టలు పోసే కూలీలను కంట్రాక్టర్లు ఏ విధంగా దోపిడీ చేస్తారో, ఆ కంట్రాక్టర్ల నుండి బంధ విముక్తులు కావడానికి ఈ శ్రామికులు జరిపిన పోరాటం ఇతివృత్తంగల దీ నాటకం. శ్రామిక ప్రజల కష్టసుఖాలను తెలియజెప్పే యిలాంటి నాటకాలు బెంగాలీ, అస్సాం భాషలలోను, ఒకటిరెండు మళయాళ భాషలలోనూ ఉన్నాయి కాని-మన తెలుగు భాషలో యింత స్పష్టంగా శ్రామిక శక్తుల భావాలను తటీ వారి ఆశలను, ఆశయాలను పూర్తిగా ప్రతిబింబించే నాటకం వుందా? 'మా భూమి' నాటకం తర్వాత యిలాంటి నాటకం తెలుగు నాటక రంగంలో కానరాదు.

తెలుగు పార్లమెంటు సభ్యులకు ఢిల్లీ ఆంధ్ర సంఘం వారి సన్మానం

మే 30 వ తేదీన క్రొత్త ఢిల్లీ లోని మవలంకర్ హాలు ఆవరణలో ఆంధ్ర ప్రదేశ్ నుండి, అలాగే యితర రాష్ట్రాల నుండి ఎన్నుకోబడిన తెలుగు పార్లమెంటు సభ్యులకు ఢిల్లీ ఆంధ్ర సంఘంవారు సన్మాన సభ ఏర్పాటు చేశారు, ఈసభకు శ్రీ అక్బర్‌అలీఖాన్ అధ్యక్షత వహించారు. పార్లమెంటుసభ్యులకు ఆంధ్ర సంఘ అధ్యక్షులు శ్రీ పి. ప్రభాకరరావు స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ యస్. వి. యస్. మూర్తి ఒక్కొక్క పార్లమెంటు సభ్యుని పరిచయంచేస్తూ, వారిని పుష్పమాలాలంకృతులను చేశారు ఈ సన్మాన సందర్భంలో పలువురు పార్లమెంటు మాట్లాడుతూ ఆంధ్రసంఘానికి కృతజ్ఞత తెలిపారు. నాటి వక్తలలో ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు వున్నారు.

"మన ఆంధ్రులు వాక్చాతుర్యం తెలియనివారు కారు. కాని [illegible]. అందుకనే అఖిలభారత్‌లో దాదాపు రాజకీయ పార్టీల నాయకులంతా తెలుగువారే; భారత రిపబ్లిక్ అధ్యక్షులు తెలుగువారే; కాని మనలో మనం కొట్లాడుకుంటాం అందులోనూ పరిగా మనకులాభంఒనగూడుతుందనే సమయంలోనే పోట్లాడుకోవడం ప్రారంభిస్తాం. అందుకనే ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడివుంది. ఆంధ్రులు అల్లరి చేయరు కాబట్టే ఆంధ్ర దేశానికి న్యాయంగా ఒనగూడవలసిన సౌకర్యాలు కొన్ని రాకుండా పోతున్నాయి" అని అన్నారు డాక్టరు కె. యస్. రావుగారు.

"ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికై చేసే కృషిలో రాజకీయాలు అడ్డు రాకూడదు. ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు పోటాపోటీ పడినా ఆ తర్వాత ఆ అరమరికలు మరచిపోయి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అందరం కృషి చేయాలి, మనకు వనరులున్నాయి. కాని వెనకబడి వున్నాం. శారీరక శ్రమకు ప్రాధాన్యత యివ్వనందువలననే పంజాబులాంటి రాష్ట్రాలు చాలా ముందుకు పోతున్నాయి మన ఆంధ్రులలో యిది చాలా లోపిస్తున్నది. సైన్యంలో మనవాళ్ళు చాలా తక్కువ. అందుకనే మద్రాసు రెజిమెంటువుంది కాని 'ఆంధ్ర రెజిమెంటు' లేదు. మనకు బాగా అభివృద్ధిచెందిన మద్రాసు, బెంగుళూరు, కలకత్తా లాంటిమహా పట్నాలు లేవు. హైదరాబాదు ఆ స్థాయికి వెళ్తుందనే ఆశతో వున్నాం. కాని ఆటంకాలు వచ్చాయి పెద్ద రాష్ట్రంగా వుంటేనే మనకు ఎనలేని వనరులు వున్నాయి అనేకంగా పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. విరాళ విచ్ఛిన్నకారులకు తావుండదు. మనందరం కలిసి ఆంధ్ర రాష్ట్రాన్ని ఒక బంగారు రాష్ట్రంగా రూపొందిద్దాం" అని ఆనాడు సమావేశమైన తెలుగు ప్రజలను, పార్లమెంటు సభ్యులను ఉద్దేశించుకు భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు వుపన్యసించారు. తరువాత ప్రసిద్ధ భరతనాట్య నర్తకి కుమారి వి. అరుణారావు బృందం వారిచే భరతనాట్య ప్రదర్శన జరిగింది, కార్యదర్శి శ్రీ యస్. వి. యస్. మూర్తి వందన సమర్పణ చేశారు.

తొర్రేడులో ఘోరహత్య

రాజమండ్రి, జూన్ 15

రాజమండ్రికి 6 మైళ్ళ దూరంలోవున్న తొర్రేడు గ్రామంలో ఈనెల 9వ తేదీ ఉదయం 6 గంటలకు గోపాల నారాయణమూర్తి అనే వ్యక్తి రాజమండ్రికి వచ్చే బస్సు ఎక్కబోతుండగా అదే గ్రామానికి చెందిన శ్రీ మద్దా మునలయ్య, శ్రీ మునలయ్య ఇద్దరు సోదరులు, బావమరిది కలిసి కత్తులతో పొడిచిన ఫలితంగా శ్రీ నారాయణమూర్తి అక్కడే మరణించాడు

సుమారు రెండు సంవత్సరాల నాడు మునలయ్య తమ్ముడిని హత్యచేసిన కేసులో నారాయణమూర్తి జైలు శిక్ష అనుభవించి ఇటీవలనే విడుదలై వచ్చారు.

శ్రీనారాయణమూర్తిని హత్యచేసిన ముద్దాయిలు పరారీలో వున్నారు.

రాజమండ్రి డి. ఎస్. పి. శ్రీ పి.వి.వి. నారాయణరావు తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. కె జె. రాజుగారలు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విశాఖ జైల్లో ఖైదీల ప్రదర్శన

హైదరాబాద్, జూన్ 14

విశాఖ పట్టణం సెంట్రల్ జైలులోని 800మంది ఖైదీలు తమ ఇబ్బందులపై విచారణ జరిపించాల్సిందిగా డిమాండ్ చేస్తూ జైలు సూపరింటెండెంట్‌కు వ్యతిరేకంగా నిన్న నిరసన ప్రదర్శన జరిపారు.

ఈ విషయం నేడిక్కడ పోలీసు కార్యాలయానికి అందిన వార్తలద్వారా తెలిసింది. ఈ జైల్లో హెచ్చు మంది నక్సలైట్లనే ఆరోపణపై సంవత్సరాలతరబడి నిర్బంధితులైన గిరిజనులు, ఇతరులూను. వారిలో పెక్కుమంది నక్సలైట్ పార్టీతో తమకు సంబంధంలేదని ప్రకటిస్తూ కమ్యూనిస్టు పార్టీలో చేరినవిషయం పాఠకులకు విదితమే.

కరైకల్ సమీపాన ఒక హరిజన హాస్టల్‌కు శాశ్వతభవనాన్ని నిర్మించనున్నట్లు కరైకల్ అధికారి శ్రీ సి. డి. దయాళ్ చెప్పారు.


Panama
20
CIGARETTES
Specially blended for a cool and pleasant smoke from selected Virginia Tobacco leaves.

పసిడి రంగు వర్జీనియా పొగాకులు. ఎంతో తేలిక, మెరుపు గలవి! వాటి రుచి, సువాసన పెంపొందించేందుకు పనామాలో పొందికగా అవి దట్టింపబడినవి. దేశమంతటా విచక్షణావంతులైన పొగత్రాగు లక్షలాది ప్రజలు వీటితోనే ఆనందడోలలలో తేలిపోతున్నారు.

ఎంతో మంచిది ఆనందానికి
ఎంతో మంచిది ఇతరులకు
ఇచ్చేందుకు!

పనామా
ఒక
మంచి సిగరెట్టు

గోల్డెన్ టొబాకో కంపెనీ లి.,
బొంబాయి-56
భారత దేశమందు ఇట్టి
పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GOLDEN TOBACCO COMPANY LTD.

GT (P)-701-TEL

విశాలాంధ్ర

1971 జూన్ 16 బుధవారం

పంజాబ్ పరిణామాలు

పంజాబ్ శాసనసభను రద్దుచేస్తూ గవర్నర్ పావాతే తీసుకున్న నిర్ణయానికి విచారించవలసినదేమీ లేదు. నిజానికి పరిస్థితులలో అదే సరైన నిర్ణయం.

పంజాబ్ అకాలీ పార్టీనుండి 18 మంది సభ్యులు, గుర్నాంసింగ్ నాయకత్వాన వేరేపార్టీ ఏర్పాటు చేయటంతో బాదల్ మంత్రివర్గం మెజారిటీని కోల్పోయింది 104 మంది శాసన సభ్యులలో అధికారపార్టీకి 40మించిన తోడ్పాటు లేదు.

మైనారిటీ స్థితికి దిగజారిన బాదల్ సలహాపై గవర్నర్ శాసనసభను రద్దుచేయటం సాంప్రదాయానికి విరుద్ధం కాదా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. గుర్నాంసింగ్ అనుచరుల సాయంతో ప్రత్యామ్నాయ మంత్రివర్గం ఏర్పాటు చేయవచ్చుగదా అని ఉవ్విళ్ళూరుతున్న కాంగ్రెసు నాయకులకు ఆశాభంగం కలిగింది.

గుర్నాంసింగ్ పార్టీలో చేరిన 18 మందిలో 6 గురు మాజీ మంత్రులున్నారు. వీరందరిపైన అవినీతి ఆరోపణలున్నాయి. వీరందరూ తమ రాజీనామాలను ముఖ్యమంత్రి బాదల్‌కు సమర్పించి ఉన్నారు. వీరిపై విచారణ జరపాలనా వద్దా, వీరి రాజీనామాలను అంగీకరించటమా, మానటమా అనే సమస్యపై అకాలీ నాయకత్వంలో విభేదాలేర్పడ్డాయి విచారణ జరపటానికి ఒక వర్గం సిద్ధపడితే అలా వీలులేదని అకాలీపార్టీ నాయకుడు సంత్ ఫతేసింగ్ ఆంక్ష విధించాడు.

దాంతో విభేదాలు తీవ్రస్థాయి నందుకున్నాయి ఈ తగాదాలతో విసిగిపోయిన ఒక మంత్రి రియాస్తి, తన మంత్రి పదవికి రాజీనామా ఇచ్చాడు. ఆ వెన్వెంటనే 18 మంది సభ్యులు, అకాలీ పార్టీ నుండి చీలిపోయారు.

అవినీతికి ఆశ్రిత పక్షపాతానికి అకాలీపార్టీ ఆలవాలమై పోయింది. మత గురువుగా వుండవలసిన ఫతేసింగ్, రాజకీయాలలో ప్రవేశించటంతో మత కుల ప్రాతిపదికపై, పంజాబ్ రాజకీయాలు నడవడం ప్రారంభించాయి. గురుద్వారాలలోని అపార ధనసంపద, పలుకుబడి, అకాలీపార్టీ నాయకుల మధ్య నిరంతరం ఘర్షణలకు కారణమౌతున్నది.

ఫిరాయింపుదార్లతో కూడిన గుర్నాంసింగ్ పార్టీనిగాని, లేక 29 మంది సభ్యబలమాత్రం కలిగిన కాంగ్రెసుపార్టీనిగాని ఆహ్వానించి మంత్రివర్గ నిర్మాణ బాధ్యతను గవర్నర్ ఇచ్చినా ఆ యత్నం జయప్రదం కాబోదు. పైగా ఫిరాయింపుదార్లపై నిర్దిష్టమైన అవినీతి ఆరోపణలున్న సందర్భంలో అట్టి వారి సాయంతో ప్రత్యామ్నాయ మంత్రివర్గం ఏర్పాటుకై ప్రయత్నించటం, కాంగ్రెసు పార్టీకి సిగ్గుచేటు.

లోక్‌సభ ఎన్నికలలో ఓడిపోయినప్పటినుండి పంజాబ్‌లో అకాలీపార్టీ నాయకులు మరింతగా ప్రజావ్యతిరేక ధోరణి అవలంబించసాగారు. తమకు ఓటు వేయలేదనే కక్షతో పేద హరిజనులపై అకాలీ భూస్వాములు జరిపే అత్యాచారాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి శాంతి భద్రతల పరిస్థితులు క్షీణిస్తున్నాయి.

ఇట్టి పరిస్థితులలో శాసనసభను రద్దుచేసి, కొంత కాలం రాష్ట్రపతిపాలనను విధించి ఆ పిమ్మట ఎన్నికలు జరిపించటం ఒక్కటే సరైన మార్గం. గవర్నర్ చర్య ఇందుకు అవకాశం కలిగిస్తున్నది. గవర్నర్ సిఫారసును ఆమోదించటం ఒక్కటే కేంద్ర ప్రభుత్వం చేయవలసిన పని.

ఉద్యోగుల సమ్మె దీర్ఘ పోరాటానికి నాంది

ఏలూరు సభలో శ్రీ విజయరామరాజు ఉద్ఘాటన

ఏలూరు, జూన్ 15

జె. సి. ఇ. నాయకత్వాన ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు, తదితర సిబ్బంది సంయుక్తంగా జరిపిన సమ్మె పోరాటం తమ ఆర్థిక అవసరాలకే గాక ప్రభుత్వం అవలంభించే ఆర్థిక విధానాలపై ప్రజలు చేస్తూ వున్న దీర్ఘకాల పోరాటంలో ఒక భాగం మాత్రమేనని, ఆ విధానాలు మారేవరకు ఉద్యోగుల కనీస అవసరాలు సమకూడవు. కనుక ఎక్కువ త్యాగాలకు ఆత్మార్పణానికి సిద్ధం కావాలనీ తాము జరిపిన పోరాటం నాంది మాత్రమేనని ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ నాయకులైన శ్రీ వి. విజయరామరాజు ఈనెల 12 వ తేదీ రాత్రి జరిగిన బహిరంగసభలో ఉపాధ్యాయులను, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సభకు జిల్లా జె. సి. ఇ. కన్వీనరు శ్రీ సుబ్బారావు అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ సిబ్బంది తమ కనీస జీవితావసరాలను తీర్చమని కోరినప్పుడు బొక్కసంలో డబ్బులేదని ప్రభుత్వం చెప్పడంలో వాస్తవం లేదన్నారు. దేశంలో సంపద సృష్టించబడుతూ వున్నదని. ఆ సంపదలో ఎక్కువభాగం [illegible] గుత్త వ్యాపారుల ఆధీనంలోనూ వారి పెత్తనం క్రిందనే వుంది. దాన్ని స్వాధీనం చేసుకొని సమాజపరం చేయాలనే లక్ష్యంతో ప్రజలు ఉద్యోగులు జరిపే పోరాటాల్ని పోషిస్తు వ్యవస్థను కోరే ప్రభుత్వం ఆహ్వానించి బలపర్చాల్సివుంది.

సమ్మె విరమణను గూర్చి మాట్లాడుతూ ఉపసంహరణ వల్ల ఆర్థిక నష్టం కలిగిన మాట వాస్తవమేనని, 18 వేల మంది తాత్కాలిక ఉద్యోగుల బ్రతుకును ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనం పోటీగా తిప్పినప్పుడు అశేష సంఖ్యలో వున్న తాత్కాలిక ఉద్యోగుల భవిష్యత్తును ముఖ్యమంత్రి దయాదాక్షిణ్యాలకు వదలరాదనే దృష్ట్యా ప్రధాన అంశంతోపాటు భౌతిక పరిస్థితులు కలిసిరానందువల్ల జె. సి. ఇ. జాగ్రత్తగా ఆలోచించి సమ్మెను విరమింపజేయటం దూరదృష్టితో కూడిన చర్య అని అన్నారు. ఉద్యోగులు తమ ఐక్యతను భంగం రానీయరాదని, శత్రువుల ప్రచారాన్ని ఎదుర్కోవాలన్నారు.

సమ్మెకాలంలో వేసంగి సెలవులు కొంతవరకు కలిగివున్న కారణంగా స్కూళ్ళుతెరచిన నాడు హాజరు వేయించుకుని రెండు నెలల జీతాలు రాబట్టుకోవాలన్న వ్యక్తి ఆలోచనలకు తావు నివ్వకుండా, వ్యక్తమార్గాన్ని అన్వేషించడం ప్రమాదకరమని ఉపాధ్యాయుల్ని హెచ్చరించారు. రెండు నెలల జీతం సాధించుకునే అవకాశంవున్నదనీ, అందుకై ఉద్యమం మీద ఆధారపడి ఆత్మవిశ్వాసంతో ముందు అడుగువేయాలేగాని ముఖ్యమంత్రి మీద భ్రమలు పెట్టుకోరాదన్నారు.

పశ్చిమ బెంగాల్లో ప్రమాదస్థాయికి చేరిన శరణార్థుల సమస్య : కేంద్ర ప్రభుత్వ బాధ్యత

శ్రీ ప్రభాత్‌దాస్ గుప్తా

వెనక ఏ విషయంలోను అతిగా మాట్లాడి అతి స్వల్పంగా చేయడం జరగలేదు.

పశ్చిమ బెంగాల్‌లోనికి శరణార్థుల (ప్రవాహం ఊహించనిదేమీకాదు 60 లక్షల మందికి పైగా శరణార్థులను స్వీకరించవలసి వుండవచ్చునని ఏప్రిల్ ప్రారంభంలోనే భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. శరణార్థుల విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని, శరణార్థులు గౌరవప్రదంగా, త్వరగా తిరిగి తమ స్వగృహాలకు వెళ్ళేటట్లు కేంద్రం శక్తికొలది ప్రయత్నిస్తుందని ఉదారమైన వాగ్దానాలు. సాహసవంతమైన హామీలు యిచ్చింది. వాస్తవంలో, ఒక మంత్రి ఆరు మాసాలకాలం లక్ష్యంగా నిర్ణయించారుకూడా.

అయితే వాగ్దానాలు. హామీలు నిలుపుకోలేదు శరణార్థులకు పశువసతికన్నా మెరుగైన సౌకర్యం ఏదీ కల్పించలేదు. మే నెల చివరి మూడు రోజుల్లో 4 లక్షల మంది శరణార్థులు ప్రవేశించటంతో పశ్చిమ బెంగాల్‌లో వారి సంఖ్య 40 లక్షలను దాటింది రాష్ట్ర ప్రభుత్వ శక్తి ఇప్పటికే అడుగంటింది. పూర్తిగా అణగారి పోయింది.

ఏ శిబిరంలోనూ ఆశ్రయం లభించని శరణార్థులు లోపలి ప్రాంతాలలోనికి రావడం ప్రారంభించారు. అనేకులు కృంగిపోయి విరోచనాలు. కలరాచేత మార్గం వెంట పురుగుల్లా మరణిస్తున్నారు 5 రోజుల్లో 4 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

పరిస్థితి ఎంత తీవ్రంగా వుందో చెప్పడానికి కలకత్తా పత్రికల నుండి కొన్ని వాక్యాలు ఉటంకిస్తే సరిపోతుంది:

"సరిహద్దు వెంట కృష్ణనగర్ నుంచి సిలిగురి వరకూ 80 మైళ్ళ రోడ్డును చావు వెన్నంటుతున్నది. 3 వేల మందికిపైగా శరణార్థులు చనిపోయి రోడ్డు కిరువైపులా పడిపోయివున్నారు. ఇంకా ఇక్కడా అక్కడా చెల్లాచెదురుగా అనేక మృతదేహాలున్నాయి. ఈ దౌర్భాగ్యజీవుల మృత్యువును చేరడానికే భారత దేశం పరుగెత్తివచ్చిందని". (ఆనంద్‌బజార్ పత్రిక జూన్ 8).

"ఈ కాగితం ముక్క చూపితే మాకు అన్నం ఎక్కడ దొరుకుతుందో దయచేసి చెబుతారా?

"వేలాది శరణార్థులు నన్ను అడిగే ప్రశ్న ఇదే. టాకీనుండి హాస్నాబాద్, హస్నాబాద్ నుండి బసీర్హాట్. బసీర్హాట్ నుండి బారాసత్, బారాసత్ నుండి దండం - రేషన్‌కొరకు కాగితం ముక్కలతో ఒక శిబిరంనుండి మరో శిబిరానికి పరుగులెత్తుతున్నారు. రోడ్డు ప్రక్కనే కుప్పకూలిపోతున్నారు.

"కలకత్తా ఉత్తర్న్య గేట్‌లోని సహారా శిబిరం దేరువలో ఒక వృద్ధురాలు ఒక పాడుపడ్డ భవనానికి వేలబడి పడివుంది. ఆమెలో జీవంలేదు. చిన్న కాగితంముక్క మాత్రం ఇప్పటికీ ఆమె చేతిలోవుంది. ఆమె ఆరురోజులక్రితం ఖుల్నానుండి బయలుదేరిందని నాకు చెప్పారు. ఆ యాత్ర నేడు కలకత్తా గేటువద్ద ముగిసింది" (ఆనంద్ బజారు పత్రిక - జూన్ 8).

స్వయంగా పరిస్థితిని చూసి, నిర్ణయాలకు వచ్చేందుకు జూన్ 6 న ఇందిరాగాంధీ విమానంలో హుటాహుటిన కలకత్తా వచ్చారు. మంత్రులు. అధికార్ల పరివారం ఆమె ననుసరించింది. రాజ్‌భవన్‌లో ఉన్నత స్థాయి సమాలోచనలు అనేకం జరిగాయి. (శరణార్థుల దయనీయ స్థితిని చూడటానికి శ్రీమతి గాంధి బయటకు వెళ్ళలేకపోయారు. కారణం వాతావరణం బాగాలేదు)

అయితే ఈ శ్రమవల్ల వచ్చిన పరిణామమేమిటి?

ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోబడినాయని హోం శాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. సి. పంత్ పత్రికలవారికి చెప్పారు.

మరి ఆ ముఖ్యమైన నిర్ణయాలేమిటి?

కేంద్ర పునరావాస మంత్రిత్వశాఖలోని బంగ్లాదేశ్ శరణార్థుల 'ప్రత్యేక విభాగం' విస్తృతం చేయబడుతుంది. పశ్చిమ బెంగాల్ వెలుపల శరణార్థుల శిబిరాలకు స్థలాలను గాలిస్తారు. పథకాలపై చర్చలు జరపడానికి ఢిల్లీ రావలసిందిగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ సీనియర్ అధికారుల నిద్దరిని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనునిత్యం పరిస్థితిని సమీక్షిస్తుంటుంది.

ఈ 'అతి ముఖ్యమైన నిర్ణయాలు' పరిస్థితిలో ఏ విధమైన గుణాత్మకమైన మార్పులు తీసుకవస్తాయన్న విషయాన్ని అలా వదిలివేద్దాం. అసలు ఆదిలో అనుకున్న పథకాలు, వాగ్దానాలు ఎందుకు అమలు జరపలేదు. నెరవేర్చబడకుండా వున్నాయి. అని ఎవరైనా అడగవచ్చు.

శరణార్థుల 'పూర్తి బాధ్యతను' కేంద్రం స్వీకరించింది. జూన్ 5 నుండి ఈ 'బాధ్యత' నెలా నెరవేర్చారో చూద్దాం:

★ శిబిరాలలో వైద్య సహాయం, పారిశుద్ధ్య చర్యలకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రు. 2 కోట్ల 60 లక్షలు అడిగింది.

ఒక్క పైసా రాలేదు.

★ శరణార్థుల నివాసానికి, శిబిరాల నిర్మాణానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ రు. 3 కోట్లు కోరింది.

ఒక్క కోటి రూపాయలు మాత్రమే అందాయి.

★ 86 వేల సెలైన్ సీసాలు కోరింది.

14 వేలు అందాయి.

★ ఒక కోటి 86 లక్షల కలరా నిరోధక టీకాలు అవసరమని తెలిపింది.

16 లక్షలు అందాయి.

★ 81 వేల ఎ టి ఎస్ టీకాలు అడిగింది.

7 వేలు అందాయి.

★ 21 వేల గ్రాముల సోడియం బైకార్బనేట్ కావాలని కోరింది.

ఏమీ అందలేదు.

★ 8 లక్షల టార్పాలిన్‌లు కోరింది.

40 వేలు అందాయి

అనేక తటపటాయింపుల తర్వాత, శరణార్థులను గణనీయమైన సంఖ్యలో ఇతర రాష్ట్రాలలోనికి మార్చాలని కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. మధ్యప్రదేశ్‌లో మీనా శిబిరానికి 50 వేల మందిని తరలిస్తామని జూన్ 1 నుండి ప్రత్యేక రైళ్ళు నడుపుతామని కేంద్ర పునరావాస శాఖ మంత్రి ఆర్. కె. ఖాదిల్కర్ మే 30 న చెప్పారు.

400 అంతకు పైగా వున్న తాత్కాలిక శిబిరాలను మూసివేసి, శరణార్థులను పర్మినెంట్ శిబిరాలకు, ఎక్కువభాగం ఇతర రాష్ట్రాలలోని [illegible] కూడా [illegible] చెప్పారు. ఈ శిబిరాలు నడపడానికి కేంద్రం పూర్తి బాధ్యత తీసుకుంటుందన్నారు.

ఈ వాగ్దానాలు, పథకాలూ అన్నీ వమ్మైనాయి

జూన్ 8 వరకు ఒక్క శరణార్థి కూడా ఈ రాష్ట్రం నుండి తరలించబడలేదు. సరిహద్దులోని ఐదు రాష్ట్రాలు పశ్చిమబెంగాల్, మేఘాలయ, అస్సాం, త్రిపుర, బీహార్ మినహాయించి వెలుపల ఒక్క శిబిరానికి స్థలం నిర్ణయించలేదు. శిబిరాల నిర్వహణ పూర్తి బాధ్యతలను తీసుకుంటామన్న వాగ్దానాన్నుండి కూడా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వెనక్కు వెళ్ళింది.

మనం, రెండు నాల్కల ధోరణి అనే ఆరోపణ నుండి కేంద్రాన్ని విడిచిపుచ్చగల సమర్థనీయ వ్యాఖ్యానాలైనప్పటికీ మన ప్రక్కనే రేగిన యుద్ధ జ్వాలలు మనల్ని కూడా అందులోకి ఈడ్చుకున్నా యనేనా ప్రభుత్వం జాగరూకతతో వుందో లేదో మనకు అనుమానాస్పదమే. 1947 - 1970 మధ్య 45 లక్షల కాందిశీకులు పశ్చిమ బెంగాల్‌లోనికి వలస వచ్చారు. రాష్ట్రం ఇంకా ఆ ప్రవాహం క్రిందనే కొట్టుమిట్టాడుతున్నది బంగ్లాదేశ్ పై యాహ్యాఖాన్ జరుపుతున్న విధ్వంసక యుద్ధం రెండు మాసాల కాలంలోనే అంతే సంఖ్యలో శరణార్థులను తరిమివేసింది (మూడు రోజుల్లోనే 4 లక్షలకు పైగా వచ్చారు)

నియమ నిబంధనలకు, సాంప్రదాయాలకు బందీ అయిన మన ప్రభుత్వం అంతూ పొంతూలేని శరణార్థుల ప్రవాహం సృష్టించిన సమస్యల పట్ల ప్రమాదాలపట్ల జాగరూకతతోవుందా అన్నది ఆశ్చర్యకరమైన విషయం.

ఇప్పటికే సరిహద్దు జిల్లాల్లో బహువిధాలయిన సామాజిక ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ప్రమాదకరమైన సంఘటన ఏదీ జరగలేదంటే అందుకు కారణం ప్రభుత్వంకాదు. మన ప్రజల సదభిప్రాయం, బంగ్లాదేశ్‌లోని మన సోదరులపట్ల వారికున్న ప్రేమ. సానుభూతే కారణం. ఇలాగే ఎల్లకాలం జరిగిపోతుందని అనుకోవడానికి వీల్లేదు. శరణార్థులకు ఆశ్రయం చూపి, ఉద్రిక్తతలుగల కారణాలను తొలగించడానికి చర్యలు తీసుకోకపోతే, తీవ్రమయిన ఘర్షణలు జరుగవచ్చు.

గడచిన 23 సంవత్సరాలలో పశ్చిమ బెంగాల్‌లో సాంఘిక పతనానికి, వికృతాలకు కారణమైన పరిస్థితులు తిరిగి ఈనాడు శరణార్థుల ప్రవాహంవల్ల ఏర్పడుతున్నాయి. పశ్చిమ బెంగాల్ క్షీణించి పోరాదని కోరుకొనే వారందరికీ ఇదొక ప్రమాద సూచన.

ఇక పోతే శరణార్థుల మాటేమిటి? వారు భద్రత కోసం రోజుల తరబడి ప్రయాణంచేసి వస్తున్నారు. తమ ఇళ్ళనుంచి బయలుదేరిన వారిలో కొంతభాగం మాత్రమే భారతదేశం చేరుకోగలుగుతున్నారు. వారెం

(మిగతా 3 వ పేజీలో)

అపరిష్కృత సమస్యలపై జిల్లా కలెక్టరువద్దకు రాయబారం

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయం

నెల్లూరు, జూన్ 14

కూలీరేట్లు, బంజరు సమస్య, భూసంస్కరణలు, ఇళ్ళ స్థలాలు, అధికధరలు మొదలగు సమస్యలపై జిల్లా కలెక్టర్ వద్దకు రాయబారం వెళ్ళాలని నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుసమితి సమావేశం తీర్మానించింది.

నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 10, 11 తేదీలలో నెల్లూరులోని జిల్లా సమితి కార్యాలయంలో జరిగింది సమావేశానికి శ్రీ కె. చంద్రమోహన్ అధ్యక్షత వహించారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ ఎల్లమందారెడ్డి సమావేశానికి హాజరై, రాష్ట్రసమితి, కార్యవర్గం నిర్ణయాలను వివరించారు.

జిల్లాలోని రాజకీయ పరిస్థితులు, పార్టీ నిర్మాణ విషయాలపై జిల్లాసమితి కార్యదర్శి శ్రీ ఎ. రామకోటయ్య రిపోర్టు యిచ్చారు. నిర్మాణ, ఆర్థిక, రాజకీయ సమస్యలపై ముఖ్య కార్యకర్తలు తాలూకాలవారీ మాట్లాడారు.

శ్రీయుతులు యం. శంకరయ్య, యం. చిదంబరం, శ్రీపి. వేదాచలం, సి సి. సుబ్బయ్య ఎస్. వేమయ్య. టి రామయ్య. యం రామచంద్రయ్య. ఈశ్వరరెడ్డి బి. రామచంద్రయ్య చంద్రమోహన్ మొదలగువారు చర్చలలో పాల్గొన్నారు.

చర్చల అనంతరం క్రింది కార్యక్రమం తీసుకొనబడింది:

నెల్లూరుజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ సదస్సు వచ్చే 12 వ తేదీన నెల్లూరులో జరుపాలని. నిర్ణయించారు.

జిల్లాలో ఇంతవరకు జరగకుండా వున్న శాఖ మహాసభలు వెంటనే జరుపుటకు తాలూకాలవారీ బాధ్యతలు తీసుకొన్నారు.

వచ్చేనెల 9 వ తేదీన గూడూరు డివిజన్ వ్యవసాయ కార్మిక సదస్సు జరపాలని నిర్ణయించారు.

జిల్లాలో నక్సలైట్ల అణచివేత పేరుతో అనేక గ్రామాలలో విచక్షణా రహితంగా పోలీసులు దాడులు చేస్తున్నారు. సామాన్య ప్రజలను, ముఖ్యంగా వ్యవసాయ కార్మికులను అరెస్టు చేసి పోలీసు లాకప్‌లో నెలల తరబడి నిర్బంధిస్తున్నారు. కొన్ని చోట్ల కమ్యూనిస్టు పార్టీ సభ్యులను, సానుభూతి పరులను కూడా అరెస్టు చేస్తున్నారు.

కొన్ని గ్రామాలలో గ్రామ కక్షలతో భూస్వాముల తప్పుడు రిపోర్టుల ఆధారంగా కూడా అరెస్టు చేస్తున్నారు. పోలీసులదర్యాప్తు వలన ప్రజలలో భీతావహం కలుగుతూవుంది. కనుక ఈ అక్రమ దాడులను, అరెస్టులను జిల్లా కమ్యూనిస్టు సమితి ఖండించింది. నిర్బంధంలో వున్న అమాయకులను వెంటనే విడుదల చేయాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది

సమైక్యంగా 56 రోజులు సమ్మె చేసిన ప్రభుత్వోద్యోగులను సమావేశం అభినందించింది.

కృష్ణా జిల్లాలో సాంఘిక సంక్షేమశాఖ సాధించిన ప్రగతి

బందరు, జూన్ 15

కృష్ణాజిల్లాలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలవారి పరిస్థితులను మెరుగు పర్చడానికి 1970-70 వ సంవత్సరంలో పెక్కు పథకాలను అమలుకు తీసుకోవడం జరిగింది. 62 గ్రామాలలో 31 లక్షల రూపాయల ఖర్చుతో 2400 ఇళ్ళ నిర్మాణ పథకం, ఈ పథకాలలో అత్యంత ప్రాముఖ్యత కలిగి వున్నది. ఇంతవరకు వెయ్యి ఇళ్ళ నిర్మాణం పూర్తి అయింది. మిగతా వాటి నిర్మాణం వచ్చే నెల మధ్యలో పూర్తి అవుతుంది.

హరిజనులకు రుణం ప్రాతిపదికపై పాడి పశువుల పంపిణీ పథకాన్ని ఈ జిల్లాలో అమలుకు తీసుకోవడం జరిగింది.

9.12 లక్షల రూపాయల మొత్తాన్ని ప్రీ మెట్రిక్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల కోసం వినియోగించారు. జిల్లాలోని షెడ్యూల్డు కులాల వారికోసం సాంఘిక సంక్షేమ శాఖ తొమ్మిది హాస్టళ్ళను నిర్వహిస్తున్నది. మూడు హాస్టళ్ళను కాలేజి విద్యార్థులకు, ఆరు హాస్టళ్ళను హైస్కూలు విద్యార్థులకు ప్రత్యేకించారు. ఈ హాస్టళ్ళలో 849 మంది విద్యార్థులకు వసతి సౌకర్యాలు కల్పించారు. వీటి నిర్వహణకు 2.68 లక్షల రూపాయల మొత్తాన్ని ఖర్చు పెట్టారు. ఈ ప్రభుత్వ హాస్టళ్ళతోపాటు 164 సబ్సిడీ హాస్టళ్లు వున్నాయి. సబ్సిడీ హాస్టళ్ళలో 4088 మందికి వసతి కల్పించారు. వీటి కోసం 10.53 లక్షల మొత్తాన్ని వెచ్చించారు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందిన విద్యార్థులకు 45 వేల రూపాయల విలువచేసే (జాతీయం చేసిన) పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు.

1394 షెడ్యూల్డ్ కులాలకు చెందిన కుటుంబాలకు ఆరు లక్షల రూపాయల విలువ చేసే ఇళ్ళ స్థలాలను మంజూరు చేశారు. 150 షెడ్యూల్డ్ తెగల కుటుంబాలకు 61 వేల ఖరీదు చేసే ఇళ్ళ స్థలాలను ఇచ్చారు,

జగ్గయ్యపేటలోని హాస్టల్‌లో గుర్తింపబడని తెగలకు చెందిన 44 మంది విద్యార్థులకు వసతి కల్పించి వారికోసం 1970-71 వ సంవత్సరంలో 20,800 రూపాయల మొత్తాన్ని ఖర్చు పెట్టారు, మచిలీపట్నంలోని హాస్టల్‌లో 34 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించారు. ఈ హాస్టల్ నిర్వహణకు 12 వేల రూపాయల మొత్తాన్ని వెచ్చించారు. షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగలవారి పిల్లల కోసం నిర్వహిస్తున్న 60 సబ్సిడీ హాస్టళ్ళలో 1311 మంది విద్యార్థులకు వసతి కలుగజేశారు. వీటికోసం ఆ సంవత్సరం 3.12 లక్షల రూపాయల మొత్తాన్ని ఖర్చుపెట్టారు.

కృష్ణాజిల్లాలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డు తెగలవారి కోసం 1970వ సంవత్సరంలో వివిధ పథకాల అమలుకు 32.70 లక్షల రూపాయల మొత్తాన్ని ఖర్చుపెట్టారు. అంతకుముందు సంవత్సరంలో ఖర్చుపెట్టిన మొత్తంకన్నా నిరుడు వెచ్చించిన మొత్తం కన్నా ఎక్కువ.

నెల్లూరు, శ్రీకాకుళం, ఒంగోలు జిల్లాలలో అగ్ని ప్రమాదాలు

ఇద్దరి దుర్మరణం

3 లక్షల ఆస్తినష్టం

హైదరాబాద్, జూన్ 12

నెల్లూరుజిల్లా దుత్తలూరు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నాలుగు సంవత్సరాల బాలిక మృతి చెందింది. 128 గుడిసెలు అగ్నికాహుతి అయ్యాయి. రెండు దూడలు చనిపోయాయి.

ప్రమాదంవల్ల మొత్తం లక్ష రూపాయల ఆస్తి నష్టమైనట్లు తెలుస్తోంది.

శ్రీకాకుళం జిల్లాలో ఒకరి మరణం

శ్రీకాకుళంజిల్లా రామవరం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో 60 సంవత్సరాల ముసలి మృతి చెందింది. 250 గుడిసెలు దగ్ధమైపోయాయి. మొత్తం [illegible]0 వేల రూపాయల ఆస్తి నష్టమైనట్లు ఇక్కడకు అందిన మరి ఒక వర్తమానాన్నిబట్టి తెలుస్తున్నది.

ఒంగోలుజిల్లాలో పెద్ద అగ్నిప్రమాదం

ఒంగోలు జిల్లాలోని పుచ్చకాయలపల్లి గ్రామంలో గత మంగళవారం నాడు జరిగిన అగ్నిప్రమాదంలో రెండు లక్షల రూపాయల విలువగల ఆస్తి నష్టమైనట్లు ఇక్కడకు అందిన మరి ఒక సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ప్రమాదంవల్ల ఒక పురుషునికి, ఒక స్త్రీకి గాయాలు అయ్యాయి.

415 పూరిళ్ళు దగ్ధమైనట్లు ఆ వర్తమానంలో పేర్కొన్నారు. రెండు ఎద్దులు. రెండు గేదెలు ప్రమాదంలోచిక్కుకొని మృతి చెందినట్లు తెలుస్తున్నది.

బంగ్లా నవతరం ఆవిర్భావం

షిల్లాంగ్, జూన్ 14

ఒక వైపు బంగ్లాదేశ్‌లో పాక్ పైశాచిక మూకల బీభత్సానికి లక్షలాది అమాయక పౌరులు బలిఅవుతూ ఉండగా మరో వైపు భారత్ రక్షణలో ఉన్న శరణార్థుల శిబిరాల్లో నవతరం జనిస్తోంది.

శరణార్థుల శిబిరాలలో మరణాల సంఖ్యకంటే జననాల సంఖ్యే ఎక్కువగా వుంది. మేఘాలయ శరణార్థుల శిబిరాలలో గత పది రోజులలో వందలాది మంది భావి బంగ్లా పౌరులు జన్మించారు.

ఒక శిబిరంలోనే గత కొద్ది రోజుల్లో 50 మంది మరణించగా, 100 మంది బిడ్డలు జన్మించారని అధికార్లు తెలిపారు.

ఈ శిబిరాలలోనే అనేక వివాహాలు జరుగుతున్నాయని అధికార్లు చెబుతున్నారు.

త్వరలో చౌ-ఎన్-లై పాకిస్తాన్ పర్యటన

రావల్పిండి, జూన్ 14

సెప్టెంబరులో జరిగే జనరల్ అసెంబ్లీ సమావేశానికిముందు చైనా ప్రధాని చౌ ఎన్ లై పాకిస్తాన్‌లో పర్యటించగలరని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నదని పాక్ దినపత్రిక న్యూ టైమ్స్ వ్రాసింది

ఇట్టి పర్యటన గురించి రెండు సంవత్సరాలుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. అయితే పర్యటన విషయమై ఏమీ అనుకోవడంలేదని అధికార వర్గాలు చెబుతున్నాయి.

9 మంది శిశువుల్లో ముగ్గురు మృతి

సిడ్నీ, జూన్ 14

చిన్న ఆస్ట్రేలియా గృహిణి ఒకే కాన్పులో ప్రసవించిన 9 మంది శిశువులలోను నలుగురు మాత్రం బ్రతికి వున్నారు, మరో ఇద్దరు శిశువులు యింకా గర్భంలోనే ఉన్నారు.

ముగ్గురు శిశువులు శ్వాస ఆడక రాత్రి మరణించారు.

అయితే ఇద్దరు ఆడ శిశువులు, ఒక మగ శిశువు పరిస్థితి ఆందోళనకరంగావుంది. నాలుగో శిశువు పరిస్థితిలో మార్పు లేదు. తల్లి మాత్రం ఆరోగ్యంగానే వున్నది.

విజయవాడ పట్టణ 18, 19 వార్డుల సమావేశం

విజయవాడ, జూన్ 15

విజయవాడ పట్టణ 18, 19 వార్డుల పార్టీ శాఖా మహాసభ ఇటీవల జరిగింది. శ్రీ కె అప్పయ్య అధ్యక్షత వహించారు పట్టణ కమిటి సభ్యులు శ్రీ ఆంజనేయులు రాజకీయ రిపోర్టు యిచ్చారు శాఖా కార్యదర్శి ప్రాతపూర్వకమైన రిపోర్టు ప్రవేశపెట్టారు. దీర్ఘ చర్చల అనంతరం నివేదిక ఆమోదింపబడినది. జమాఖర్చులుకూడా ఆమోదించారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించాలనీ, ఒక తీర్మానం స్థానిక సమస్యలపై పలుతీర్మానాలు ఆమోదించారు. పట్టణ మహాసభకు 20 మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు.

శ్రీ బొమ్మసాని నారాయణరావు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ ఖాసిం సహాయకార్యదర్శిగా ఎన్నికైనారు.

రాజమండ్రిలో దొంగనోట్ల ముఠా అరెస్టు

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రి, జూన్ 15

మంచి కరెన్సీకి దొంగ కరెన్సీనోట్లు ఇస్తామని మోసంచేసే ఒక ముఠాను ఈనెల 7 వ తేదీ రాత్రి 1 గంటకి రాజమండ్రి 3 వ టౌను సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. కామేశ్వరరావు, మరో ఎ. డి. సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ సిబ్బందితో రాజమండ్రి పుష్కరరేవు దగ్గర దాడిచేసి అరెస్టు చేశారు.

ఈ అరెస్టయిన వారిలో తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురం పోలీసుస్టేషన్‌కు చెందిన హెడ్‌కానిస్టేబుల్ మహమ్మద్ షకీల్, రాజమండ్రి 3 వ టౌను పోలీసుస్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ జి. సీతయ్య, బి. ఎం. జేసుదాసు. అమ్మంపేట రామచంద్రరావు అనే రైల్వేలో డిస్మిస్ కానిస్టేబులు కూడా వున్నారు. వీరుకాక ఈ దొంగనోట్ల కేసులో చిరకాలంగా చెయ్యి తిరిగి, అనేకమందిని దగాచేసిన గుత్తుల కృష్ణారావు, పొన్నపల్లి సోమేశ్వరరావు, పప్పల సత్యనారాయణ అనే టాక్సీ డ్రైవర్ని కూడా అరెస్టు చేశారు. అంతేకాక ఈ ముఠాతో సంబంధమున్న ఒక రిటైర్డ్ హెడ్‌కానిస్టేబుల్ [illegible] ప్రకాశరావు అనే వ్యక్తి పరారీలో వున్నాడని తెలిసింది. ప్రకాశరావుపై ఇంకా యీ బాపతే పది కేసులుదాకా వున్నట్లు తెలిసింది.

ఈ అరెస్టుల సందర్భంగా ఈ క్రింది వివరాలు తెలిశాయి.

ఒక చెక్క పెట్టెనిండాపూర్తి, అట్టనోట్లు ముక్కలతో నింపి, పైన మామూలు కరెన్సీ కొద్ది మొత్తంలో వుంచి అందులో 750 రూపాయలు వున్నాయని నమ్మించి, 250 రూపాయలు ఇస్తే 750 రూపాయలు ఇస్తామని ఈ ముఠా అమాయకులకు ఎర వేస్తుంది. ఈ బేరం నడుస్తుండగా పోలీసు సిబ్బంది. దాడిచేసి దగాకోర్లను అరెస్టు చేయడం జరిగింది.

రాజమండ్రిలో జూదరుల అరెస్టు

రాజమండ్రి, జూన్ 15

రాజమండ్రి సీతమ్మ సందులోని విమలా దుర్గా లాడ్జిపై 3 వ టౌన్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. కామేశ్వరరావు, పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రాఘవరావు తమ సిబ్బందితో దాడిచేసి ఒక గదిలో జూదం ఆడుతుండగా లాడ్జి మేనేజరు టి. నారాయణరావుతోసహా 10 మందిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రు. 950 ల రొక్కం స్వాధీనపరచుకున్నారు.

రాజమండ్రి కాలేజీలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు

పౌరసభ హర్షం

రాజమండ్రి, జూన్ 15

రాజమండ్రి ప్రభుత్వ కళాశాలలో ఫిజికల్ సైన్సులో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు పెట్టుటకు నిర్ణయించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ జూన్ 10 వ తేదీన గౌతమీగ్రంథాలయంలో జరిగిన పౌరసభ తీర్మానం చేసింది.

అంతేకాక "కామర్సు, [illegible] హిస్టరీలలో పి. జి. సి. కోర్సులు పెట్టవలసిందిగానూ, బి. కాం. తరగతులను తొలగించాలన్న నిర్ణయాన్ని మార్చుకుని ఎప్పటిలాగే కొనసాగించాలనీ కూడా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శ్రీయుతులు మద్దూరి శివరామకృష్ణయ్య, క్రొవ్విడి లింగరాజు, మహీధర జగన్మోహనరావు, పుచ్చేపు సూర్యనారాయణ. వి. ఎస్ శర్మ. బి. అక్కిరాజు ప్రభృతులు ఈ సందర్భంగా ప్రసంగించారు.

రహస్యపత్రాలు కలిగివున్న ఆఫీసర్ అరెస్టు

న్యూఢిల్లీ, జూన్ 14

విలువైన పత్రాలను, సర్వీసుపత్రాలను కలిగివున్న వైమానికదళ అధికారిని అరెస్టు చేయుటం జరిగిందని రక్షణశాఖ స్టేట్‌మంత్రి శ్రీ వి. సి. శుక్లా నేటి లోక్‌సభలో చెప్పారు.

ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతున్నదన్నారు.

శ్రీ యస్. యం. బెనర్జీ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఒక జూనియర్ ఆఫీసరుకు రహస్య పత్రాలు ఎలా లభించాయో నేర పరిశోధక సంస్థలు పరిశోధిస్తున్నాయన్నారు.

కేరళలో దొంగనోట్ల కేసు

నిందితుని రిమాండ్

కొట్టాయం, జూన్ 14

100 రూపాయల దొంగనోట్లు ముద్రణ కేసు సందర్భంగా అరెస్టుచేయబడిన స్థానిక సహకార బ్యాంకు కార్యదర్శి శ్రీ వాసుదేవ నాయర్‌ను 15 రోజుల జైలు నిర్బంధానికి రిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా మరో నలుగురుకూడా పోలీసు నిర్బంధంలో వున్నారు.

దొంగనోట్ల వివరాలు

కేరళలో కొన్నిచోట్ల పట్టుబడ్డ యీ 100 రూ. దొంగ నోట్లు సీరియల్ నెంబర్లు ఎ ఎ/91, ఎ బి/54, ఎ సి/8 గా ఉంటాయని పోలీసు అధికారులు తెలిపారు.

అతి జాగ్రత్తగా పరీక్షిస్తే అసలునోట్లకీ, ఈ దొంగ నోట్లకీ తేడా తెలుస్తుందని, నంబర్ల వెనక, గవర్నర్ సంతకం వెనక వుండే రంగులో అసలు నోట్లకీ, వాటికి తేడా వుందని పోలీసులు తెలిపారు

ఆళ్ళగడ్డలో జేబు దొంగతనాల పెరుగుదల

పట్టణ ప్రజల ఆందోళన

ఆళ్ళగడ్డ, జూన్ 15

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డ జనాభా సుమారు 15 వేలు వుంది. పోలీసుస్టేషన్, ఇన్‌స్పెక్షన్ హెడ్‌క్వార్టర్సు ఇక్కడనే వున్నాయి.

రౌడీ మూకలు పట్టణానికి వచ్చి, ముఖ్య వీధులలో మూడుముక్కలాట పెట్టడం, పట్టణానికి వచ్చే అమాయకపు జనాన్ని తమ ఎత్తుగడలతో ఆకర్షించి, మోసగించి, వారి వద్ద వున్న పైకం లాక్కోవటం జరుగుతూ వుంది.

బస్సు స్టాండులో బస్సు ఎక్కేవారి జేబులు కొట్టటం పెరుగుతూవుంది. సంత జరుగు దినాలలో సంతకువచ్చేవారి జేబులను కత్తిరించటం, పైకం హరించటం మామూలయింది గత మాసంలో [illegible]గ్రామం ఒక వర్తకుడు మెయిన్ బజారులో రిక్షా పోతూ, దేవాలయం దగ్గర ఆపగా, హఠాత్తుగా ఒక దొంగ వచ్చి జేబులోవున్న [illegible] రూపాయలను తస్కరించి పరారు అయ్యాడు.

ఈ నెల 10 వ తేదీన కంభంగ్రామం ఒక వైద్యుడు బస్సు ఎక్కుతుండగా జేబు కత్తిరించబడి పైకం పోగొట్టుకున్నాడు.

అదే దినం చాగలమర్రి ఒక వర్తకుడు పది వేల రూపాయలను చేతి సంచిలో తీసుకొని షావుకారుపేటలో వెళ్ళుతుండగా, ఒక దొంగ వీరిని పసిగట్టి, కండ్లలో కారంపొడి చల్లి పైకం హరించటానికి ప్రయత్నించాడు. కాని ఆ వర్తకుడు గట్టిగా కేకలు వేయటంతో దొంగ పరారీ అయ్యాడు.

పై నేరాల నివారణకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బీహారు

ప్రభుత్వానికి 10 మంది పి.ఎస్.పి. సభ్యుల తోడ్పాటు

కేంద్రపార్టీ ఆదేశాన్ని త్రోసిపుచ్చుతూ

పాట్నా, జూన్ 14

బీహార్‌లోని ప్రగతిశీల విధాయక్‌దళ్‌కు తోడ్పాటు ఉపసంహరించే ప్రశ్నే లేదని రాష్ట్ర శాసనసభలోని 10 మంది పి. యస్. పి సభ్యులు నేడిక్కడ ప్రకటించారు.

ఈ సభ్యులు నేడొక సంయుక్త ప్రకటన చేస్తూ తమ విధానాలకు, కార్యక్రమాలకు భంగకరంగా పి. వి. డి చర్యలు తీసుకోనంతకాలం, ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించే ప్రశ్న లేదన్నారు. వివిధ రాష్ట్రాల పరిస్థితిని దృష్టిలో వుంచుకొని తీర్మానాన్ని తిరిగి పరిశీలించాలని జాతీయ కార్యవర్గానికి విజ్ఞప్తి చేశారు.

సంయుక్త ప్రకటనపై తొమ్మిది మంది సంతకం చేశారు. మరొకరు పట్నంలో లేనందున సంతకం చేయలేదు.

రాష్ట్ర శాసనసభలోని పి. యస్. పి. సభ్యులు నేటిరాత్రికి సమావేశం కానున్నారు.

పి. యస్. పి. యస్. యస్. పి లు విలీనం గాకముందే విధాయక్‌దళ్‌నుండి ఉపసంహరించుకోవాలని జాతీయ కార్యవర్గం తీర్మానించటం తమకు ఆశ్చర్యం కలిగించిందన్నారు.

శ్రీ కర్పూరీఠాకూర్ మంత్రివర్గాన్ని కూల్చివేయుటంలో 12 మంది పి. యస్. పి. సభ్యులు ప్రముఖపాత్ర వహించారు. ప్రస్తుత మంత్రివర్గానికి మద్దతును ఉపసంహరించటం వలన రాష్ట్రపతిపాలన ఏర్పడగలదు.

కాంగ్రెసు ప్రభుత్వం కావాలని మేము ఎప్పుడూ కోరుకోలేదు. పి. యస్. పి. సభ్యుల గౌరవ ఫలితంగానే వారి సిద్ధాంతాలు, కార్యక్రమాల ప్రాతిపదికపైనే శ్రీ భోలాపాశ్వాన్ శాస్త్రి ముఖ్యమంత్రి అయ్యారు. ఎస్. ఎస్. పి నాయకత్వానగల అభివృద్ధినిరోధక ప్రభుత్వ కాలం అనంతరం శ్రీ శాస్త్రి అభ్యుదయ చర్యలను తీసుకుంటున్న సమయంలో ఆయన ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించటం నైతికంగా సమర్థనీయం కాదు" అని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

కేరళ, బెంగాల్, బీహారు ప్రభుత్వాలకు ప్రమాదం లేదు

కాంగ్రెస్ కార్యవర్గ భావన

న్యూఢిల్లీ, జూన్ 14

మంత్రివర్గాలనుండి ఉపసంహరించుకోవాలని పి. యస్. పి. నిర్ణయించటంవలన కేరళ, పశ్చిమబెంగాల్, బీహారు ప్రభుత్వాలకు యెలాంటి ప్రమాదం లేదని కాంగ్రెసు కార్యవర్గం నేడిక్కడ భావించింది.

కాంగ్రెసు కార్యవర్గం నేడిక్కడ సమావేశమై పి. యస్. పి. జాతీయ కార్యవర్గ నిర్ణయం వలన ఏర్పడిన పరిస్థితిని, పంజాబు పరిస్థితిని సమీక్షించింది.

మైసూరు, గుజరాత్ రాష్ట్రాలతో బాటు అన్ని రాష్ట్రాలకు జనవరి - ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించాలని కొందరు సభ్యులు సూచించినట్లు తెలుస్తున్నది. అయితే రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించటమై ఒక నిర్ణయాన్ని కార్యవర్గం తీసుకోనలేదు.

కార్యవర్గ సమావేశ నిర్ణయాలను ఎ ఐ సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ పత్రికలవారికి తెలిపారు.

ఒక వ్యక్తి ఒకే పదవిలో వుండాలన్న నిర్ణయం ప్రకారం బీహారు కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేయగలనని శ్రీ ఎ. పి. శర్మ తెలియజేశారన్నారు రాజస్థాన్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తానని పార్లమెంట్ సభ్యుడు శ్రీ నాథూరామ్ మిర్ధా తెలిపారన్నారు.

ఒరిస్సా కాంగ్రెసు నిర్మాణ సమస్యలను పరిశీలించేందుకై వచ్చేవారం తాను ఒరిస్సా వెళ్ళనున్నాను.

ఒరిస్సా కాంగ్రెసు శాసనసభ పార్టీ నాయక పదవిని, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష పదవిని నిర్వహిస్తున్న శ్రీ బినాయక ఆచార్యను ఏదో ఒక పదవికి రాజీనామా చేయాలని కోరటం జరిగింది. ఇది యిలావుండగా శ్రీ ఆచార్య రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని ఒకవర్గం కోరుతున్నది.

పంజాబ్ గవర్నరు చర్యపై విమర్శ

పంజాబ్ శాసనసభను రద్దుచేస్తూ గవర్నరు శ్రీ పావటే తీసుకొన్న చర్యను కార్యవర్గం తీవ్రంగా విమర్శించింది.

క్రమశిక్షణా చర్యల కమిటీ ఏర్పాటు

క్రమశిక్షణా చర్యల కమిటీని ఏర్పాటు చేసేందుకు పార్టీ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు కార్యవర్గం అధికార మిచ్చింది.

లోక్‌సభ మధ్యంతర ఎన్నికల సందర్భంగా కాంగ్రెసుకు "ద్రోహం చేసిన" పార్టీ సభ్యులపై యీ కమిటీ చర్యలు తీసుకుంటుంది.

వి-టెక్స్
తామర, దురద, కురుపులకు
వి-టెక్స్ బొంబాయి

DOCUMENTS OF THE
24th Congress of the CPSU
Subscribe and Read

	1 year	2 years	3 years	Single Copy
MOSCOW NEWS (Weekly in English)	4-50	7-00	9-00	0-10
NEW TIMES (Weekly in English)	6-00	9-00	12-00	0-25

Moscow News will soon publish a special supplement containing The Draft of the Directives of the 24th Congress of the CPSU on the 9th Five-Year Plan.

In April both these magazines will publish materials of the 24th Congress of the CPSU.

MOSCOW NEWS will include in

No. 14 (April 3, 1971). Report of the Central Committee of the CPSU to the 24th Congress presented by L. I. Brezhnev; No. 15 (April 10, 1971): Report to the 24th Congress on the Draft of the 9th Five-Year Plan presented by A. N. Kosygin; No. 16 (April 17, 1971): Resolutions and Decisions of the 24th Congress.

Subscribe and Book Your Copy Now
With Authorised Agents

VISALAANDHRA PUBLISHING HOUSE
Eluru Road Centre — Vijayawada-2

VISALAANDHRA BOOK HOUSE
Sultan Bazar — Hyderabad

ADMARK

ప్రయాణికులపట్ల నిర్లక్ష్య వైఖరి

వినుకొండ డిపో ఇన్‌చార్జీ దురుసు ప్రవర్తన

వినుకొండ, జూన్ 15

వినుకొండ ఆర్. టి. సి. బస్సు డిపోలో ఎల్. హెచ్.‌గా పనిచేస్తున్న బి. ఆనందరావు అనే వ్యక్తి ప్రయాణికులపట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారు.

నిన్న సాయంత్రం ఏనుగుపాలెంకు చెందిన శ్రీ యం. శేషయ్య తదితర ప్రయాణికులు ఇన్‌చార్జిగావున్న ఆనందరావువద్దకు వెళ్ళి నాగులవరం వెళ్ళే బస్సువున్నదా అని ప్రశ్నించారు. అప్పుడు ఆనందరావు ప్రయాణికులపట్ల దురుసుగా ప్రవర్తించి యీ రోజు బస్సు లేదంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడు.

అయితే ఈ సంఘటన జరిగిన మరో గంటకే బస్సు బయలుదేరిపోయింది.

ఆనందరావు ఎస్ బి. సి. మాదిరిగా వ్యవహరిస్తూ ప్రయాణీకులతో అనవసరంగా పోట్లాడుతున్నారు.

ఆనందరావు ఇక్కడకు వచ్చిన తరువాత బస్సులు సక్రమంగా నడవటం లేదు వినుకొండ డిపోకు వచ్చే ఆదాయం తగ్గిపోతున్నది.

ఈ సంఘటన వివరాలు తెలుసుకొనేందుకు వెళ్ళిన పత్రికా విలేకరిపై ఆనందరావు పోలీసు రిపోర్టు యిచ్చారు.

ఈ సంఘటనపై ఉన్నతాధికారులు దర్యాప్తు జరిపి, తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పార్టీ ఫిరాయింపులు నిరోధిస్తూ శాసనం

శ్రీ పంత్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 14

పార్టీ ఫిరాయింపులను నిరోధిస్తూ ఒక శాసనంచేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని నేడు రాజ్యసభలో హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె సి పంత్ తెలియచేశారు.

ఈ శాసనం చేయుటంలో జాప్యం చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని అయనన్నారు

మైసూరులో రాష్ట్రపతిపాలన ప్రవేశపెడుతూ రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రి పై సమాధానం చెప్పారు.

ప్రభుత్వాలను కూలద్రోసే యత్నాలు పూర్తయేవరకు ఈ బిల్లును ప్రవేశపెట్టదని శ్రీ కె. పి. మాథుర్ ఆరోపించారు.

ఈ బిల్లును తెచ్చేందుకై ప్రధాని శ్రీమతి గాంధీ, ప్రతిపక్ష నాయకులతో చర్చలు జరిపిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆ చర్చలలో ఎటువంటి అభిప్రాయం కుదరలేదని, ఈ బిల్లుపై తమ అభిప్రాయాలను తెలుపవలసిందిగా కోరుతూ ప్రధాని ప్రతిపక్ష నాయకులకు తిరిగి లేఖలు వ్రాశారని ఆయన చెప్పారు.

అయితే ఇప్పటికి కూడా కొంత మంది నాయకులు తమ అభిప్రాయాలు తెలుపలేదని మంత్రి చెప్పారు. ఈ జాప్యానికి ప్రభుత్వాన్ని నిందించడం సరికాదన్నారు.

పంజాబ్ శాసనసభ సమావేశానికి సభ్యుల హాజరు

చండీఘర్ జూన్ 14

"రద్దయిన పంజాబ్ శాసన సభ్యులు నేడు రద్దయిన శాసనసభ సమావేశానికి హాజరు కావటానికి విధాన్ భవన్‌కువచ్చారు. శాసనసభ రద్దయిన విషయం తమకు తెలియదని వారు చెప్తున్నారు.

కాంగ్రెసు సభ్యులు నూతన అకాలీదళ్ (గుర్నాంసింగ్) సభ్యులు నేటి మధ్యాహ్నం విధాన్ భవన్‌లో స్పీకర్ వద్దకు వెళ్ళి శాసనసభ రద్దు విషయమై గవర్నరు నుండి తమకు ఏ పత్రాలూ అందలేదన్నారు. అనకూ అట్టి పత్రం అందకపోయినా విషయాన్ని తెలియజేస్తూ గవర్నర్ ఒక లేఖ వ్రాశారని స్పీకర్ శ్రీ దర్బారాసింగ్ వారికి చెప్పారు

వెంటనే అక్కడి లాబీలలో గుమికూడిన సభ్యులందరూ గవర్నరును తొలగించాలని నినాదాలిచ్చారు. (ఆ గుంపులో శ్రీ గుర్నాం సింగ్ కూడా ఉన్నారు.)

పంజాబ్ శాసన సభ బడ్జెట్ సమావేశం నేటి మధ్యాహ్నమే ప్రారంభం కావల్సివుంది. కాని శాసన సభను గవర్నర్ విన్ననే రద్దు చేసిన విషయం విదితమే.

పోటీ అకాలీ నాయకునిగా గుర్నాంసింగ్ ఎన్నిక

పోటీ అకాలీదళ్ అధ్యక్షునిగాను, అపార్టీ పార్లమెంటరీబోర్డు చైర్మన్ గానూ శ్రీ గుర్నాంసింగ్ నేడక్కడ ఎన్నికయ్యారు

"పార్టీ వ్యతిరేక కార్యకలాపాలో పాల్గొన్నందుకు" సంత్ ఫతేసింగ్, సంత్ చనన్ సింగ్, ప్రకాష్‌సింగ్ బాదల్‌లను పోటీ అకాలీదళ్ బహిష్కరించింది

గత రాత్రి దళ్ అత్యవసర సమావేశంలో తానీ రెండు పదవులకూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శ్రీ గుర్నాంసింగ్ పత్రికలవారికి చెప్పారు.

అమృతసర్‌లో దళ్ కార్యాలయాన్ని, పార్టీ నిధులనూ కొత్త అధ్యక్షునికి దఖలు పరచాలని ఫతేసింగ్‌ను సమావేశం ఆదేశించింది. నూతన అకాలీదళ్ కేంద్ర కార్యాలయం చండీఘర్‌లో ఉంటుంది. 12 మంది సభ్యుల కార్యవర్గం ఏర్పరచినట్లు శ్రీ గుర్నాంసింగ్ ప్రకటించారు గత సంవత్సరం సంత్ అకాలీదళ్‌కు రాజీనామాచేసిన శ్రీ రాజేందర్‌సింగ్ నూతన అకాలీ ప్రధాన కార్యదర్శిగా ఉండగలరని తెలుస్తుంది

జనసంఘ్‌కు ఇద్దరు రాజీనామా

చండీఘర్, జూన్ 14

పంజాబ్ జనసంఘ్ శాసన సభ్యులు శ్రీ బలదేవ్, శ్రీ బలముకుంద్‌లు, మరొక యస్. యస్. పి. సభ్యుడు తమ పార్టీలకు రాజీనామా యిచ్చి కాంగ్రెస్‌లో చేరిపోయారని కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఉమ్రావ్‌సింగ్ నేడిక్కడ చెప్పారు

ఈ ఇద్దరు సభ్యులను పార్టీలో చేర్చుకున్నామని చెప్పారు యస్. యస్. పి. సభ్యుడు శ్రీ రూప్‌లాల్ సాధి గురించి ఆయన వివరించలేదు.

విజయవాడలో బియ్యం ధర పెరుగుదల

ఇంకా పెరిగే ప్రమాదం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జూన్ 14

పట్టణంలో బియ్యం ధర అకస్మాత్తుగా పెరగడంతో మధ్య తరగతి, కార్మిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఈ సంవత్సరం మార్చి నెలలో అక్కుళ్లు బియ్యం క్వింటాల్ రు. 90 మాత్రమే వుండగా, గత రెండు వారాల్లో రు. 105 కు పెరిగింది.

జూలై, ఆగస్టు నెలల్లో ఈధరలుమరింత ఎక్కువగా పెరుగుతాయని బియ్యం వర్తకులు రూఢిగా అంటున్నారు.

మార్చి నెలలో బియ్యం సన్నరకాలు క్వింటాల్ రు. 110 వుంటే ఇప్పుడు రు. 115, 120 వరకు పెరుగుదలయినాయి.

ఈ పెరుగుదల కారణాలు అనేక విధాలుగా చెబుతున్నారు.

మొదటిపంట ధాన్యం ఇంకా రైతుల నుండి పూర్తిగా మార్కెట్టులోకి రాలేదని, ఆహార సంస్థవారే అధిక భాగం రైతుల నుండి ధాన్యాన్ని కొనడంవలన, వచ్చిన కొద్ది సరకుతో మిల్లర్స్ యితర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి విపరీతంగా చేశారని, ధరలు పెరగడానికి కారణాలుగా తలుస్తున్నారు.

అంతేగాకుండా ఉద్యోగుల సమ్మె కాలంలో చెక్‌పోస్టులు మూత పడటంచేత ఎట్టి అవరోధం లేకుండా యితర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతులు యధేచ్ఛగా జరిగాయని తెలుస్తుంది.

బియ్యం ఎగుమతులపై పూర్తిగాఆంక్షలు తొలగుతాయనే ఆశతో మిల్లర్సు మార్కెట్టుకు విరివిగా తమవద్దనున్న సరుకును విడుదల చేయడంలేదని కొంతమంది అంటున్నారు.

ఆహార సంస్థ బంగ్లాదేశ్ శరణార్థులకు బియ్యం పంపుతున్నదని, అందువల్ల మార్కెట్లో బియ్యానికి గిరాకి రావచ్చునని మిల్లర్లు ఆశించడం జరుగుతున్నదని తెలుస్తుంది

దాళ్వాపంట దెబ్బతినడంకూడా ధరల పెరుగుదలకు మరొక కారణంగా భావించవచ్చు.

ప్రభుత్వం వెంటనే చౌక డిపోలు పెట్టి ప్రజలకు సరైన ధరకు బియ్యం అందేటట్లు చూడాల్సిన బాధ్యత వుందని. ఎగుమతులపై కూడా అజమాయిషీ వుండాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

కర్నూలు జిల్లాలో పత్తి పంట

కర్నూలు, జూన్ 14

కర్నూలు జిల్లాలో ఎంరా ప్రత్తి పంట ఉత్పత్తిని పెంచేందుకు ఒకపథకాన్ని రూపొందించారు. ఈ పథకం 60 వేల ఎకరాలకు వర్తిస్తుంది.

2500 ఎకరాల నుండి 5 వేల ఎకరాల మేరకు ఒక్కొక్క బ్లాక్‌గా విభజించి పథకాన్ని అమలుపర్చటం జరుగుతుంది.

ఆగస్టు, సెప్టెంబర్లలో ఎన్నిక చేసిన పొలాలలో విత్తులు జల్లుతారు. తగు ఎరువులు తదితరాలు వాడతారు. హెలికాప్టర్ల ద్వారా క్రిమి సంహారక మందులు జల్లే పథకాన్ని కూడా అమలుపర్చే విషయాన్ని పరిశీలిస్తున్నారు.

రాజస్థాన్ స్పీకర్‌కు పోటీపెట్టరాదని అన్ని పార్టీల నిర్ణయం

జైపూర్, జూన్ 14

రాజస్థాన్‌లో ప్రస్తుత స్పీకర్ శ్రీ అచార్యకు వ్యతిరేకంగా వచ్చే శాసనసభలో జరిగే ఎన్నికలలో ఏ పార్టీ అభ్యర్థిని నిలబెట్టగూడదని అన్ని పార్టీలు నిర్ణయించాయి.

ముఖ్య మంత్రి శ్రీ సుఖాడియా వివిధ పార్టీల నాయకుల సంయుక్త ప్రకటనలో పై విషయం తెలిపారు.

దేశాన్ని కలవరపర్చిన మత కల్లోలాలు

1970-71 హోంమంత్రిత్వశాఖ నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 15

1970-71 ఆర్థిక సంవత్సరంలో కొన్ని రాష్ట్రాలలో జరిగిన మత కల్లోలాలు, పశ్చిమ బెంగాల్‌లోని నక్సలైట్ల హింసాత్మక చర్యలు కేంద్ర హోంమంత్రిత్వశాఖకు ప్రధానంగా ఆందోళన కలిగించాయని హోం మంత్రిత్వశాఖ వార్షిక నివేదిక తెలిపింది

ఆ నివేదికను పార్లమెంటు సభ్యులకు పంపిణీచేశారు

1969 లో 519 ఘటనలు జరగగా 1970 లో 521 ఘటనలు జరిగాయి అయితే 1969 లో మతకల్లోలాలకు సంబంధించిన ఘటనలు ఒక్క గుజరాత్‌లోనే 1[illegible]0 జరిగాయి. గత ఏడాది మత ఘర్షణలు యింకా ఎక్కువగా వున్నాయి గత యేడాది బీహారులోని చైబాసా, మహారాష్ట్రలోని భివాండి, జలగాం మరికొన్ని చోట్ల పెద్ద ఎత్తున మతఘర్షణలు జరిగాయని ఆ నివేదిక తెలిపింది.

ఈ సమస్య విషయంలో అనేక చట్టబద్ధమైన, పరిపాలనా సంబంధమైన చర్యలు తీసుకోవడం జరిగినవి మత కల్లోలాలకు వ్యతిరేకంగా దేశవ్యాపితంగా ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి జాతీయ సమైక్యతా మండలి ఒక కార్యక్రమాన్ని చేపట్టిందని ఆ నివేదిక తెలిపింది

ఆ నివేదికలో యింకా యిలా వుంది.

లోక్‌సభ ఎన్నికలకు పూర్వం పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ హింసాకాండ పెద్ద యెత్తున జరిగింది కొన్నిచోట్ల దౌర్జన్యం, కొన్నిచోట్ల మతకల్లోలాలు చెలరేగడం వలన ఎన్నికలకు విఘాతం కలుగవచ్చునని భీతి యేర్పడింది. తమిళనాడ్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సాలలో రాష్ట్రశాసనసభ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు శాంతియుతంగానూ, క్రమబద్ధంగానూ జరిగాయి

రాష్ట్రపతి పాలన విధింపుకు పూర్వం పశ్చిమ బెంగాల్‌లో శాంతి, భద్రతల పరిస్థితి బాగా అధ్వాన్నమైంది రాష్ట్రపతి పాలన అనంతరం మొదటి రెండు మాసాలలోనే పరిస్థితిలో తగినంత మెరుగుదల కానవచ్చింది

రాష్ట్రపతి పాలన విధింపు అనంతరం కలకత్తాలోను పరిసర ప్రాంతాల్లో నక్సలైట్ల ఇతర గ్రూపుల దౌర్జన్యాలు, హింసాత్మక చర్యలు దృష్టిలోకి వచ్చాయి.

పారిశ్రామిక వ్యవసాయక రంగాలతో సహాయంగా తీసుకొన్న చర్యల ప్రభావంతో పరిస్థితి మెరుగైంది. అయితే లోక్‌సభ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు హింసాకాండ చెలరేగింది

మహారాష్ట్ర, బీహారు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, అస్సాంలు మత కల్లోలాలకు గురయ్యాయి

1970 మే లో మహారాష్ట్ర ఘటనలు జరిగిన పిమ్మట నుంచి అనేక చర్యలను ప్రభుత్వం తీసుకొన్నది. శిక్షలు, గూఢచారి కార్యకలాపాలకు సంబంధించి రాష్ట్రాలకు సవివరమైన ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం యిచ్చింది

విదేశీ సంస్థల, ఏజన్సీల, వ్యక్తుల నుంచి నిధులు రావడంపైన ఆందోళనను వ్యక్తం చేయుడం జరిగింది. మామూలు వ్యాపార లావాదేవీలు మినహా విదేశీవిరాళాలపై ఆంక్షలువిధించడానికి తగిన చట్టబద్ధ చర్యలు తీసుకొనేవిషయాన్ని ప్రభుత్వంఇప్పుడు పరిశీలిస్తున్నది. సుప్రీంకోర్టు పరిశీలనను దృష్టిలో పెట్టుకొని రాజభరణాలను, ప్రత్యేక సౌకర్యాలను రద్దు చేయడానికి ప్రభుత్వం తగిన చట్టాన్ని తయారు చేయడానికి తలపెట్టింది,

పశ్చిమ బెంగాల్ నుండి శరణార్థుల తరలింపు

మధ్యప్రదేశ్‌కు

కలకత్తా, జూన్ 15

పశ్చిమబెంగాల్ నుంచి బంగ్లాదేశ్ శరణార్థుల మొదటి దళం మధ్యప్రదేశ్‌లోని మానా శిబిరానికి బయలుదేరి వెళ్ళారు వీరి నిక్కడనుంచి సోవియట్ విమానం తీసుకొని వెళ్ళింది.

వందమంది శరణార్థులను తీసుకు వెళుతున్న ఈ విమానం డమ్ డమ్ విమానాశ్రయాన్ని నేటుదయం 6½ గంటలకు వదలి వెళ్ళింది.

శరణార్థులను తరలించేందుకు భారత ప్రభుత్వ ఆహ్వానంపై సోవియట్ విమానాలు ఇక్కడకు వచ్చాయి.

బంగ్లాదేశ్‌లో మామూలు పరిస్థితులు ఏర్పడిన అనంతరం తాము తిరిగి స్వదేశానికి వెళతామని శరణార్థులు పత్రికల వారికి చెప్పారు.

శరణార్థులు తృప్తితో మానాకు బయలుదేరి వెళ్ళారని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ శరణార్థుల సహాయ కార్యక్రమాల కార్యదర్శి శ్రీ ఎ. కె. దత్తాచౌదరి పత్రికల వారికి చెప్పారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్ విప్‌గా శ్రీ రాజబహదూర్

న్యూఢిల్లీ, జూన్ 14

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ చీఫ్‌విప్‌గా కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ రాజ్‌బహదూర్‌ను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నియమించారు.

మాజీ సైనికులకు మంజూరుకు ముందే ఆక్రమణ

తాడేపల్లిగూడెం భూములపై లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 14

తాడేపల్లిగూడెంలో విమానాశ్రయం భూములను మాజీ సైనికులకు ప్రభుత్వం మంజూరు చేయుటానికి చాలకాలంముందే వాటిని ప్రజలు ఆక్రమించుకోవటం జరిగిందని నేటి లోక్‌సభలో రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ఇప్పుడా విషయం హైకోర్టులో వున్నందున వారిని ఆ భూముల నుండి ఖాళీ చేయించటం కోర్టుధిక్కరణ అవుతుందని ఆయన తెలిపారు

తాడేపల్లిగూడెం మాజీ సైనికుల సహకార సంఘానికి ఈ భూముల్ని ప్రభుత్వం మంజూరు చేసిందని అయితే దానికి చాలా కాలం ముందే ఆ భూముల్ని ఆక్రమించుకోవటం జరిగిందని మంత్రి చెప్పారు

శ్రీ చాంద్ కృషి

శశిభూషన్ ప్రభృతుల ప్రశంస

న్యూఢిల్లీ జూన్ 14

హిందుస్థాన్ స్టీల్ లిమిటెడ్ అధ్యక్షులు శ్రీ కె. టి. చాందీని కాంగ్రెసుపార్టీకి చెందిన ముగ్గురు పార్లమెంటు సభ్యులు బలపరిచారు. అయితే, ప్రభుత్వ రంగంలోని కంపెనీలలో వచ్చిన నష్టాలకు కేవలం ఒక వ్యక్తిమాత్రమే బాధ్యుడు కాదని వారు అభిప్రాయపడ్డారు.

భారత ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల మేనేజర్‌గా శ్రీ చాందీ చేసిన సేవలను వారు ప్రశంసించారు.

ఇటీవల లోక్‌సభకు జరిగిన మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కోసం శ్రీ చాందీ 3 నెలలు ఢిల్లీలో గడిపారన్న ఆరోపణను ప్రస్తావిస్తూ, మాలో కొంతమంది కోరికమీదనే ఆయనా ప్రయత్నం చేశారని వారొక ప్రకటనలో పేర్కొన్నారు. అయినా నాయకులు ఆయనకు సీటు ఇచ్చేందుకు నిరాకరించారని వారు తెలిపారు.

శ్రీ చాందీ వంటి మేనేజ్‌మెంటు శక్తిగల వ్యక్తుల అనుభవం పార్లమెంటుకు మరో రోజున లభిస్తుందని వారు ఆశించారు.

ఈ ప్రకటనపై శ్రీయుతులు శశిభూషణ్, కె పి. ఉన్నికృష్ణన్, వయలార్ రవి సంతకాలు చేశారు.

హిందూస్థాన్ స్టీలు బోర్డులో కార్మికులకు ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ, జూన్ 14

హిందుస్థాన్ స్టీల్ డైరెక్టర్ల బోర్డులో ఇద్దరు కార్మిక ప్రతినిధులకు ప్రాతినిధ్యం యివ్వాలని వేతన సంప్రదింపుల సంయుక్త కమిటీలోని ట్రేడ్‌యూనియన్ ప్రతినిధులకు ప్రభుత్వం సూచించింది.

కార్మిక ప్రతినిధులు యీ ప్రతిపాదనం పట్ల హర్షం ప్రకటించారు. ఈ ప్రతిపాదన అమలుకై సూచనలివ్వగలమని హామీ యిచ్చారు అని శ్రీ కుమారమంగళం తెలిపారు. వేతనాలపై సంప్రదింపులను నిర్వహించే కమిటీ పేరును "ఉక్కు పరిశ్రమ సంయుక్త సంప్రదింపుల కమిటీ"గా మార్చారని ఆయన చెప్పారు. ఈ విషయమై త్వరలో కార్మిక ప్రతినిధులతో చర్చలు ప్రారంభించనున్నామని కుమారమంగళం తెలియ జేశారు.

ఢిల్లీకి ప్రత్యేక అమ్మకం పన్ను చట్టం

ఢిల్లీకి ప్రత్యేక అమ్మకం పన్ను చట్టం ఏర్పరచాలని ఢిల్లీ పురపాలక సంఘం కోరిన విషయాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి శ్రీ కె ఆర్. గణేష్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఢిల్లీలో కొంతమంది అమ్మకంపన్ను శాఖ అధికార్ల నియామకాన్ని క్రమబద్ధీకరించే బిల్లు చర్చపై ఆయన సమాధానమిచ్చారు. గత మేనెలలో జారీచేసిన ఆర్డినెన్సు స్థానే ప్రవేశపెట్టబడిన ఈ బిల్లును సభ ఆమోదించింది

పాక్ నౌకాబలం పెంపు

పాకిస్తాన్ తన నౌకా బలాన్ని పెంచుకుంటున్నదని. హిందూ మహాసముద్రంలో పాక్ నౌకలు ఎక్కువగా కేంద్రీకరించబడుతున్నాయని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ లోక్‌సభలో నేడొక లిఖితపూర్వక సమాధాన మిచ్చారు

వాసక్టమీ సమస్యలు

వాసక్టమీ చేయించుకున్న వారిలో 15 నుంచి 20 శాతం మందికి లైంగిక, మానసిక ఇబ్బందులు గురించి ఫిర్యాదు చేస్తున్నారు ఆపరేషన్ వల్లనే యీ ఇబ్బందులు వచ్చాయని వారు అంటున్నారని చండీఘర్‌కు చెందిన సైకియాట్రీ శాఖ లోక్‌సభకు నేడు సమర్పించిన నివేదికలో తెలిపింది.

అస్సాంలో క్రూడ్ సమస్య

అస్సాంలో క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి 6 సంవత్సరాల తర్వాత తరిగిపోనారంభిస్తుందని పెట్రోలియం రసాయనాల స్టేట్ మంత్రి శ్రీ సేథి నేడు లోక్‌సభలో చెప్పారు

ప్రస్తుతం అస్సాంలో నిధుల నుండి ప్రస్తుతం బరౌనీకి ఎగుమతి అవుతున్న 20 లక్షల టన్నుల నూనెలో కోతవిధించనున్నారు. సమస్య పరిష్కారానికై ప్రభుత్వం కొన్ని చర్యలను తలపెట్టిందని శ్రీ సేథి చెప్పారు.

మళయాళ నటుడు సత్యన్ మృతి

మద్రాసు, జూన్ 15

ప్రముఖ మళయాళ చిత్రనటుడు శ్రీసత్యన్ యీ రోజు ఉదయం మరణించారు.

శ్రీ సత్యన్ వయస్సు 59 సంవత్సరాలు. బ్లడ్ కాన్సర్ ఫలితంగా మరణించారు. భార్య, ముగ్గురు పిల్లలున్నారు.

స్వర్ణపతకం పొందిన చెమ్మీన్ చిత్రంలో శ్రీ సత్యన్ నటించారు 20 సంవత్సరాలలో మొత్తం 150 చిత్రాలలో నటించారు.

ఒంగోలు జిల్లాలో కరువుపరిస్థితి

మార్కాపురం, జూన్ 15

ఒంగోలుజిల్లాలో ఏర్పడిన కరువు పరిస్థితులను గూర్చి జిల్లాపరిషత్ జూన్ 10న సమావేశమై చర్చించింది.

కరువు పనులను వెన్వెంటనే చేపట్టాలని కోరుతూ శాసనసభ్యుడు శ్రీ పూలసుబ్బయ్య ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది. గ్రామీణ సహాయ కార్యక్రమాలను వెంటనే చేపట్టాలని శ్రీ సుబ్బయ్య విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్‌కు కేటాయించిన గ్రామీణ కార్యక్రమాల నిధులను నామమాత్రంగానే ఖర్చుపెట్టారు.

నిధులను ఖర్చుపెట్టగలమని జిల్లాకలెక్టరు హామీ యిచ్చారు. అయితే యిందుకు మరి కొంత సమయం కావాలన్నారు.

తీర్మానపు ప్రతిని రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం పంపింది. తమ డిమాండ్‌లను వెంటనే ఆమోదించాలని కోరింది.

నవభారతి గురుకులం,
వసతి విద్యాలయం, రాజమండ్రి-2,
(రికగ్నైజ్డు) — స్థాపితం : 1940
పునఃప్రారంభం : 14-6-71
చక్కని వాతావరణం - చక్కని వసతి ఏర్పాట్లు (6 నుంచి 10 తరగతులవరకు క్లాసులుకలవు), పూర్తి వివరములుగల ఉచిత ప్రాస్పెక్టస్‌కు వెంటనేవ్రాయండి
సి. యస్. రావు,
ఎం.ఎ., ఎల్.ఎల్.బి., బి.ఇడి.,
ఫోన్ : 2040. ప్రిన్సిపాల్.

"అధునాతన కుటీర పరిశ్రమలు" తెలుగు పుస్తకము. అనేక లాభదాయకమైన కుటీర పరిశ్రమలలో వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతి నెలా వేలకువేలు సంపాదించుచున్నారు. దీనియందు 224 పుటలు గలవు వెల : రు. 10. చేతిపనులు 464 పుటలు వెల రు. 16 తపాలా ఖర్చు 3.00. Cottage Industry (VA-15) P.B.No 1262 Anguri Bagh Market, Delhi-6

రామచంద్రపురం మున్సిపాలిటీ

టెండరు నోటీసు

ఈ మున్సిపాలిటీకి లైటింగు సామానులు, ఫర్నిచరు సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు ది. 30-6-1971 వ తేదీ సాయంత్రం గం॥ 4.00ల వరకు మున్సిపల్ కమిషనరుగారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని తీసుకొనబడును. అదే రోజు సాయంత్రం గం. 4-30 లకు అప్పటికి హాజరుగానున్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ఒక్కొక్క టెండరుషెడ్యూలు ఖరీదు రు. 2/-లు వరుసగా రు. 300/-లు మరియు రు. 250/-లు దరావత్తు మొత్తములు మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి తగు రసీదు పొంది టెండరుతోబాటు జతపర్చవలెను.

(సం॥) ఎ. సుందరరాజన్
మున్సిపల్ కమిషనర్

ఈ టీనే కుటుంబంలోని వారందరూ ఆనందించగలరు. అలాగే అతిథులకు కూడా అదే ఆనందదాయిని.
లిప్టన్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ చిక్కగా రుచికరంగా వుండి దాని సువాసన అందరికీ తృప్తి కలిగిస్తుంది—ప్రతి పొట్లమునుంచి ఎక్కువ కప్పుల టీ లభిస్తుంది. లిప్టన్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ—మీ కుటుంబీకులందరికీ ఆనందప్రదాయిని—మీ అతిథులకు కూడా ఆనందదాయిని.
ప్యాకెట్లలోవున్న టీకి మాత్రమే తాజాతనము సువాసన నిలిచివుండును
లిప్టన్స్ అంటే మంచిటీ

పశ్చిమ బెంగాల్‌లో అత్యవసర పరిస్థితి?

రాష్ట్ర ప్రభుత్వంచే త్వరలో ప్రకటన

కలకత్తా, జూన్ 14

శాంతిభద్రతలను కాపాడేందుకై తీసుకోవలసిన కఠిన చర్యలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పరిశీలిస్తున్నది

శాంతి భద్రతలకు భంగకరంగా వ్యవహరిస్తున్న శక్తులను అణచివేసేందుకై రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించాలని శ్రీ అజయ్‌ముఖర్జీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరవచ్చు. ప్రధానమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ నాయకులు కొంతకాలం క్రితం చర్చలు జరిపినపుడు యీ సమస్య వారి దృష్టికి వచ్చినట్లు తెలుస్తున్నది.

ఇతర రాష్ట్రాల నుండి పోలీసులను పెద్ద ఎత్తున రాష్ట్రానికి పంపించటం జరిగింది. రాష్ట్ర పోలీసు శాఖలో మార్క్సిస్టుపార్టీ పలుకుబడి తగ్గించేందుకై ప్రధానంగా యీ చర్యను ప్రభుత్వం తీసుకున్నది. మార్క్సిస్టు పార్టీ అధ్వర్యాన గల "పోలీస్ కర్మచారి సమితి" (రాష్ట్ర పోలీసుల సంఘం)లో 5 వేల మందికిపైగా సభ్యులున్నారు. సాయుధ పోలీసులలో మార్క్సిస్టుపార్టీకి గల పలుకుబడి విస్మరించదగినదికాదు

అత్యవసర పరిస్థితిని ప్రకటించటం జరిగితే, అరాచకాన్ని సృష్టిస్తున్న రాజకీయ శక్తులను అణచివేయటానికి రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర కార్యక్రమాన్ని ప్రారంభించగలదు. ఇందుకై రాష్ట్ర ప్రభుత్వం పశ్చిమబెంగాల్ పోలీసుల మీదకన్నా, యితర రాష్ట్రాలకు చెందిన పోలీసుల మీద ఆధారపడగలదు. మార్క్సిస్టులకు అనుకూలమైన పోలీసులకు అప్రధానమైన బాధ్యతలను అప్పగించవచ్చు. కలకత్తా సాయుధ పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ శశిఘోష్‌ను నిన్న హత్యచేశారు. ఉత్తర కలకత్తాలో బస్సు నడుస్తుండగా, ఆ బస్సులోనే హత్యచేశారు. ఈసంఘటన వలన శాంతిభద్రతల పరిస్థితి ఎలా వున్నదో ఊహించుకోవచ్చు.

హత్య ఎవరు చేసి వుంటారో తెలిపేందుకు పోలీసులు నిరాకరిస్తున్నారు. నక్సలైట్లు హత్య చేశారా అని పోలీసువర్గాలను ప్రశ్నించగా "మాకేమి తెలియదు" అని జవాబిచ్చాయి. ఈ హత్యకు సంబంధించి యింతవరకు ఎవరినీ అరెస్టుచేయలేదు.

శ్రీ శశిఘోష్‌ను తుపాకితో కాల్చిన తర్వాత హంతకులు బస్సును ఆపివేసి జనసమ్మర్దంగల ప్రాంతంలో దిగిపోయారు.

శాంతి భద్రతలను కాపాడేందుకై యీ క్రింది చర్యలను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది. పోలీసుస్టేషన్లను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు వాటి ప్రదేశాలను తగ్గించటం, ఒక పోలీసుస్టేషన్ ప్రాంతంలో జరిగే అత్యాచారాలకు అక్కడి ఆఫీసరు వ్యక్తిగత బాధ్యతను స్వీకరించటం. పోలీసు వ్యవస్థను ముఖ్యంగా నేర పరిశోధక శాఖను పునర్వ్యవస్థీకరించటం. నేర పరిశోధక శాఖను పునర్వ్యవస్థీకరించేందుకై సమర్థవంతులైన అధికార్లను పంపాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది

రైల్వే చోరీలను అరికట్టేందుకు చర్యలు

రాష్ట్రంలో రైల్వే చోరీలను అరికట్టేందుకై అంతరంగిక భద్రతా దళంలోని అంశాలను ఉపయోగించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి శ్రీ జి. సి. తలూక్‌దార్ కలకత్తాలో నేడీ విషయాన్ని వెల్లడించారు. తగిన చర్యలను తీసుకోవలసిందని జిల్లా అధికారులందరకు ఆదేశాలను యివ్వటం జరిగిందన్నారు.

రైల్వే నేరాలలో వివిధ సంస్థలకు బాధ్యత వున్నదని యిటీవల కనుగొనటం జరిగిందన్నారు.

రాగి తీగలను కత్తిరించటం, రైల్వే ఆస్తిని దొంగిలించటం లాభసాటి వ్యాపారమయిపోయిందన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో 5 గురు వ్యక్తుల మృతి

కలకత్తా జూన్ 14

కలకత్తాతోసహా, బర్ద్వాన్, 24 పరగణాల జిల్లాలలో జరిగిన హింసాయుత ఘటనలలో ఒక కానిస్టేబుల్‌తోపాటు 5 గురు వ్యక్తులు నేడు మరణించారు. మరొ నలుగురు వ్యక్తులు గాయపడ్డారు

కాశీపూర్ పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో ఒక బస్సులో ప్రయాణం చేస్తున్న కానిస్టేబుల్‌ను, ఆ బస్సును ఆపివేసి కొంతమంది దుండగులు కాల్చివేశారు.

దక్షిణ కలకత్తాలోని భవానీపూర్ వద్ద ఒక వ్యాపార సంస్థ యజమానిని కత్తితో పొడిచిచంపివేశారు. మరో వ్యక్తికి బులెట్ గాయాలు తగిలాయి. వ్యాపార సంస్థ నుండి దుండగులు రు. 6 వేలు తీసుకొని పారిపోయారు.

ముఖ్యమంత్రికి కలకత్తా మేయర్ లేఖ

కలకత్తా, జూన్ 14

కలకత్తాపౌరుల ప్రయోజనాల దృష్ట్యా బంగ్లాదేశ్ శరణార్థులను నగరంలోకి ప్రవేశించటాన్ని ఆపివేయవలసిందిగా కలకత్తా మేయర్ శ్రీ శ్యామ్‌సుందర్‌గుప్తా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

వ్యాపారం. ఇతర వస్తువులకోసం ఇక్కడకు చేయనున్న 20 లక్షలరూపాయలకుపోను నగరు ఇంకా 60 లక్షలు మిగిలివుంది. అందువల్ల ఇప్పటికే పౌర పరిపాలన అదుపుతప్పింది. సిటీ సర్వీసు కూడా తగినంతగా లేదని శ్రీ గుప్తా తనలేఖలో పేర్కొన్నారు

కలకత్తాలోకి బంగ్లాదేశ్ శరణార్థులు ప్రవాహంగా రావటం ప్రారంభించటంతో పరిస్థితి తీవ్రరూపం ధరించిందని, ప్రత్యేకంగా పారిశుధ్య పరిస్థితులు తీవ్రతరంగా వున్నాయని తెలిపారు.

కలకత్తా నగరంలో ప్రస్తుతం కలరా వుంది. శరణార్థులు అధికసంఖ్యలో రావటంతో ఇతర ప్రాంతాలకు కూడా కలరా వ్యాపించే ప్రమాదముంది.

అందువల్ల జనాభా తక్కువగావున్న ప్రాంతాలకు శరణార్థులను తరలించే విషయాన్ని పరిశీలించవలసిందిగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ బెంగాల్ స్పీకరుకు ముఖ్యమంత్రి లేఖ

కలకత్తా, జూన్ 14

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, బంగ్లా కాంగ్రెస్ శాసనసభాపార్టీ నాయకులు అయిన శ్రీ అజయ్‌ముఖర్జీ శాసనసభ స్పీకరుకు ఒక లేఖ వ్రాస్తూ శాసనసభాపార్టీ నాయకత్వంలో మార్పు సమస్యే లేదని చెప్పారు.

పార్టీ నాయకుని ఎన్నుకునేందుకుగాను పార్టీ శాసనసభ్యుల సమావేశం జరుగలేదని ఆయన తెలిపారు.

మొత్తం 5 గురు శాసన సభ్యులలో తన పక్షానికి చెందిన ముగ్గురు సభ్యులు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా మాజీ బంగ్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రకటనను శ్రీ ముఖర్జీ తన లేఖలో ప్రస్తావించారు.

బంగ్లా కాంగ్రెస్ పార్లమెంటరీ గ్రూపు సమావేశం యింతవరకు జరగలేదని, ఆ గ్రూపు నాయకునిగా యీ సమావేశాన్ని తాను ఏర్పాటు చేయవలసి వుందని తెలిపారు. అయితే కొందరు సభ్యులు తమ పార్టీనుంచి ఫిరాయించినట్లు ప్రకటించవచ్చునని, అయితే వారిని బంగ్లా కాంగ్రెస్‌కు చెందినవారిగా పరిగణించటం కుదరదని పేర్కొన్నారు.

తను ఒక పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ ఇటీవల జరిగిన మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్, ఇతర పార్టీలతో సర్దుబాట్లను శ్రీ దాస్ విఫలం చేశారని, అందువల్లనే మార్క్సిస్టుపార్టీ ఎక్కువ సీట్లను గెలుచుకున్నదని శ్రీ ముఖర్జీ తెలియజేశారు.

న్యాయశాఖ సిబ్బందికి సమ్మెకాలానికి వేతనాలు

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వు

హైదరాబాదు, జూన్ 14

న్యాయశాఖలో పనిచేసే సిబ్బంది సమ్మెకాలానికి వేతనాలు పొందుటకు వీలుగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎన్. కొమరయ్యా ఉత్తర్వులు జారీచేశారు

ప్రధాన న్యాయమూర్తి జారీ చేసిన ఈ ఉత్తర్వుల ఫలితంగా దాదాపు 15 వందలమంది ఉద్యోగులు లాభించ గలరని తెలుస్తున్నది.

ఉద్యోగుల సమ్మె ఏప్రిల్ 12వ తేదీన ప్రారంభంకాగా, న్యాయశాఖ సిబ్బంది 14వ తేదీన సమ్మెలో చేరారు.

సమ్మె జూన్ 6వ తేదీ అర్ధరాత్రి విరమిస్తే ఈ శాఖ సిబ్బంది ఒకరోజు ముందుగా 5 తేదీనే పనుల్లో చేరారు.

ఈ ఉత్తర్వుల ప్రకారం ఏప్రిల్ 14 తేదీనుండి 21వ తేదీ వరకు సెలవు కింద, ఆ తరువాత సమ్మెకాలాన్ని వేసవి సెలవుల క్రింద పరిగణించటం జరిగి సిబ్బందికి వేతనాలు లభ్యంకాగలవు.

న్యాయశాఖ సిబ్బంది కూడా ఉపాధ్యాయులకు మాదిరిగా వెకేషన్ డిపార్టుమెంటుకు చెందినవారుగావటంవలన, ఈ సమ్మెకాలానికి ఉపాధ్యాయులకువలె కూడా లభించాల్సివుందని భావిస్తున్నారు.

న్యాయశాఖ సిబ్బంది సమ్మెకాలానికి వేతనాలు ఇవ్వాలని ప్రధాన న్యాయమూర్తి జారీ చేసిన ఉత్తర్వుల విషయమై ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యులతో చర్చించినట్లు తెలుస్తూంది.

ఠాకూర్‌భాయ్ దేశాయ్ మృతి

అహమ్మదాబాదు జూన్ 15

గుజరాత్ మాజీ మంత్రి, సిండికేటు పార్టీలో ముఖ్యుడు అయిన శ్రీ ఠాకూర్‌భాయ్ దేశాయ్ గతరాత్రి తన నివాసగృహంలో మరణించారు.

హితేంద్ర దేశాయి మంత్రివర్గంలో సీనియర్ సభ్యులైన శ్రీ దేశాయ్, గుండెపోటు వల్ల మరణించారు.

శ్రీ దేశాయ్ వయస్సు 69 సంవత్సరాలు బొంబాయిలో 15 రోజుల క్రితం ఆయనకు ఆపరేషన్ చేశారు.

విదేశీ పార్టీల గుర్తింపుకు మార్క్సిస్టుల ఆరాటం

న్యూఢిల్లీ, జూన్ 15

క్యూబా, తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీల గుర్తింపు పొందాలని ఆరాటపడుతున్న మార్క్సిస్టుపార్టీ ప్రయత్నాలు ఫలించటం లేదని ఐ. పి. ఎ. విలేకరి వ్రాస్తున్నారు.

తమ దేశంలో పర్యటించవలసిందిగా యింతకుముందు మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి సుందరయ్యను ఆహ్వానించిన క్యూబా కమ్యూనిస్టుపార్టీ యిటీవల యీ విషయం పట్టించుకొనలేదు. సుందరయ్యకు పంపిన ఆహ్వానాన్ని క్యూబా కమ్యూనిస్టుపార్టీ రద్దు చేయటంగాని, ఉపసంహరించుకోవటంగాని చేయలేదు

క్యూబాపార్టీ సుందరయ్య పర్యటనపట్ల ఆసక్తికూడా ప్రదర్శించటంలేదు.

అయితే హరకిషన్‌సింగ్ సుర్జిత్ ద్వారా క్యూబా పర్యటనకు అనుమతి తప్పించుకోవాలని సుందరయ్య ప్రయత్నించుచున్నట్లు కూడా తెలుస్తున్నది. సుర్జిత్‌సింగ్ యిటీవల క్యూబాలో పర్యటించి వచ్చారు.

తూర్పు జర్మనీ పార్టీతో భారత కమ్యూనిస్టు పార్టీ సౌహార్ద సంబంధాలు కలిగివుంది.

కమ్యూనిస్టుపార్టీని తూర్పు జర్మనీ పార్టీ గుర్తిస్తున్నది. తూర్పు జర్మనీ పార్టీ మహాసభలకు శ్రీ భూపేశ్‌గుప్తా, మొహిత్‌సేన్‌లు హాజరు కాబోతున్నారు. ఈ సందర్భంగా మార్క్సిస్టుపార్టీని తూర్పు జర్మనీ పార్టీ ఆహ్వానించలేదు.

నేత్ర చికిత్సకు వీలుగా తూర్పుజర్మనీలో పర్యటించేందుకు అవకాశం కల్పించవలసిందిగా తూర్పుజర్మనీ పార్టీకి శ్రీ బి. టి. రణదివే విజ్ఞప్తి చేశారు.

ఆ విజ్ఞప్తి మీదట తూర్పుజర్మనీ రణదివేకు ఆహ్వానం పంపింది.

జూన్ 12 నుండి 19 వరకు తూర్పు జర్మనీ పార్టీ మహాసభ జరుగుతున్న దృష్ట్యా అదే సమయంలో అక్కడ పర్యటించేందుకు రణదివేకు అవకాశం కల్పించేటట్లు చేయటానికి మార్క్సిస్టుపార్టీ ప్రయత్నించింది. అయితే ప్రయత్నాలు ఫలించలేదు.

లక్ష్యాల సాధనకు జాతీయ బ్యాంకుల కృషి

కేరళ గవర్నర్ విజ్ఞప్తి

తిరువనంతపురం, జూన్ 14

ప్రకటించిన సామాజిక లక్ష్యాల సాధన దీక్షతో పని చేయవలసిందిగా జాతీయం చేయబడిన బ్యాంకులను కేరళ గవర్నర్ శ్రీ వి. విశ్వనాథన్ నేడు విజ్ఞప్తి చేశారు.

తిరుమల, తిరువాన్కూరు స్టేట్‌బ్యాంకు బ్రాంచిని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు. ఉత్పత్తి అవసరాలకు మాత్రమే జాతీయ బ్యాంకులు అప్పులను మంజూరు చేయాలని కోరారు.

సామాన్య మానవునికి నష్టం కలిగించే ప్రయత్నాలపై బ్యాంకులు నిఘా వుంచాలని ఆయన కోరారు

చప్రా కళాశాల ప్రిన్సిపాల్ హత్య

దర్యాప్తు సి. బి. ఐ. కు అప్పగింత

పాట్నా, జూన్ 14

చప్రాలోని రాజేంద్ర కళాశాల ప్రిన్సిపాల్ హత్యపై దర్యాప్తును బీహారు ప్రభుత్వం కేంద్ర నేర పరిశోధకశాఖకు అప్పగించింది.

రాష్ట్ర శాసనసభలో పోర్టుఫోలియో లేని మంత్రి శ్రీ యస్. పి. షాహి ఈ విషయం తెలియచేశారు. ఈ హత్య సందర్భంగా ఇంతవరకు 8 మందిని అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు.

తన ఆఫీసు గదిలో వుండగా గత ఏప్రిల్ నెల 28వ తేదీన సాయుధులైన కొంతమంది విద్యార్థులు ఆయనపై దాడిచేసి హత్య చేశారు.

17 మంది చక్కెర మిల్లుల యజమానులపై కేసులు

రాష్ట్రంలో వ్యవసాయ దారులకు చెరకు గత ధరలను చెల్లించని 17 మంది చక్కెర మిల్లుల యజమానులపై బీహారు ప్రభుత్వం క్రిమినల్ కేసులు పెట్టింది

ఈ విషయం రాష్ట్ర శాసనసభలో పోర్టుఫోలియోలేని మంత్రి శ్రీ కేదార్ పాండే తెలిపారు.

రాష్ట్రంలో చక్కెర మిల్లుల యజమానులు, చెరకు ఉత్పత్తిదారులకు రు 4 51 కోట్లు చెల్లించవలసివుందని ఆయనచెప్పారు.

పలు రంగాలలో విముక్తి యోధుల విజృంభణ

అగర్తాల, జూన్ 14

కొమిల్లా, సిల్హెట్, నౌఖాలి రంగాలలోని పాక్ సైనిక స్థావరాలపై నిన్న విముక్తి యోధులు దాడులుచేసి 60 మంది పాక్ సైనికులను వధించారు.

కాస్బారంగంలోని కోర్నెల్ బజారు వద్ద జరిగిన భీకరపోరాటంలో 24 మంది పాక్ సైనికులు చనిపోయినట్లు సరిహద్దు నుండి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

కొమిల్లాలోని యూనుస్‌పూర్‌వద్ద గెరిల్లా దళాలు మెరుపుదాడిచేసి 8 మంది పాక్ సైనికులను చంపివేశారు.

సిల్హెట్ జిల్లాలోని తెలియపారా వద్ద ఆరుగురు పాక్‌సైనికులు విముక్తి యోధుల చేతిలో హతమయ్యారు

మరఫిరంగులు, మందుపాతరలతో గెరిల్లా దళాలు నౌఖాలిజిల్లాలోని మీర్‌గంజ్ వద్ద ముందుకు వెళుతున్న పాక్ దళాలపై మాటువేసి దాడిచేశారు. అక్కడికక్కడే ఆరుగురు పాక్ సైనికులు చనిపోయారు. ఈ సందర్భంగా విముక్తియోధులు ఒక తేలిక రకం మరతుపాకి, ఫిరంగులను స్వాధీనం చేసుకొన్నారు.

ఢాకా నగరంలో దాడులు

రేడియో వార్త ప్రకారం గెరిల్లా దళాలు ఢాకా నగరంలోని వివిధ ప్రాంతాలలో పాక్ సైన్యంపై దాడులను ఉధృతం చేశాయి

కలబాగన్, గ్రీన్‌రోడ్, షాజహాన్‌రోడ్డు, కిల్లన్, మోతిఝీల్, నవాబ్‌పూర్ ప్రాంతాలలోని పాక్ సైనిక స్థావరాలపై విముక్తి యోధులు దాడిచేశారు ఈ దాడులలో పాక్ సైనికులకు విశేష నష్టాలు సంభవించాయి

అవుట్‌పోస్టు స్వాధీనం

నాడియా జిల్లాలోని మాధుపూర్‌కు ఎదురుగావున్న 'బెహూస్ బాడియా' సరిహద్దు అవుట్ పోస్టును విముక్తి యోధులు నిన్న స్వాధీనం చేసుకున్నారు.

ఈ స్థావరంలోవున్న పాక్ సైనికులు పారిపోయారు.

పటాలం తుడిచివేత

పశ్చిమ రంగంలోని మెహెర్‌పూర్ వద్ద విముక్తియోధులు గత శనివారంనాడు ఇటికాలి అవుట్ పోస్టును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒక పటాలం పాక్ సైనికులను తుడిచి పెట్టటం జరిగింది.

ఖాదిల్కర్‌తో ఆగాఖాన్ చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 14

ఐక్యరాజ్యసమితి శరణార్థుల హై కమిషనర్ సద్రుద్దీన్ ఆగాఖాన్ యీరోజు కేంద్ర పునరావాసశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్‌తో సంప్రదింపులు జరిపారు

శరణార్థుల సమస్యను, దాని ప్రభావాలను శ్రీ ఖాదిల్కర్ ఆగాఖాన్‌కు వివరించారు. శరణార్థులు త్వరగా తమ స్వదేశం తిరిగి వెళ్లేందుకు పరిష్కారాన్ని కనుగొనవలసిన ఆవశ్యకతను శ్రీ ఖాదిల్కర్ వివరించారు.

ఇస్లామాబాద్‌నుండి యీరోజు ఇక్కడకు వచ్చిన ఆగాఖాన్ పరిస్థితిపట్ల తనఅంచనాను ఖాదిల్కర్‌కు తెలియచేశారు.

ఈ సమస్య తీవ్రమైనదని ఆగాఖాన్ అంగీకరించారు. భారతదేశంపై ఈ భారాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోనట్లయితే పరిస్థితి అదుపు తప్పిపోతుంది

ఆగాఖాన్ యీ రోజు మంత్రివర్గ కార్యదర్శి శ్రీ టి. స్వామినాథన్, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి యస్. కౌల్, పునరావాసశాఖ కార్యదర్శి ఖాష్లోమెరు కూడా కలుసుకున్నారు.

రేపు ఉదయం శరణార్థుల శిబిరాలను సందర్శించేందుకు కలకత్తా వెళ్ళి, సాయంత్రానికి ఢిల్లీ తిరిగి వస్తారు.

మరోసారి శ్రీ ఖాదిల్కర్‌తో బుధవారం నాడు ఆగాఖాన్ సంప్రదింపులు జరుపుతారు

హైకమిషనర్ ప్రకటన

కాందిశీకుల హైకమిషనర్ జెనీవాలో ఒక ప్రకటనచేస్తూ తూర్పు బెంగాల్ వెళ్ళదలచుకున్న శరణార్థులకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది

హైకమిషనర్ ఆగాఖాన్ పాక్ అధ్యక్షుడు యాహ్యాఖాన్, తూర్పు బెంగాల్ గవర్నర్ తదితర అధికారులతో చర్చించిన తరువాత ఈ మేరకు ఒప్పందం కుదిరిందని హైకమిషన్ తెలిపింది.

ఈ విషయమై భారత ప్రభుత్వంతో ఆగాఖాన్ చర్చలు జరుపుతారని తెలిపారు.

ఇప్పటి వరకు సభ్య దేశాల నుండి రు. 28 5 కోట్లు విరాళం అందినట్లు తెలిపారు.

సోవియట్ విమానాలు కలకత్తా చేరిక

కలకత్తా, జూన్ 14

సరిహద్దు ప్రాంతాల నుండి యితర రాష్ట్రాలకు శరణార్థులను తరలించేందుకు రెండు సోవియట్ విమానాలు ఈరోజు సాయంత్రం మాస్కో నుండి ఢిల్లీ మీదుగా కలకత్తా చేరుకున్నాయి.

ఈవిమానాల్లో ఒకేసారి 101 మంది ప్రయాణీకులు ప్రయాణం చేయవచ్చును వారితో పాటు తలకు 20 కిలోగ్రాముల లగేజీని కూడ తీసుకువెళ్ళ వచ్చును.

రేపటినుండి వీటి వినియోగం ప్రారంభమవుతుంది. రేపటి మొదటి ప్రయాణంలో శరణార్థులను మానా శిబిరానికి తీసుకు వెళతారు.

బంగ్లాదేశ్ ప్రతినిధివర్గం విజ్ఞప్తి

స్వాతంత్ర్య దేశంగా బంగ్లాదేశ్‌ను గుర్తించవలసిందిగా భారత్‌ను బంగ్లాదేశ్ ప్రతినిధివర్గం విజ్ఞప్తి చేసింది.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశంలో బంగ్లాదేశ్ ప్రతినిధివర్గ నాయకుడు ఫణీ మజుందార్ ప్రసంగిస్తూ గుర్తింపు లేకపోయినట్లయితే లక్ష్యసాధన చాలా కష్టమవుతుందని అన్నారు. గుర్తింపు వుంటే సులభంగా పోరాడి విజయం సాధించగలమని పేర్కొన్నారు.

మొదట భారతదేశం గుర్తిస్తే, యితర దేశాలు కూడా ఆ విధంగానే చేస్తాయని అన్నారు.

సైన్యం రవాణాకు ఎడ్లబండ్ల వినియోగం

వర్షాకాలంలో సైన్యాన్ని ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తరలించేందుకు మైమన్‌సింగ్ రంగంలోని ఎడ్లబండ్లన్నింటిని పాకిస్తాన్ సైన్యం సేకరిస్తున్నది

ఎడ్లబండ్లపై పాకిస్తాన్ సైన్యం ఆధారపడటానికి మరొక కారణం సైనిక వాహనాల కొరతని బంగ్లాదేశ్ నుండి ఢిల్లీకి అందుతున్న వార్తలు తెలుపుతున్నాయి

డచ్‌లో విరాళాల సేకరణ

తూర్పు బెంగాల్ శరణార్థుల సహాయార్థం నిన్న అనేకమంది డచ్ పౌరులు, చర్చి కార్మికులు విరాళాలను అందజేశారు.

విరాళాలసేకరణ ప్రారంభించిననెదర్లాండ్స్ శరణార్థుల కమిటీ మొత్తం విరాళాలు 10 లక్షల స్టెర్లింగుల వరకు అందవచ్చునని ఆశిస్తున్నారు.

మహిళా సమాఖ్య విజ్ఞప్తి

తూర్పు బెంగాల్‌లో ప్రజాతంత్ర మానవ హక్కులను అణచివేయటంవలన ఏర్పడే తీవ్ర పరిణామాలను గుర్తించవలసిందిగా భారతీయ మహిళాసమాఖ్య కార్యవర్గం ఐక్యరాజ్యసమితి, యితర ప్రజాతంత్ర సంస్థలకు, మహిళా సంఘాలకు విజ్ఞప్తిచేసింది.

కమిటీ రెండు రోజుల సమావేశం నిన్న ఇక్కడ ముగిసింది, శ్రీమతి అరుణా అసఫాలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీర్మానాన్ని ఆమోదిస్తూ ఇటువంటి అమానుష ఘటనలను కొనసాగటానికి అనుమతిస్తే ఐక్యరాజ్య సమితి లక్ష్యాలకు అర్థం వుండదని పేర్కొన్నారు.

తూర్పు బెంగాల్ ఘటనలపట్ల విచారాన్ని ప్రకటిస్తూ బంగ్లాదేశ్‌లో మూకుమ్మడి హత్యాకాండను వెంటనే నిలుపుచేయాలని కార్యవర్గం డిమాండ్ చేసింది. పాకిస్తాన్ దళాలను ఉపసంహరించి, షేక్ ముజీబుర్‌రహ్మాన్, తదితర రాజకీయ నాయకులను విడుదలచేయాలని కార్యవర్గం కోరింది.

ఐ. రా. స. కు గార్డియన్ విజ్ఞప్తి

లండన్, జూన్ 14

తూర్పుబెంగాల్ సంక్షోభం, శరణార్థులు భారత్‌లోకి ప్రవేశించటం వల్ల రాజకీయ చర్యలను తీసుకోవలసిందిగా ఐక్య రాజ్య సమితికి 'గార్డియన్' దినపత్రిక నేడు విజ్ఞప్తి చేసింది.

"బెంగాల్‌లో విషాదం" అనే శీర్షిక క్రింద సంపాదకీయం రాస్తూ అయితే రాజకీయంగా వ్యవహరించేందుకు ఐక్య రాజ్య సమితి పూర్తిగా విఫలమవుతున్నదని పత్రిక పేర్కొన్నది. ఐక్య రాజ్యసమితి ఏర్పాటుచేసినప్పుడు అనుకున్న ఆశయాలను సాధించాలనుకుంటే, యీ సంక్షోభాన్ని పరిష్కరించాలి విభేదాలు రాజ్యాలమధ్య వ్యతిరేకతవలన తన అసక్తతను ఐక్య రాజ్యసమితి రుజువు చేసుకుంటుందని పత్రిక ప్రశ్నించింది.

ఆ హత్యను నిలుపుచేసి, రాజకీయ నాయకుల విడుదల చేయవలసిందిగా, శరణార్థులు స్వదేశం వచ్చేందుకు అనువైన పరిస్థితులను స్పష్టం చేయవలసిందిగా పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్‌ను సంపాదకీయంలో కోరారు

ఐక్యరాజ్య సమితి గటి రక్షణ, దాతృత వహించవలసే భారత దేశంలో ప్రవేశిస్తున్న శరణార్థులు తిరిగి స్వదేశానికి వెళ్ళేందుకు ఒప్పించటం కష్టమని పత్రిక తెలిపింది

పాకిస్తాన్ సంక్షోభం కొరియా, వియత్నాం, పాలస్తీనా, బయాఫ్రాలకన్నా తీవ్రమైనదని పేర్కొన్నది

యాహ్యాఖాన్‌తో భుట్టో చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 14

పీపుల్స్‌పార్టీ నాయకుడు భుట్టో రావల్పిండిలో అధ్యక్షుడు యాహ్యాఖాన్‌తో చర్చలు జరిపారని పాక్ రేడియో తెలిపింది.

వివరాలను రేడియో తెలియచేయలేదు.

శ్రీ నరసింహం ప్రమాణ స్వీకారం

ప్రధాన న్యాయమూర్తిగా

హైదరాబాదు, జూన్ 15

న్యాయమూర్తి శ్రీ కె. వి. ఎల్. నరసింహం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ యీరోజు ఉదయం ప్రమాణ స్వీకారం చేయించారు.

న్యాయమూర్తి శ్రీ ఎన్. కొమరయ్య స్థానే ఈయన నియమింపబడ్డారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఇతర మంత్రివర్గ సహచరులు, సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ పి. జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర హైకోర్టులోని ఇతర న్యాయమూర్తులు ప్రభుత్వ సీనియర్ అధికారులు ప్రమాణ స్వీకార ఉత్సవానికి హాజరయినవారిలో ఉన్నారు

వెంటనే రావలెను

జవ్వాది కృష్ణయ్యకు

మీ తల్లి మంగమ్మ నీవు వెళ్ళిన దగ్గర నుండి ఇంతవరకు అన్నం తినటలేదు. మంచం పట్టింది. నీ కొరకు మీ అన్న రామయ్య గుంటూరుజిల్లా మొత్తం తిరిగినాడు. ఈ ప్రకటన చూసినవెంటనే రావలయును. నీ దగ్గర డబ్బు లేకపోయినట్లు తెలియజేసిన వెంటనే పంపగలము.

జవ్వాది రామయ్య,
వలివేరు,
తెనాలి తాలూకా.

అందరికీ వందనాలు!

మా ఆహ్వానాన్ని పురస్కరించుకొని, దయచేసి విచ్చేసి, గుంటూరు శాఖా కార్యాలయం
చిన్నాటవర్ సెంటర్, మెయిన్ రోడ్, గుంటూరు-3
ప్రారంభోత్సవంలో 15-6-1971 పాల్గొన్న అతిథులకు అభిమానులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు ఇతర పెద్దలందరికీ 'మార్గదర్శి' హృదయపూర్వక కృతజ్ఞతాభివందనలను సమర్పిస్తున్నది.

వారందరికీ, ప్రతి ఒకరికీ
'మార్గదర్శి' ఆప్తమిత్రము!

డబ్బు కోసమేనా మీ చింత?
మార్గదర్శి ఉన్నది మీ చెంత;

మార్గదర్శి
చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
ప్రధాన కార్యాలయం:
అబిద్ సెంటర్, హైదరాబాదు-1.
సికింద్రాబాదు విజయవాడ విశాఖపట్నం గుంటూరు

Kiron



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: నేమలవల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్. విజయవాడ-4. R. No. 1138/57